www.vishalabharati.com
epaper:vishalabharati.com

శుక్రవారం, హైదరాబాద్
21 జూలై 2023
సంపుటి:1 సంచిక:271

# విశాల భారతి

తెలుగు దినపత్రిక

## రైతు బంధు
## పూర్తిస్థాయిలో ఎప్పుడిస్తారు?

- ఖరీఫ్ సీజన్ ప్రారంభం అయింది..
- డబ్బులు రాక రైతులు ఇబ్బందులు పడుతున్నారు
- ప్రభుత్వమని గప్పాలు కొట్టుకోవడం కాదు,పూర్తి స్థాయిలో రైతు బంధు విడుదల చెయ్యండి
- భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



2




## మణిపూర్‌లో నగ్నంగా
## మహిళల ఊరేగింపు..

### మే 4న జరిగినా...ఆలస్యంగా వెలుగులోకి
### ఓ మహిళపై సామూహిక అత్యాచారం
### దేశవ్యాప్తంగా దిగ్భ్రాంతి వ్యక్తం

**హైదరాబాద్ - విశాలభారతి:**
జాతుల మధ్య ఘర్షణలతో గత రెండున్నర నెలలుగా మణిపుర్ అట్టుడికిపోతుంది. తాజాగా వెలుగుచూసిన దారుణ ఘటన మళ్లీ ఉద్రిక్తతలకు ఆజ్యం పోసింది. ఇద్దరు మహిళలను కొందరు పురుషులు నగ్నంగా ఊరేగిస్తున్న ఘటన యావత్ దేశాన్ని కలవరపాటుకు గురిచేసింది. కేవలం ఈశాన్య రాష్ట్రాలే కాకుండా దేశవ్యాప్తంగా రాజకీయ పార్టీలు, పార్లమెంటు ఉభయ సభలతోపాటు సుప్రీంకోర్టు కూడా దిగ్భ్రాంతి వ్యక్తం చేశాయి.

**ఆ రోజు మణిపుర్లో అసలేం జరిగింది?**
మణిపుర్‌లో మే 3న రెండు తెగల మధ్య మొదట హింస చెలరేగింది. రెండు వర్గాల దాడులతో మణిపుర్ రాజధాని ఇంఫాల్‌కు 35 కిలోమీటర్ల దూరంలోని కాంగ్‌పోప్కి జిల్లా ఉలిక్కిపడింది. పోలీసులు ఎఫ్ఐఆర్‌లో నమోదు చేసిన వివరాల ప్రకారం.. తమ వర్గానికి చెందిన ఓ మహిళపై అత్యాచారం చేశారన్న ఆరోపణలపై కొందరు యువకులు మరో వర్గానికి చెందిన గ్రామాలపై దాడులకు దిగారు. ఇందులో భాగంగా తమ ఊరిపై కూడా వారు దాడి చేస్తారనే సమాచారంతో మే 4న బీ.ఫయనోమ్ గ్రామానికి చెందిన ముగ్గురు మహిళలు, ఇద్దరు పురుషులు

..మిగతా |2| లో



### మణిపుర్ ఘటన దేశానికి సిగ్గుచేటు: ప్రధాని మోడీ

మణిపుర్‌లో ఇద్దరు మహిళలను నగ్నంగా ఊరేగించిన ఘటనపై ఆయన తీవ్రంగా స్పందించారు. ఈ ఘటన దేశానికి సిగ్గుచేటని అన్నారు. ఈ ఘటనకు పాల్పడిన వారిలో ఏ ఒక్కరినీ వదిలిపెట్టబోమని తెలిపారు. 'మణిపుర్‌లో ఇద్దరు మహిళలపై అమానవీయ ప్రవర్తన నా హృదయాన్ని తీవ్రంగా కలచివేసింది. మహిళల భద్రత విషయంలో రాజీపడబోం. నిందితులను విడిచిపెట్టబోమని భారత ప్రజలకు భరోసా ఇస్తున్నానని అన్నారు.



# ముసురు చంపుతోంది

## తెలంగాణలో మూడురోజులుగా వానలు

### హైదరాబాద్ లోనూ వర్షాలు... నగరప్రజలకు నరకం
### భారీగా ట్రాఫిక్ జామ్... రోడ్లపై నిలిచిన నీరు

**హైదరాబాద్- విశాలభారతి:**
తెలంగాణ రాష్ట్రంలో ముసురు ముంచెత్తుతోంది. రాష్ట్రంలో మూడ్రోజులుగా వర్షాలు పడుతున్నాయి. హైదరాబాద్ నగరంలోనూ ముసురు పడుతోంది. రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తూనే ఉంది. ఈ రోజు కూడా జోరుమీదున్న వర్షాన్ని చూస్తుంటే ఏమాత్రం తగ్గుముఖం పట్టే సూచనలు కనిపించడం లేదు. భారీ వర్షాల వల్ల సాధారణ జీవితం ప్రభావితమైంది. భాగ్యనగరంలోని చాలా ప్రాంతాలు నీటితో నిండిపోగా.. పెద్ద ఎత్తున ట్రాఫిక్ నిలిచిపోయింది. ఎక్కడికక్కడ వాహనాలు నిలిచిపోవడంతో నగరవాసులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యంగా హైటెక్ సిటీ, మాదాపూర్, కూకట్ పల్లి, సికింద్రాబాద్, కోఠి, దిల్ సుఖ్ నగర్, చార్మినార్, మలక్ పేట, ఎల్బీ నగర్, ఉప్పల్, బేగంపేట, నారాయణగూడ, బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, లక్డీకపూల్ వంటి ప్రాంతాల్లోని రహదారులపై నీరు నిలిచిపోగా.. రద్దీ మరింత పెరిగింది. రోడ్లపై నిలిచిన నీటిని తరలించేందుకు జీహెచ్ఎంసీ సిబ్బంది తీవ్రంగా కృషి చేస్తున్నారు. మరోవైపు ట్రాఫిక్ ను క్లియర్ చేయడానికి కూడా నానా ఇబ్బందులు పడుతున్నారు.


**నేను హైదరాబాదీ..**
**మా వాటర్ వరల్డ్.. వ్యంగ్య ట్వీట్**
డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయం ఎదురుగా ఉన్న రోడ్డుతో పాటు నగరంలోని పలు ప్రాంతాల్లో నీటి ఎద్దడి నెలకొంది. అయితే ఇక్కడ నిలిచిన నీటిని జీహెచ్ఎంసీ సిబ్బంది నీరును ఎంత తీసేస్తున్నా వర్షం ఎక్కువగా పడుతుండడంతో ఏం చేయలేకపోతున్నారు. వర్షంతో పలు చోట్ల చెట్లు విరుగి పడ్డాయి. దీంతో విద్యుత్ కు కూడా తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. నగరంలో నీటమునిగిన రోడ్ల చిత్రాలతో కూడిన ట్వీట్‌ను షేర్ చేస్తూ హైదరాబాద్ యూ డిజర్వ్ అనే ట్విట్టర్ ఖాతాలో రోడ్ల పరిస్థితిపై అధికారులను దుయ్యబట్టారు. నేను హైదరాబాదీ ఇది మా వాటర్ వరల్డ్ అంటూ రాసుకొచ్చారు.



### జీహెచ్ఎంసీలోని విద్యా సంస్థలకు
### మరో రెండు రోజులు సెలవు

- ప్రభుత్వ కార్యాలయాలకు కూడా
- ప్రైవేట్ సంస్థలకు కూడా ప్రకటించాలని కార్మిక శాఖకు ఆదేశం
- భారీ వర్షాలపై సీఎం కేసీఆర్ రివ్యూ

2



### మేయర్ అప్రమత్తం

భారీ వర్షాలు కురుస్తుండడంతో నగర మేయర్ గద్వాల్ విజయ లక్ష్మి జీహెచ్ఎంసీ అధికారులను అప్రమత్తం చేశారు. లోతట్టు ప్రాంతాల్లో డీఆర్ఎఫ్టీంలు అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు. శిథిలావస్థలో ఉన్న భవనాల్లో ఉన్న వారిని తక్షణమే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అధికారులను ఆదేశించారు. అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్న చోట ప్రమాదాలు జరగకుండా రక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. అవసరం అయితేనే బయటకు వెళ్లాలని నగర వాసులకు విజ్ఞప్తి చేశారు. అత్యవసర పరిస్థితులు ఎదురైతే హెల్ప్ లైన్ నెంబర్ 0404 29555500, 040 21111111 కు ఫోన్ చేయాలని సూచించారు



### గిడ్డంగుల సంస్థ చైర్ పర్సన్ గా బాధ్యతలు స్వీకరించిన
## రజని సాయిచందు

**హైదరాబాద్ విశాలభారతి:** ప్రముఖ ఉద్యమ గాయకుడు,దివంగత నేత సాయిచంద్ సతీమణి రజనీ గురువారం గిడ్డంగుల సంస్థ చైర్ పర్సన్ బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా గురువారం గిడ్డంగుల కార్యాలయంలోని ఛాంబర్‌లో బాధ్యతలు స్వీకరించారు. మంత్రులు హరీశ్ రావు, నిరంజన్ రెడ్డి, నిజామాబాద్ ఎమ్మెల్సీ కవిత, రాష్ట్ర ప్రభుత్వ విప్ బాల్క సుమన్, చైర్మన్లు ఆంజనేయులు గౌడ్, ఎర్రోళ్ల శ్రీనివాస్, ఎమ్మెల్యే భగత్‌తోపాటు పలువురు ప్రజాప్రతినిధులు, భారత్ రాష్ట్ర సమితి నాయకులు పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ రజనీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ తమ కుటుంబానికి అండగా నిలిచారన్నారు. తనపై నమ్మకముంచి బాధ్యతలు అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.తమ కుటుంబం ముఖ్యమంత్రి కేసీఆర్,మంత్రి కేటీఆర్‌తో పాటు భారత్ రాష్ట్ర సమితికి ఎప్పుడు రుణపడి ఉంటుందన్నారు.



# కాంగ్రెస్ దూకుడు

## ఎన్నికల టీమ్ రెడీ.. సీనియర్లకు చోటు

### చైర్మన్ గా రేవంత్ రెడ్డి
### జగ్గారెడ్డి, ఉత్తమ్, కోమటిరెడ్డికి చోటు
### అసంతృప్తిని చల్లార్చేందుకు అధిష్ఠానం చర్యలు

**విశాలభారతి, హైదరాబాద్:**
తెలంగాణపై కాంగ్రెస్ హైకమాండ్ భారీ ఆశలు పెట్టుకున్నది. కర్ణాటక తరహాలోనే ఇక్కడా విజయం సాధించాలని భావిస్తోంది. అయితే ఇక్కడ పీసీసీ చీఫ్.. సీనియర్ నేతల మధ్య సమన్వయం కుదరడం లేదు. దీంతో అధిష్ఠానం దిద్దుబాటు చర్యలు చేపడుతోంది. ఎప్పటికప్పుడు నేతల మధ్య సమన్వయం కుదిర్చే ప్రయత్నం చేస్తోంది. తాజాగా ఎన్నికలకు సంబంధించిన ఓ కమిటీని ఏర్పాటు చేసింది. తెలంగాణ కాంగ్రెస్ ఎన్నికల కమిటీని కాంగ్రెస్ పార్టీ హైకమాండ్ ప్రకటించింది. మొత్తం ఇరవై ఆరు మంది సభ్యులు.. ముగ్గురు ప్రత్యేక ఆహ్వానితులతో కమిటీ ఏర్పాటయింది. ఈ కమిటీకి కూడా పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి చైర్మన్ గా ఉంటారు. ఇతర సీనియర్ నేతలందరికీ చోటు కల్పించారు. కోమటిరెడ్డి వెంకటరెడ్డికి

..మిగతా |2| లో

# బీఆర్ఎస్‌పై యుద్ధం మొదలైంది



- ఆట మీరే మొదలు పెట్టారు ..దమ్ముంటే 50 లక్షల ఇండ్లు కట్టాలి
- 9 ఏండ్లలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదు
- రాష్ట్ర ప్రభుత్వంపై బీజేపీ స్టేట్ ప్రెసిడెంట్ కిషన్ రెడ్డి ఫైర్
- బాటసింగారం డబుల్ ఇండ్ల వద్దకు వెళ్లకుండా అడ్డుకోవడంపై మండిపాటు
- బీజేపీ స్టేట్ ఆఫీసులో మీడియాతో మాట్లాడిన కేంద్ర మంత్రి

**హైదరాబాద్ - విశాలభారతి:**
బీఆర్ఎస్‌పై యుద్ధం మొదలైందని కేంద్ర మంత్రి, బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు జి. కిషన్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ మొదలు పెట్టిన యుద్ధానికి తాము సిద్ధమన్నారు. రెండు పడక గదుల ఇళ్ల పరిశీలనకు శంషాబాద్ నుంచి బాటసింగారం బయలుదేరిన కిషన్‌రెడ్డిని పోలీసులు అడ్డుకున్నారు. ఆపై అదుపులోకి తీసుకొని నగరంలోని వివిధ ప్రాంతాల్లో తిప్పుతూ.. నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయం వద్ద విడిచిపెట్టారు. అనంతరం అక్కడ కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. రెండు పడక గదుల ఇళ్ల గురించి తెలుసుకోవడానికి వెళ్లే హక్కు కూడా కేంద్ర మంత్రిగా తనకు లేదా? అని

..మిగతా |2| లో



# ఐటీలో తెలంగాణ ఆదర్శం

### ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలతో పెట్టుబడులు
### రాష్ట్ర పర్యటనలో తమిళనాడు ఐటీ శాఖ బృందం
### ప్రత్యేక భేటీలో ప్రభుత్వ విధానాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేసిన మంత్రి కెటిఆర్

**హైదరాబాద్-విశాల భారతి :**
ఐటీ రంగంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు, ఐటి పాలసీలపైన అధ్యయనం చేసేందుకు తమిళనాడు ఐటీ శాఖ మంత్రి పలనివేల్ త్యాగరాజన్ (పి.టి.ఆర్) ఆధ్వర్యంలో ఒక బృందం మూడు రోజులపాటు తెలంగాణ రాష్ట్రంలో పర్యటించనున్నది. ఇందులో భాగంగా ఈరోజు హైదరాబాద్ చేరుకున్న మంత్రి పిటిఆర్ బృందం తెలంగాణ రాష్ట్ర ఐటీ మంత్రి కెటి రామారావుతో సచివాలయంలో సమావేశమైంది. తెలంగాణ రాష్ట్ర ఐటీ ప్రగతిపైన, అందుకు దోహదం చేసిన అంశాలపైన అధ్యయనం చేసేందుకు తాము తెలంగాణలో పర్యటిస్తున్నామని మంత్రి పి టి ఆర్ తెలిపారు. ఐటీ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన అనేక కార్యక్రమాలు, ఐటి పాలసీ, ఐటీ అనుబంధ పాలసీలు, పరిశ్రమ బలోపేతం కోసం చేపట్టిన అనేక అంశాలను ఒక పవర్

..మిగతా |2| లో

# ముసురు చంపుతోంది


మొదటి పేజీ తరువాయి

రాష్ట్ర సచివాలయం ఎదురుగా ఉన్న రోడ్డుతో పాటు నగరంలోని పలు ప్రాంతాల్లో నీటి ఎద్దడి నెలకొంది. అయితే ఇక్కడ నిలిచిన నీటిని జీహెచ్ఎంసీ సిబ్బంది నీరును ఎంత తీసేస్తున్నా వర్షం ఎక్కువగా పడుతుండడంతో ఏం చేయలేకపోతున్నారు. వర్షంతో పలు చోట్ల చెట్లు విరుగి పడ్డాయి. దీంతో విద్యుత్ కు కూడా తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. నగరంలో నీటమునిగిన రోడ్ల చిత్రాలతో కూడిన ట్వీట్‌ను షేర్ చేస్తూ హైదరాబాద్ యూ డిజర్వ్ అనే ట్విట్టర్ ఖాతాలో రోడ్ల పరిస్థితిపై అధికారులను దుయ్యబట్టారు. నేను హైదరాబాదీ ఇది మా వాటర్ వరల్డ్ అంటూ రాసుకొచ్చారు.

# కాంగ్రెస్ దూకుడు

మొదటి పేజీ తరువాయి

కూడా ఇందులో అవకాశం లభించింది. తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో అందరూ ఐక్యంగా కనిపిస్తున్నట్లున్నారు కానీ అంతర్గతంగా విబేధాలు మాత్రం తీవ్రంగా ఉన్నాయన్న ప్రచారం జరుగుతోంది. ఇటీవల అమెరికాలో రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను బీఆర్ఎస్ వివాదాస్పదం చేసిన క్రమంలో కొంతమంది సీనియర్లు తప్పు పట్టారు. ఆయన టీడీపీ నుంచివచ్చిన నేత అంటూ.. బీఆర్ఎస్ నేతలు చేస్తున్న ఆరోపణలకు సింక్ అయ్యేలా కామెంట్లు చేయడం కలకలం రేపింది. అయితే కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఇరవై నాలుగు గంటల కరెంట్ రావడం లేదన్న అంశంపై మాట్లాడుతూ, లాక్ బుక్కులను సైతం పరిశీలించడంతో కొంతమేర ఉపశమనం కలిగింది అయితే తాజాగా బుధవారం కోమటిరెడ్డి ఇంట్లోనే ముఖ్య నేతలంతా సమావేశమై చేరికలపై చర్చించారు. అయితే అంతర్గతంగా రేవంత్ రెడ్డి వల్ల పార్టీకి నష్టం జరుగుతోందని కొంత మంది హైకమాండ్‌కు ఫిర్యాదులు చేశారంటూ ప్రచారం జరుగుతోంది. ఈ క్రమంలో ఆయనకు ప్రాధాన్యత తగ్గిస్తున్నారన్న అభిప్రాయామూ ఏర్పాడుతోంది. ఇలాంటి సమయంలో రేవంత్ రెడ్డినే ఎన్నికల కమిటీకి చైర్మన్ గా చేయడంతో.. హైకమాండ్‌కు ఆయనపై ఏ మాత్రం నమ్మకం తగ్గలేదని నిరూపితమయిందని రేవంత్ రెడ్డి



# వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

హైదరాబాద్-విశాలభారతి:

రాష్ట్రంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో వైద్యారోగ్య శాఖ అప్రమత్తంగా ఉండాలని ప్రజారోగ్య పరిరక్షణ విషయంలో తీసుకోవాల్సిన చర్యలపై ఆర్థిక, వైద్యారోగ్య మంత్రి హరీశ్ రావు గురువారం సమీక్షించారు.ఈ సందర్భంగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో ప్రజలకు వైద్య సేవలు అందించడంలో ఎలాంటి అంతరాయం లేకుండా చూడాలన్నారు. సబ్ సెంటర్ స్థాయి నుంచి హైదరాబాద్ నగరంలోని ప్రధాన ఆసుపత్రుల వరకు వైద్య సిబ్బంది పూర్తి సంసిద్ధతతో ఉండి ఏ ఒక్కరికీ ఇబ్బంది కలగకుండా చూడాలన్నారు. ఎమర్జెన్సీ వైద్య సేవలు అందించే విషయంలో అవసరమైతే హెలికాప్టర్ సేవలు వినియోగించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.ప్రజలకు నిరంతర వైద్య సేవలు అందించేందుకు గాను రాష్ట్ర స్థాయిలో స్టేట్ లెవల్ కమాండ్ కంట్రోల్ సెంటర్ 040 24651119 ఏర్పాటు. 108, 102 వాహన సేవలు పూర్తి స్థాయిలో వినియోగించాలన్నారు. గర్భిణులు,డయాలసిస్ పేషెంట్లకు వైద్య సేవలు అందించే విషయంలో ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ హాస్టళ్లలో ఆయా పరిధిలోని ఏఎన్ఎం, మెడికల్ ఆఫీసర్స్ వెళ్లి సందర్శించాలి. కలుషిత ఆహారంపై అవగాహన పెంచాలన్నారు..

# ఐటీలో తెలంగాణ ఆదర్శం

మొదటిపేజీ తరువాయి

పాయింట్ ప్రజెంటేషన్ రూపంలో తమిళనాడు మంత్రి బృందానికి కెటిఅర్ వివరించారు.

ఐటితోపాటు ఐటీ అనుబంధ రంగాలకు ప్రత్యేకంగా ఒక పాలసీని తయారు చేసిన విధానం గురించి విస్తృతంగా వివరాలు అందించారు. తాము పాలసీలను రూపొందించే క్రమంలో ప్రభుత్వ లక్ష్యాలతోపాటు పరిశ్రమలో ఉన్న భాగస్వాముల ఆలోచనలను కూడా పరిగణలోకి తీసుకున్నామని, వారికి ఎలాంటి సహాయాన్ని ప్రభుత్వం అందిస్తే పరిశ్రమ అభివృద్ధి చెందుతుందో తెలుసుకొని వాటన్నింటినీ తమ పాలసీల్లో పొందుపరిచామన్నారు. హైదరాబాద్ నగరం ఐటి పరిశ్రమకు అత్యంత కీలకమన్న విషయాన్ని అర్థం చేసుకున్న తెలంగాణ ప్రభుత్వం, ఇక్కడ భారీ ఎత్తున మౌలిక వసతుల కల్పన చేపట్టామని తెలిపారు.



నగరంలో ఒకప్పుడు పరిమిత కార్యకలాపాలు నిర్వహిస్తున్న, గూగుల్, అమెజాన్, ఫేస్బుక్, సర్వీస్ నౌ తధితర దిగ్గజ కంపెనీలు ఆ తర్వాత హైదరాబాద్ నగరాన్ని తమ అతిపెద్ద, రెండవ కార్యాలయాలకు కేంద్రంగా మార్చుకున్న విషయాన్ని కేటీఆర్ ఈ సందర్భంగా ప్రస్తావించారు. హైదరాబాద్ నగరంతో పాటు రెండవ ద్వితీయ శ్రేణి నగరాలకు కూడా ఐటీ పరిశ్రమను విస్తరించాలన్న లక్ష్యంతో వరంగల్, మహబూబ్నగర్, ఖమ్మం, నిజామాబాద్, సిద్దిపేట లాంటి పట్టణాలలో ఐటి టవర్లను పూర్తిగా ప్రభుత్వ ఖర్చుతో ఏర్పాటు చేశామని, ఈ ఐటీ టవర్లలో టాస్క్, టీహబ్, విహబ్ వంటి ఉప కార్యాలయాలను ఏర్పాటు చేయడం ద్వారా స్థానిక విద్యావంతులకు శిక్షణ ఇచ్చేందుకు వీలవుతుందన్నారు. ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమానికి ఐటి కంపెనీల నుంచి మంచి స్పందన వస్తుందని, ఇప్పటికే వందల సంఖ్యలో ద్వితీయ శ్రేణి నగరాల్లో యువతకు ఉద్యోగాలు అందించే దిశగా ముందుకుసాగుతున్నామని తెలిపారు.

**పనితీరు బేష్..**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ఐటీ పరిశ్రమ అభివృద్ధి కోసం చేపట్టిన విషయాలన్నింటి గురించి సావధానంగా తెలుసుకున్న మంత్రి పి.టి.ఆర్ బృందం తెలంగాణ ప్రభుత్వ విధానాలు, పాలసీలపైన ప్రశంసలు కురిపించారు. తమిళనాడు ఐటీ శాఖ మంత్రిగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన తనకు ఈ పర్యటన ఉపయుక్తంగా ఉంటుందన్న నమ్మకాన్ని వ్యక్తం చేశారు. ఇక్కడి ఆదర్శవంతమైన విధానాలను తమిళనాడులో అమలు చేస్తామన్నారు. హైదరాబాద్ కేంద్రంగా ఐటీ పరిశ్రమ ఎదుగుతున్న తీరు అద్భుతం అని ప్రశంసించిన పిటిఆర్, తెలంగాణ రాష్ట్రం ఐటి శాఖ ద్వారా చేపట్టిన అనేక ఇతర కార్యక్రమాలు కూడా తమకు స్ఫూర్తినిచ్చాయని తెలిపారు. తమ పర్యటనకు అన్ని విధాలుగా సహకరిస్తున్న, తెలంగాణ ప్రభుత్వానికి ముఖ్యంగా తెలంగాణ ఐటి మరియు పరిశ్రమల శాఖ మంత్రి కే తారక రామారావుకి మంత్రి పిటిఆర్ ధన్యవాదాలు తెలిపారు. కాగా మరో రెండు రోజులపాటు తెలంగాణలో తమిళనాడు ఐటీ శాఖ మంత్రి బృందం పర్యటించనుంది.

**సాగు బాగు ప్రారంభం...**

తెలంగాణ ప్రభుత్వ ఎమర్జింగ్ టెక్నాలజీస్ వింగ్, వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ ఆధ్వర్యంలో 'సాగు బాగు' ప్రాజెక్ట్ ఫేజ్ 1 ఇన్‌సైట్స్ రిపోర్ట్‌ను తెలంగాణ, తమిళనాడు ఐటి శాఖ మంత్రులు కెటిఆర్, డాక్టర్ పి త్యాగ రాజన సమక్షంలో ప్రారంభించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఫర్ అగ్రికల్చర్ ఇన్నోవేషన్ (AI4AI) చొరవ, వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ భాగస్వామ్యంతో రూపొందించగా, కృత్రిమ మేధస్సు (AI), ఇతర ఎమర్జింగ్ టెక్నాలజీలా వినియోగాన్ని ప్రోత్సహించి దేశంలో వ్యవసాయ రంగాన్ని మార్చడం లక్ష్యంగా సాగు బాగు కార్యక్రమాన్ని చేపట్టింది.

2022లో మొదలైన ఈ ప్రాజెక్టుకు బిల్ & మెలిండా గేట్స్ ఫౌండేషన్ మద్దతుతో డిజిటల్ గ్రీన్ (మూడు అగ్రిటెక్ స్టార్టప్‌లతో కూడిన కన్సార్టియంలో) ద్వారా అమలు చేస్తున్నారు. తెలంగాణలోని ఖమ్మం జిల్లాలో 7,000 మందికి పైగా మిర్చి రైతులు ఏఐ ఆధారిత సలహాలు, భూసార పరీక్షలు, ఉత్పత్తి నాణ్యత పరీక్ష మరియు ఇకామర్స్‌తో సహా నాలుగు అగ్రిటెక్ సేవలను పొందగా అన్నీ ప్రాజెక్ట్ పైలట్ దశలో ఉన్నాయి.

# రైతు బంధు పూర్తిస్థాయిలో ఎప్పుడిస్తారు?

- ఖరీఫ్ సీజన్ ప్రారంభం అయింది..
- డబ్బులు రాక రైతులు ఇబ్బందులు పడుతున్నారు
- ప్రభుత్వమని గప్పాలు కొట్టుకోవడం కాదు,పూర్తి స్థాయిలో రైతు బంధు విడుదల చెయ్యండి
- భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



హైదరాబాద్ - విశాలభారతి :

రైతు బంధు పూర్తిస్థాయిలో ఎప్పుడిస్తారంటు ముఖ్యమంత్రి కెసిఆర్ కి భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గురువారం బహిరంగ లేఖ రాశారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్యమంత్రిని ఉద్దేశించి మాట్లాడుతూ మీ మాటలు కోటలు దాటుతాయి పనులు గేటు కూడా దాటవు..దీనికి నిదర్శనమే రైతు బంధు డబ్బులు పూర్తి స్థాయిలో రాలేదని అన్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన లక్షల మంది రైతులు డబ్బులు ఎప్పుడు పడతాయని ఎదురుచుస్తున్నారని పేర్కొన్నారు. ఈ ఏడాది రైతు బంధు కింద దాదాపు 70 లక్షల మంది అర్హులుగా ఉన్నారు. మొత్తం రూ.7,720.29 కోట్ల నిధులు అవసరమని అంచనా. మరి, అందరికీ ఎప్పుడు జమ చేస్తారని ప్రశ్నించారు. రైతు ప్రభుత్వం అని గప్పాలు కొట్టుకోవడం కాదు.. రైతు బంధు పూర్తిస్థాయిలో ఎప్పుడిస్తారో చెప్పండని డిమాండ్ చేశారు.బ్యాంకులలో రుణాలు చెల్లించాలనే కారణంతో రైతుల ఖాతాలను హోల్డ్ లో ఉంచడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నని తెలిపారు. లక్ష రూపాయల వరకు రుణమాఫీ చేస్తామని చెప్పి ఇప్పటి వరకు చేయకపోవడంతో బ్యాంకులలో వడ్డీల మీద వడ్డీలు పెరిగి అన్నదాతల అప్పులు రెట్టింపయ్యాయి. మీరు చేసిన మోసంతో రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. వెంటనే హోల్డ్ లో పెట్టిన అకౌంట్స్ ను తిరిగి ప్రారంభించి రైతులకు నగదు అందేలా చేయాలి. అలాగే, మిగిలిన రైతులకు కూడా రైతు బంధు నగదును వెంటనే జమ చేయాలని అన్నారు.. లేదంటే, రైతులతో కలిసి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని తర్వాతి పరిణామాలకు ప్రభుత్వానిదే బాధ్యతని హెచ్చరించారు.

# జీహెచ్ఎంసీలోని విద్యా సంస్థలకు మరో రెండు రోజులు సెలవు



- ప్రభుత్వ కార్యాలయాలకు కూడా
- ప్రైవేట్ సంస్థలకు కూడా ప్రకటించాలని కార్మిక శాఖకు ఆదేశం
- భారీ వర్షా లపై సీఎం కేసీఆర్ రివ్యూ

హైదరాబాద్ విశాలభారతి: జీహెచ్ఎంసీలోని విద్యాసంస్థలకు ప్రభుత్వం మరో రెండు రోజులు సెలవులు ప్రకటించింది. విద్యాసంస్థలు సహా అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు ఈ సెలవులు వర్తిస్తాయని ప్రభుత్వం పేర్కొంది. ఇప్పటికే జీహెచ్ఎంసీ పరిధిలో శుక్రవారం వరకు సెలవు ప్రకటించగా.. ఇప్పుడు మరో రెండు రోజులు పెంచడంతో శనివారం వరకు ఈ సెలవులు పొడిగించనున్నారు. ప్రైవేట్ సంస్థలకు కూడా సెలవులు ప్రకటించేలా చర్యలు చేపట్టాలని.. కార్మిక శాఖకు సీఎం కేసీఆర్ ఆదేశించారు. రెండు రోజుల పాటు సెలవు ప్రకటించాలని సీఎస్‌కు సీఎం ఆదేశించారు. వైద్యం, డైరీ విభాగాల వంటి అత్యవసర సేవలు కొనసాగుతాయని సీఎం కేసీఆర్ పేర్కొన్నారు. పరివాహక ప్రాంతంతో పాటు ఎగువన కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో గోదావరి నది ఉధ్ధృతంగా ప్రవహిస్తున్న తరుణంలో పోలీసు శాఖ ప్రభుత్వ యంత్రాంగం, సంబంధిత శాఖల ఉన్నతాధికారులకు అప్రమత్తం చేసి తక్షణ చర్యలకు ఉపక్రమించాలని ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశించారు. భద్రాచలం వద్ద మొదటి ప్రమాద హెచ్చరికను జారీ చేసిన పరిస్థితుల్లో చేపట్టాల్సిన అత్యవసర చర్యలపై సీఎస్ శాంతికుమారికి సీఎం పలు ఆదేశాలు జారీ చేశారు. భద్రాచలంలో ముంపునకు గురయ్యే అవకాశం ఉన్న తోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, యుద్ధప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టేందుకు సిద్ధంగా ఉండాలని స్పష్టం చేశారు. గతంలో వరదల సందర్భంగా సమర్థంగా పనిచేసిన అధికారుల సేవలను వినియోగించుకోవాలని కేసీఆర్ సూచించారు. ప్రస్తుతం హైదరాబాద్ కలెక్టర్‌గా పనిచేస్తున్న దురిశెట్టి అనుదీప్‌ను తక్షణమే బయలుదేరి భద్రాచలం వెళ్లి అక్కడి పరిస్థితులను బట్టి సహాయక చర్యలు చేపట్టేందుకు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు.

**ఎలాంటి పరిస్థితులు ఎదురైన సిద్ధంగా ఉండాలి...**

సచివాలయంతో పాటు, కలెక్టరేట్, ఎమ్మార్వో కార్యాలయాల్లో కంట్రోల్ రూంలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని సీఎం కేసీఆర్ తెలిపారు. సహాయక చర్యల కోసం హెలికాప్టర్లు, ఎన్డీఆర్ఎఫ్ దళాలను అందుబాటులో ఉంచాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. రెవెన్యూ, పంచాయితీరాజ్, వైద్యఆరోగ్య, విపత్తు నిర్వహణ సహా సంబంధిత శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలన్న సీఎం.. సమన్వయంతో తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సీఎస్ శాంతి కుమారికి తెలిపారు. ఎటువంటి పరిస్థితులు తలెత్తినా ఎదుర్కొనేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు కంట్రోల్ రూం సహా హెలికాప్టర్లు, సంబంధిత సహాయకచర్యలకు అవసరమయ్యే అన్ని ఏర్పాట్లను చేసిన అధికార యంత్రాంగం.. భద్రాచలం సహాయక చర్యలకు సిద్ధంగా ఉందని ప్రభుత్వం తెలిపింది.



# జనసేనలో చేరిన మాజీ ఎమ్మెల్యే పంచకర్ల

**- పవన్ సమక్షంలో చేరిక**

ఆంధ్రప్రదేశ్ విశాలభారతి: విశాఖ జిల్లా, పెందుర్తికి చెందిన మాజీ ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు గురువారం సాయంత్రం జనసేన పార్టీలో చేరారు. వైసీపీ విశాఖ జిల్లా అధ్యక్షుడిగా ఉన్న ఆయన ఇటీవలే ఆ పార్టీకి రాజీనామా చేశారు. మంగళగిరి పార్టీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జనసేన అధ్యక్షులు పవన్ కల్యాణ్ కండువా వేసి రమేష్‌బాబుని సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. జనసేన పార్టీలో చేరేందుకు వందలాది మంది అభిమానులతో కలసి విశాఖ నుంచి భారీ ర్యాలీగా రమేష్ బాబు కేంద్ర కార్యాలయానికి తరలివచ్చారు. జీవితకాలం పవన్ కళ్యాణ్ ఆశయ సాధన కోసం పని చేస్తానని స్పష్టం చేశారు. రమేష్ బాబు మా ఇంట్లో వ్యక్తి లాంటి వారని, పార్టీలో ఆయనకు సముచిత స్థానం ఉంటుందని ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు.

# బీఆర్ఎస్‌పై యుద్ధం మొదలైంది





మొదటిపేజీ తరువాయి

ప్రశ్నించారు. ఒక నేరస్థుడితో, ఉగ్రవాదితో ఎలా వ్యవహరిస్తారో.. ఇవాళ తనతో పోలీసులు అలా వ్యవహరించారని మండిపడ్డారు. ప్రశ్నించే గొంతులను ప్రగతి భవన్‌లో కూర్చొని అణిచివేస్తారా? అని దుయ్యబట్టారు. 'తెలంగాణలో పేద ప్రజలకు న్యాయం జరగడం లేదు. రెండు పడక గదుల ఇళ్లూ వారికి ఇవ్వడం లేదు. బీఆర్ఎస్‌పై మా ఉద్యమం ఇంకా పూర్తి స్థాయిలో ప్రారంభించలేదు. బాటసింగారంలో మధ్యలోనే వదిలేసిన ఇళ్లను చూద్దామని బయలుదేరాం. శంషాబాద్ విమానాశ్రయం వద్ద నన్ను అడ్డుకున్నారు. పలువురు నేతలనూ అరెస్ట్ చేశారు. ఇవాళ ధర్నా, ఆందోళన కాదని చెప్పినా..పోలీసులు మా పట్ల నియంతృత్వ ధోరణితో వ్యవహరించారు. బడుగు బలహీనవర్గాల పట్ల రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు తెలుసుకోవడానికి వెళ్తే ఇలా వ్యవహరిస్తారా? తండ్రిని అడ్డం పెట్టుకొని మాకు పదవులు రాలేదు. ఒక నేరస్థుడితో, ఉగ్రవాదితో ఎలా వ్యవహరిస్తారో..నాతో అలా వ్యవహరించారు. పోలీస్ కమిషనర్, డీసీపీలు కలిసి అమానుషంగా ప్రవర్తించారు. కల్వకుంట్ల కుటుంబ పాలనలో ప్రజలు తమ నీడను తామే చూసుకొని భయపడాల్సి వస్తోంది. ఇచ్చిన హామీల్లో సీఎం కేసీఆర్ ఏ ఒక్కటీ అమలు చేయలేదు. ప్రజల ఆవేదన, ఆక్రోశం.. భాజపా నేతల అరెస్టులతో తగ్గదు. ఈరోజు యుద్ధం మొదలైంది. కల్వకుంట్ల కుటుంబం, భారాసతో యుద్ధానికి మేం సిద్ధం. ప్రజల సమస్యల తరఫున ఈ యుద్ధం కొనసాగిస్తాం. మా రాజకీయ జీవితమే పోరాటాలతో ప్రారంభమైంది. ఎన్నో సార్లు జైలుకు వెళ్లాం. తండ్రిని అడ్డం పెట్టుకొని మాకు పదవులు రాలేదు. భారాస పాపాలు పండాయి. తెలంగాణ మేధావులు, కవులు, కళాకారులు ఇవాళ్టి పరిణామాలపై ఆలోచించాలి' అని కిషన్ రెడ్డి ప్రశ్నించారు.

**కేసీఆర్‌కు కిషన్ రెడ్డి సవాల్...**

కేసీఆర్ కు దమ్ముంటే తెలంగాణలో 50 లక్షల ఇండ్లు కట్టాలని సవాల్ విసిరారు. 50 లక్షల ఇండ్లకు కేంద్ర ప్రభుత్వం వాటా తెచ్చే బాధ్యత తనదేనన్నా రు. బీఆర్ఎస్ ను గద్దెదించే వరకు పోరాటం చేస్తామన్నారు. ఖరీదైన ఇళ్లు కట్టుకోవడానికి, విమానాలు కొనడానికి కేసీఆర్ కు డబ్బులుంటాయి కానీ పేద ప్రజలకు ఇళ్లు కట్టడానికి డబ్బులుండవని ప్రశ్నించారు.పేదల పట్ల బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. అరకొరగా కట్టిన ఇండ్లు కూడా 9 ఏళ్లుగా ఎవరికి ఇవ్వలేదన్నా రు. తొమ్మిది సంవత్సరాలైనా ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేని, చేతకాని ప్రభుత్వం అంటూ విమర్శించారు. కేసీఆర్ అభద్రతాభావంతో ఉన్నారు కాబట్టే బీజేపీ నేతలను అరెస్ట్ చేశారని కిషన్ రెడ్డి మండిపడ్డారు.

**నన్ను చంపేయండి..**

అంతకు ముందు ఆయన ఢిల్లీ నుంచి శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు చేరుకోగానే పోలీసులు బాటసింగారంలోని డబుల్ ఇండ్లను పరిశీలించేందుకు వెళ్లకుండా అడ్డుకున్నారు. కాగా భారీ వర్షంలోనూ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి శంషాబాద్ ఔటర్ రింగ్ రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. పోలీసులు అడ్డుకోవడం పట్ల ఆయన తీవ్రంగా మండిపడ్డారు. ఎన్ని అడ్డంకులు సృష్టించిన బాటసింగారం వెళ్లి తీరుతా. నేనేమైనా క్రిమినల్ నా? కేంద్ర మంత్రిని అడ్డుకుంటారా? పోలీసు వెహికిల్ అడ్డుపెట్టి ఆపుతారా? నిజాం కన్నా అధ్వానమైన పాలన ఇక్కడ ఉంది' అని మండిపడ్డారు. 75 ఏళ్ల భారతదేశ చరిత్రలో తొలిసారిగా ఓ కేంద్ర కేబినెట్ మంత్రిని ప్రజాసమస్యలను పరిశీలించేందుకు వెళ్తుండగా అక్రమంగా అరెస్టు చేశారని, పార్లమెంటు స్పీకర్ కు ఫిర్యాదు చేస్తానన్నారు. కేసీఆర్ తొత్తుల్లాగా కాకుండా ప్రజాసేవకుల్లా పోలీసులు వ్యవహరించాలన్నారు. కేంద్రమంత్రి కాన్వాయ్ కు డీసీఎంను అడ్డంపెట్టి ఆపేంత అవసరం ఏమొచ్చింది? అని ప్రశ్నించారు. రాష్ట్రంలో దౌర్జన్య పాలన నడుస్తోందన్నారు. కల్వకుంట్ల కుటుంబం జైలులో గదులు రెడీ చేసుకోవాలని హెచ్చరించారు. కల్వకుంట్ల కుటుంబ పాలనలో రాష్ట్రంలో ఎమర్జెన్సీ తరహా పరిస్థితులు ఏర్పడ్డాయని కిషన్ రెడ్డి విమర్శించారు. అనంతరం కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, రఘునందన్ రావులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

# మణిపూర్‌లో నగ్నంగా మహిళల ఊరేగింపు..

మొదటిపేజీ తరువాయి

సురక్షిత ప్రాంతానికి వెళ్లేందుకు సిద్ధమయ్యారు. ఇందులో 50 ఏళ్ల వ్యక్తి, 19 ఏళ్ల అతడి కుమారుడు, 21 ఏళ్ల కుమార్తె ఉండగా మరో ఇద్దరు ఇతర మహిళలు ఉన్నారు. సురక్షిత ప్రాంతానికి వెళ్లే క్రమంలో వారికి.. నాంగ్‌పోక్ సెక్‌మై వద్ద పోలీసులు కనిపించగా వారి వద్దకు వెళ్లారు. అంతలోనే దాదాపు 800 నుంచి వెయ్యి మందితో ఉన్న భారీ గుంపు బీ.ఫయనోమ్ గ్రామంలోకి ప్రవేశించి ఈ ఐదుగురిని అడ్డగించింది. అనంతరం పోలీసుల దగ్గరి ఆయుధాలు లాక్కొని దాడికి పాల్పడింది. అందులోని యువకుడు తన సోదరిని రక్షించేందుకు ప్రయత్నించాడు. కానీ, సాయుధ మూకల దాడిలో అతడితోపాటు యువతి తండ్రి అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిసింది. అనంతరం 21 ఏళ్ల యువతితోపాటు మరో మహిళను నగ్నంగా ఊరేగిస్తూ సమీప పొలాల్లోకి తీసుకెళ్లారు. ఇద్దరిలో ఒకరిపై సామూహిక అత్యాచారానికి పాల్పడినట్లు బాధిత కుటుంబం ఆరోపించింది. బాధిత కుటుంబీకుల ఫిర్యాదు మేరకు మే 18నే జీరో ఎఫ్ఐఆర్ నమోదయ్యింది. గుర్తుతెలియని సాయుధ దుండగులపై అపహరణ, సామూహిక అత్యాచారం, హత్య కింద కేసు నమోదు చేశారు. అనంతరం ఘటన జరిగిన నాంగ్‌పాక్ సెక్‌మై పోలీసు స్టేషన్‌కు మే 21న ఈ కేసును బదిలీ చేశారు. మే 4న జరిగిన ఈ ఘటనకు సంబంధించిన వీడియో జులై 19న సోషల్ మీడియాలో ప్రత్యక్షమైంది.

**ఆ సమయంలో ఇంటర్నెట్ బంద్...**

మణిపూర్‌లో మే 3 నుంచి ఇంటర్నెట్ వినియోగంపై నిషేధం ఉండడం వల్లే ఇన్ని రోజులు ఈ ఘటనకు సంబంధించిన వీడియోలు బయటకు రాలేదని తెలుస్తోంది. తాజాగా ఆ వీడియో ఇంటర్నెట్‌లో ప్రత్యక్షం కావడం, వెంటనే వైరల్‌గా మారడం వల్ల దేశవ్యాప్తంగా తీవ్ర చర్చకు దారితీసింది. ఈ దారుణ ఘటనకు సంబంధించి హెరాదాస్ అనే వ్యక్తిని అరెస్టు చేసినట్లు సమాచారం. వీడియోలో కనిపిస్తున్న నిందితులను గుర్తించి పట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నామని పోలీసులు తెలిపారు. నిందితులకు ఉరిశిక్ష పడేలా చూస్తామని ముఖ్యమంత్రి బీరెన్ సింగ్ ప్రకటించారు. అయితే ఇంతటి దారుణంపై మే నెలలోనే కేసు నమోదు చేసినప్పటికీ రెండున్నర నెలలుగా నిందితులను ఎందుకు అరెస్టు చేయలేదని విపక్షాలు ప్రశ్నిస్తున్నాయి.

**మణిపూర్ ఘటనపై సుప్రీం సీరియస్**
**- కేంద్రం స్పందించకుంటే..మేం చర్యలు తీసుకుంటాం**

మణిపూర్‌లో ఘటనపై సుప్రీం కోర్టు స్పందించింది.ఇలాంటి దాడులు ఏమాత్రం ఆమోదయోగ్యం కాదని సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ వ్యాఖ్యానించారు. కేంద్రం తగిన రీతిలో స్పందించకుంటే న్యాయస్థానమే చర్యలు చేపడుతుందన్నారు. ఈ ఘటనను సుప్రీం కోర్టు సుమోటోగా స్వీకరించింది. ఇలాంటి దుశ్చర్యకు పాల్పడిన నిందితులపై ఎలాంటి చర్యలు తీసుకున్నారో తెలియజేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ధర్మాసనం ఆదేశించింది.



# సభ్యసమాజం సిగ్గుపడేలా వుంది

**- ములుగు ఎమ్మెల్యే సీతక్క**

మణిపూర్ లో జరిగిన ఘటన సభ్యసమాజం సిగ్గుపడేలా వుంది. దారుణం జరుగుతున్న 79 రోజుల తర్వాత ప్రధాని మాట్లాడడం బాధాకరం.ఆయనకు ఏం తెలియనట్లుగా చెబుతున్నారు.కుకీ తెగపై దాడులు, హత్యాచారాలు బాధాకరం.గుజరాత్ లో మోడీ సీఎం గా వున్నప్పుడే గోద్రా ఘటనలో వేలాది మహిళలు చనిపోయారు.బిజెపి సర్కార్ రాజకీయం కోసమే తప్పా ప్రజల కోసం మానవత్వం కోసం పనిచేయడం లేదు.



# బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా నేడు కిషన్ రెడ్డి బాధ్యతలు స్వీకరణ

- **భారీ ర్యాలీతో బీజేపీ ఆఫీసుకు కొత్త బాస్**
- **రాష్ట్ర నలుమూలల నుంచి పాల్గొననున్న పార్టీ శ్రేణులు**

**హైదరాబాద్ విశాలభారతి:** బీజేపీ తెలంగాణ రాష్ట్ర నూతన అధ్యక్షుడిగా ఇటీవల నియమితులైన కేంద్రమంత్రి కిషన్రెడ్డి నేడు బాధ్యతలు స్వీకరించనున్నారు. ఉదయం 11 గంటలకు నాంపల్లిలోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన బాధ్యతలు స్వీకరించనున్నారు. ఈ నేపథ్యంలో ఇవాళ ఉదయం 7:30 గంటలకు పాతబస్తీ భాగ్యలక్ష్మి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. అనంతరం బషీర్బాగ్ కనకదుర్గ అమ్మవారిని దర్శించుకోనున్న కిషన్రెడ్డి.. అక్కడి నుంచి నేరుగా అంబర్పేటలోని మహాత్మా జ్యోతిభా పూలే విగ్రహం వద్దకు చేరుకోనున్నారు. పూలేకు నివాళులు అర్పించి 9:25 గంటలకు ట్యాంక్ బండ్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించనున్నారు. ఆ తర్వాత గన్ పార్క్ అమర వీరుల స్థూపం వద్ద ఆయన నివాళులు అర్పించనున్నారు. నివాళుల అనంతరం అమరవీరుల స్థూపం నుంచి బీజేపీ రాష్ట్ర కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించనున్నారు. ఈ ర్యాలీలో రాష్ట్ర నలుమూలల నుంచి బీజేపీ శ్రేణులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొననున్నారు. మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు బీజేపీ రాష్ట్ర కోర్ కమిటీ సమావేశం నిర్వహించనున్నారు. కాగా, 2024 సార్వత్రిక ఎన్నికలు, ఈ ఏడాది జరగనున్న పలు రాష్ట్రాల ఎన్నికల ముందు బీజేపీ పెద్ద ఎత్తున సంస్థాగత మార్పులకు శ్రీకారం చుట్టింది. తెలంగాణ సహా 4 రాష్ట్రాలకు నూతన అధ్యక్షులను నియమించింది. తెలంగాణకు బండి సంజయ్ స్థానంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కి పార్టీ పగ్గాలు అప్పగించింది.







గురువారం ఢిల్లీలో ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే సమక్షంలో గద్వాల్ జిల్లా పరిషత్ చైర్మన్ సరితా తిరుపతయ్య, బాల్కొండ కు చెందిన సునీల్ రెడ్డి, తదితర నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా వారికి పార్టీ కండువా కప్పి సాధనంగా ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి, ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్, టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు మల్లు రవి, మాజీ మంత్రి షబ్బీర్ అలీ తదితరులు ఉన్నారు.

# రాష్ట్రం వచ్చాక కల్వకుంట్ల కుటుంబమే బాగుపడింది..

- **బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్..**



**పెద్దపల్లివిశాల భారతి:** ప్రత్యేక తెలంగాణ కోసం ఎందరో ప్రాణ త్యాగాలు చేస్తే,రాష్ట్రం వచ్చాక మాత్రం కల్వకుంట్ల కుటుంబమే బాగుపడిందని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ విమర్శించారు.
పెద్దపల్లి ఎన్.ఎస్ గార్డెన్ లో గురువారం ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేసీఆర్ మనుమడు రూ.40 లక్షల పాకెట్ మనీతో ఓ ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పిస్తే,కనీసం రూ.4 కూడా ప్యాకెట్ మనీ ఇవ్వలేని దుస్థితిలో పేద వర్గాలవారు బతుకుతున్నారని అన్నారు.టీచర్స్ రిక్రూట్ మెంట్ టెస్ట్ కోసం ఆరేళ్లుగా నిరీక్షిస్తున్న అభ్యర్థులకు ఖాళీగా ఉన్న 20 వేల ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. 2013లో జీహెచ్ఎంసి కాంట్రాక్టు కార్మికుల సభలో రాష్ట్రానికి కాంట్రాక్టు ముఖ్యమంత్రి ఉంటాడా అనే అవహేళనగా మాట్లాడిన కేసీఆర్ అధికారంలోకి వచ్చి 10 ఏళ్లయిన కాంట్రాక్టు పారిశుద్ధ్య కార్మికులను ఎందుకు పర్మినెంట్ చేయలేదని ప్రశ్నించారు.కరోనా సమయంలో దేశాన్ని కాపాడిన పారిశుద్ధ్య కార్మికులను వెంటనే పర్మినెంట చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హైదరాబాద్ చుట్టూ పేదల అసైన్డ్ భూములను ప్రభుత్వమే గుంజుకుంటూ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తుందని విమర్శించారు.రాష్ట్రంలో ఇల్లు లేని నిరుపేదలకు 2.60 లక్షల ఇండ్లు కట్టిస్తామన్న హామీ ఇంకా పునాదుల దశలోనే ఉన్నాయన్నారు.ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ కార్పొరేషన్ నిధుల ఇవ్వడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందన్నారు.స్పెషల్ పోలీస్ కానిస్టేబుల్ రిక్రూట్మెంట్ లో వేలాదిమంది లబ్ధిదారులకు అన్యాయం చేసే జీవో నెం.46 సవరించాలన్నారు.



# అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ 5 లక్షల రూపాయల విరాళం

**హైదరాబాద్విశాల భారతి:** వికారాబాద్ జిల్లా కేంద్రంలో అంబేద్కర్ నూతన కాంస్య విగ్రహం ఏర్పాటుకు తెలంగాణ తెలుగుదేశం అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ రూ.5 లక్షల విరాళం ప్రకటించారు. వికారాబాద్ కు చెందిన వివిధ ప్రజా సంఘాల నాయకులు మాజీ పీఏసీఎస్ చైర్మన్ కిషన్ నాయక్ ఆధ్వర్యంలో గురువారం హైదరాబాద్ నగరంలో టీటీడీపీ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. వికారాబాద్ జిల్లా కేంద్రంలో రైల్వే స్టేషన్ దగ్గర అంబేద్కర్ నూతన కాంస్య విగ్రహం ఏర్పాటుకు సహకరించాలని కోరారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ అంబేద్కర్ విగ్రహం కోసం రూ.5 లక్షల విరాళం ప్రకటించి చెక్కును వికారాబాద్ ప్రజా సంఘాల నాయకులకు అందజేశారు. ఈ సందర్భంగా కాసాని జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ... బాబా సాహెబ్ అంబేద్కర్ అందరికి అన్ని కులాలకు దిక్సూచి అన్నారు. అలాంటి మహానుభావుడి విగ్రహాన్ని ప్రతిష్టించడం ఆయన ఆశయ సాధనకు కృషి చేయడమేనన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం జాతీయ కార్యదర్శి కాసాని వీరేష్, వికారాబాద్ జిల్లా వివిధ ప్రజా సంఘాల నాయకులు.. కిషన్ నాయక్, రాములు, రాంచందర్, మాజీ కౌన్సిలర్ రమేష్, సురేష్, జగదీష్, అనంతయ్య, అశోక్, కృష్ణ, పవన్, నర్సింలు, వెంకట రత్నం, సర్పంచ్ రత్నం, శంకర్, బి. రవి, చందర్, బి నర్సింగ్, మయూర్, తదితరులు పాల్గొన్నారు.



# కిషన్ రెడ్డీ.. డ్రామాలెందుకు?

- **బీజేపీ పాలిత రాష్ట్రాల్లో డబుల్ బెడ్రూంలు ఇస్తున్నారా?**
- **కేంద్రం ఒక్కో ఇంటికి రూ. 1.50 లక్షలు మాత్రమే ఇస్తోంది**
- **మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్**

**హైదరాబాద్ విశాలభారతి:** కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిది పొలిటికల్ డ్రామా అంటూ మండిపడ్డారు తెలంగాణ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్. రాష్ట్ర ప్రభుత్వం కట్టిన ఇళ్ల దగ్గర బీజేపీ నేతల హడావిడి ఎందుకని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఎక్కడయినా డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కట్టించారా? అని తలసాని ప్రశ్నించారు. కిషన్ రెడ్డి డ్రామా చేస్తున్నారని దుయ్యబట్టారు. గతంలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల ప్రారంభోత్సవాలకు కిషన్ రెడ్డి, తాను కలిసి వెళ్లిన సందర్భాన్ని మంత్రి గుర్తు చేశారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు బాగున్నాయని కిషన్ రెడ్డి చాలాసార్లు చెప్పారని కూడా గుర్తు చేశారు తలసాని. బీజేపీ నేతల బాట సింగారం డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పర్యటన హైదరాబాద్ లో ఉద్రిక్తంగా మారిన సంగతి తెలిసిందే. నిరసన కార్యక్రమానికి అనుమతి లేదంటూ ఎక్కడికక్కడ నాయకుల్ని పోలీసులు అడ్డుకున్నారు. కిషన్ రెడ్డి, రఘునందన్ రావు రోడ్డుపై బైఠాయించి మరింత సీన్ క్రియేట్ చేయబోగా.. వారిని అదుపులోకి తీసుకుని బీజేపీ ఆఫీసు వద్ద దింపేశారు. అయితే ఇదంతా కేవలం ప్రజల అటెన్ష్ కోసం బీజేపీ చేస్తున్న రాద్ధాంతం అని మండిపడుతున్నారు బీఆర్ఎస్ నేతలు. కొత్తగా అధ్యక్ష పదవి చేపట్టిన కిషన్ రెడ్డి.. సీన్ క్రియేట్ చేసి తన ఉనికి చాటుకోవాలనుకుంటున్నారని ఎద్దేవా చేశారు మంత్రి తలసాని.కేంద్రమంత్రిగా కిషన్ రెడ్డి అధికారికంగా వెళ్లి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు చూడవచ్చని అన్నారు మంత్రి తలసాని. కిషన్ రెడ్డి వస్తానంటే తానే కొల్లూరు తీసుకెళ్లి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు చూపిస్తానన్నారు. కేంద్రం ఒక్కో ఇంటికి రూ.1.50లక్షలు మాత్రమే ఇస్తోందని, మిగతా సొమ్ము రాష్ట్రానిదని స్పష్టం చేశారు.

# తుంగతుర్తి కాంగ్రెస్‌లో ఐక్యత కుదిరేనా ?




## అభ్యర్థి ఎంపిక పై ఆశలు పెట్టుకున్న కార్యకర్తలు

## మూడు వర్గాలుగా కాంగ్రెస్ నేతలు

## అధిష్టానం తుంగతుర్తిపై దృష్టి పెట్టాలని కార్యకర్తల మాట



**తుంగతుర్తి-విశాలభారతి:**

కాంగ్రెస్ పార్టీ రాష్ట్రస్థాయిలో ప్రధాన నాయకులు ఇటీవల పలు సమావేశాలు నిర్వహించి ఐక్యత రాగం పాడుతుండడంతో తుంగతుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నాయకులను ఐక్యం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ పెద్దలు ప్రత్యేక చొరవ తీసుకోవాలని తుంగతుర్తి నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సోషల్ మీడియా వేదికగా మనసులో మాటను ప్రచారం చేసుకుంటున్నారు. తుంగతుర్తి నియోజకవర్గం లో బిఆర్ఎస్ ఎమ్మెల్యేగా మరోసారి గాదరి కిషోర్ కుమార్ ను మూడవసారి గెలిపించాలని కేటీఆర్ ఇటీవల నియోజకవర్గస్థాయిలో జరిగిన సభలో ప్రస్తావించారు. తుంగతుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బలంగా ఉన్నప్పటికీ స్థానికంగా కార్యకర్తలకు అండగా ఉండే నాయకులు లేరని చర్చ ప్రతినిత్యం కొనసాగుతూనే ఉంటుంది. గత 2014 2018 ఎన్నికల్లో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి అద్దంకి దయాకర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి స్వల్ప ఓట్లతో ఓడిపోయారు. 2014లో ఓడిపోయిన అద్దంకి దయాకర్ నియోజకవర్గానికి తిరిగి రాలేదని అయినప్పటికీ కాంగ్రెస్ అధిష్టానం 2018లో టికెట్ ఇచ్చినప్పటికీ స్వల్ప ఓట్లతో ఓడిపోయి మళ్ళీ నియోజకవర్గం వైపు చూడలేదని పలువురు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు చెప్పకనే చెబుతున్నారు. సుమారు తుంగతుర్తి నియోజకవర్గంలో 15 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీకి అధికారం లేనప్పటికీ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాలకులు చేస్తున్న దాడులకు దౌర్జన్యాలకు అన్నిటిని ఎదుర్కొని కాంగ్రెస్ పార్టీని స్వచ్ఛందంగా కార్యకర్తలే కాపాడుతున్నారని కార్యకర్తలకు భరోసా కల్పించేందుకు అధిష్టానం కానీ స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కానీ ఎవరు కార్యకర్తల మనోభావాలను పట్టించుకోని పరిస్థితి లేదని కార్యకర్తలు మనసులోని మాటను చెప్పుకుంటున్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ పెద్దలు ఏకతాటిపైకి వచ్చి ఐక్యత రాగం పాడుతుండడంతో తుంగతుర్తి నియోజకవర్గం లోని ఎమ్మెల్యే అభ్యర్థులుగా కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసేందుకు సిద్ధపడుతున్న గుడిపాటి నరసయ్య, అద్దంకి దయాకర్,అన్నేపర్తి జ్ఞాన సుందర్, నాగరి గారి ప్రీతం,డాక్టర్ వడ్డేపల్లి రవి,ఇటీవల పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పిడమర్తి రవి సైతం తుంగతుర్తి నుంచి అధిష్టానం ఆదేశిస్తే పోటీచేస్తానని ఆయన చెప్పతున్నారు. ఈ నేపథ్యంలో తుంగతుర్తి నియోజకవర్గం లో ఎవరికి వారే ఎమ్మెల్యే అభ్యర్థులమని చెప్పుకుంటూ కాస్త కోస్తూ నియోజకవర్గంలో సుడిగాలి పర్యటనలు చేస్తున్నారు తప్ప నియోజకవర్గంలోని కార్యకర్తలతో సమావేశాలు కానీ ప్రస్తుతం అధికారంలో ఉన్న ప్రభుత్వం చేస్తున్న అవినీతి అక్రమాల పైన కానీ ఎలాంటి దృష్టి పెట్టడం లేదు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముచ్చటగా మూడవసారి తుంగతుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఓడిపోయేందుకు స్థానిక నాయకులు ఐక్యత లేకపోవడమే ప్రధాన కారణం కావచ్చు అనే చర్చ స్థానిక ప్రధాన బిఆర్ఎస్ పార్టీ నాయకులు బలంగా చర్చ తో పాటు తమ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ హ్యాట్రిక్ విజయం సాధిస్తారని ధీమాతో ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎవరు తుంగతుర్తి నుండి పోటీ చేయాలన్న మాజీ మంత్రి దామోదర్ రెడ్డి ఆశీస్సులు ఉండాలని ప్రచారం కొనసాగుతున్నప్పటికీ వాస్తవానికి దామోదర్ రెడ్డి గారు పార్టీకి అనుగుణంగా పనిచేయడంతో పాటు ఆయన నిర్మాణం చేసిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తుంగతుర్తిలో పనిచేస్తున్నారు. స్థానికంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజల్లో పనిచేయకుండా బీఫామ్ టు బి ఫాం వచ్చి దామోదర్ రెడ్డి పై అబాండాలు వేస్తున్నారని దామోదర్ రెడ్డి అనుచర వర్గాలు చర్చ కొనసాగిస్తున్నాయి. మరో వర్గం మాదిగ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తికి తుంగతుర్తిలో టికెట్టు లభిస్తే కాంగ్రెస్ పార్టీ 2023 లో జరిగే ఎన్నికల్లో విజయం సాధిస్తుందని మరొక వర్గం చర్చ కొనసాగిస్తుంది. తుంగతుర్తి నియోజకవర్గం లోని కాంగ్రెస్ పార్టీ నాయకులను ఐక్యం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ పెద్దలు ప్రత్యేక చొరవ తీసుకొని తుంగతుర్తి లోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు కనీసం అధిష్టానమైన భరోసా కల్పిస్తుందో అన్న ధీమాతో ఎవరికి వారు ప్రచారాన్ని నిర్వహించుకుంటున్నారు. తుంగతుర్తి నియోజకవర్గంలో ముందస్తుగా అభ్యర్థిని ప్రకటిస్తారా లేక బీఫాం టు బి ఫాం అనే రాజకీయం వైపు తుంగతుర్తిని మరోసారి కాంగ్రెస్ పార్టీ ఓడిపోవడానికి ఆ పార్టీలో ఉన్న వర్గ విభేదాలే కారణము అవుతాయి కార్యకర్తలు ఎటువైపు ప్రయాణిస్తారు అభ్యర్థుల పట్ల కార్యకర్తలు ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో రానున్న రోజుల్లో వేచి చూడాల్సిందే. ఇప్పటికే తుంగతుర్తి నియోజకవర్గం లో వర్గ విభేదాలతో కాంగ్రెస్ పార్టీ నుంచి స్థానిక ప్రజాప్రతినిధులతో పాటు ముఖ్య నేతలు అంతా కూడా బిఆర్ఎస్ లో చేరిన సంగతి తెలిసిందే. తుంగతుర్తి లో ఎవరి దారి వారిదే అన్నట్టుగా ఎవరు పనిలో వాళ్ళు నిమగ్నమై పోతున్న వేళ అధికార పక్ష నాయకులు ఎన్నికల పనిలో పడినట్లు బూత్ స్థాయిలో విస్తృతంగా తమ పనిని కొనసాగిస్తూ ముందస్తుగా ఎన్నికల సిద్ధమవుతున్నట్లు నియోజకవర్గ వ్యాప్తంగా చర్చ కొనసాగుతుంది. 2023లో తుంగతుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బిఆర్ఎస్ పార్టీని ఎలా ఎదుర్కొంటుందో వేచి చూడాల్సిందే. తుంగతుర్తి నియోజకవర్గం లో మాజీ మంత్రి దామోదర్ రెడ్డి తో పాటు స్థానిక ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి, టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు చామల కిరణ్ కుమార్ రెడ్డి అనుచరులు ఉన్నప్పటికీ వారిద్దరు ప్రత్యేక చొరవ తీసుకొని అభ్యర్థిని ముందస్తుగా ప్రకటించే ప్రకటిస్తే కాంగ్రెస్ పార్టీ విజయం నల్లేరు మీద నడకనినని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సామాజిక విశ్లేషకులు తెలుపుతున్నారు. ప్రజలకు సామాజిక వ్యక్తులకు సామాజిక కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు తుంగతుర్తిలో దూరంగా ఉన్నారని చర్చ విస్తృతంగా కొనసాగుతుంది. మూడు వర్గాలతో ముచ్చటగా మూడవసారి ఓడిపోతుందా.. ఐక్యమై కాంగ్రెస్ పార్టీ తుంగతుర్తిలో గెలుస్తుందా చూద్దాం..

## ఆరోగ్యవంతమైన పిల్లల కోసం

# నులి పురుగులను నిర్మూలిద్దాం

- ఒట్టేసి చెబుదాం ఒక్క మాత్రతో పొట్టలోని వందలాది నట్టలని నులిపేద్దాం
- జాతీయ నులిపురుగుల నిర్మూలన దినం సందర్భంగా ప్రత్యేక కథనం



**చిట్యాల విశాలభారతి:** జాతి భవితవ్యం తరగతి గదుల్లో నిర్మాణమై ఉన్నదని మన పెద్దలు చెప్పినట్లు అటువంటి క్లాస్ రూమ్ లో ఉండే పిల్లలు అందరూ ఆరోగ్యంగా ఉండాలి, నాణ్యమైన విద్యను పొందాలి.కానీ పిల్లలు సక్రమంగా హాజరు కాకపోవడానికి కడుపులో క్రిములతో(పొట్టలో నట్టలు) కలిగే అనారోగ్యం కూడా ఒక కారణమని తెలుసుకుని ప్రభుత్వం 2009 సం.నుండి జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవ (ఎన్.డి.డి.) కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఆనాటి నుంచి ప్రతి ఏటా రెండు సార్లు ఫిబ్రవరి ,ఆగస్టు మాసాలలో ఆరు నెలలకోసారి ఎన్.డి.డి. రోజున డి వార్మింగ్ ప్రోగ్రాం నిర్వహిస్తూ పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు నమిలి మింగించడం జరుగుతుంది. బడిలోపలి పిల్లలతో ప్రారంభించిన ఈ ఎన్.డి.డి. కార్యక్రమం ఆ తర్వాత బడిబయట పిల్లలకు మరియు ఒక సం.చిన్నారుల నుండి 19 సం.ల వయసు పిల్లలందరికీ డీ వార్మింగ్ మాత్రలు మింగించడం జరుగుతుంది. వైద్య ఆరోగ్య శాఖతో పాటు విద్యాశాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ (ఐసిడిఎస్) శాఖల సమన్వయం, సహకారం, సౌజన్యంతో సమర్థవంతంగా నిర్వహిస్తున్నారు. పిల్లల శారీరక, మానసిక వికాసానికి తోడ్పడే ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయాల్సిన బాధ్యత అందరిపై ఉంది. బంగారు బాల్యాన్ని నులిపేస్తున్న నట్టలను నలిపేసే జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో మనమంతా భాగస్వాముల మవుదాం.

ఒట్టేసి చెబుదాం.. ఒక్క మాత్రతో పొట్టలోని వందలాది పురుగుల పీక నొక్కేద్దాం

ఎన్.డి.డి.రోజు, 20జూలై 2023 న ఒకటి నుంచి ఐదు సం.ల లోపు పిల్లలకు మరియు 6 నుంచి 19 సం.ల బడి బయట పిల్లలకు అంగన్వాడీ సెంటర్లలో ఆల్బెండ జోల్ మాత్రలు మింగిస్తారు. బడికి వెళ్లే ఆరు నుంచి 19 సం.ల పిల్లలకు పాఠశాలల్లో,కాలేజీల్లో ఆల్బెండజోల్ 400 ఎం.జి. మాత్రలను నమిలి మింగించడం జరుగుతుంది.



**నులిపురుగులు అంటే ఏమిటి?**

నులి పురుగులనేవి మానవుని ప్రేగులోంచి పోషకాలను,రక్తాన్ని గ్రహించి అభివృద్ధి చెందే పరాన్న జీవులు (పారాసైటిస్) మనిషి అతిదేహి. ఆతిథ్యం ఇచ్చేవాడు (హోస్ట్).నులి పురుగు అతిథి (గెస్ట్) నులిపురుగులు మూడు రకాలు.1).ఏలిక పాములు (రౌండ్ వార్మ్స్): ఇవి 10నుంచి 20సెం.మీ. పొడవుంటాయి. రోజుకు రెండు లక్షలకు పైగా గుడ్లు పెడతాయి. ఎక్కువ సంఖ్యలో ఏలిక పాములు ఉండటం వల్ల ప్రేవులలో అడ్డు గోడలుగా నిలుస్తాయి.

**రోగ లక్షణాలు: అజీర్తి,కడుపు నొప్పి, నీరసం,పోషకాహార లోపం.**

**2).నులి పురుగులు ( పిన్ వార్మ్స్):** ఈ పురుగులు తెల్లని రంగులో సన్నగా దారం పోగులాగా అర అంగుళం పొడవుంటాయి. ఈ వ్యాధి సంక్రమించిన వ్యక్తి బహిరంగ ప్రదేశంలో మల విసర్జన చేయడం వల్ల మట్టి కలుషితమై ఆ గుడ్లు చేతుల ద్వారా నీరు,ఆహారం ద్వారా ఇతరులకు వ్యాపించును.

**రోగ లక్షణాలు:** మలద్వారం చుట్టూ దురద,రాత్రి పూట ఎక్కువగా మూత్ర విసర్జన జరుగుతుంది.

**3).కొంకి పురుగులు: వీటి శాస్త్రీయ నామం: (ఆంకైలోస్టోమా డ్యూడనేల్)**

ఇవి నోటి ద్వారా కాకుండా పాదచర్మం ద్వారా సంక్రమిస్తాయి. కొంకి పురుగులు తమ నోటి దంతాల ద్వారా పేగులకు రంధ్రాలు చేసి రక్తాన్ని పీలుస్తాయి. వీటి గుడ్లు మట్టిలో చేరి ఎనిమిది రోజుల్లో లార్వాగా సన్నని దారం వలె రూపొందుతాయి.ఈ దశలో చర్మం ద్వారా శరీరంలోకి వెళ్తాయి.

రోగ లక్షణాలు: రక్తహీనత, నీరసం, ఇస్నోఫీలియా ఎక్కువగుట, పిల్లలలో శారీరక, మానసిక పెరుగుదల లోపం, కాళ్లవాపులు, ముఖం ఉబ్బడం.

**ఎవరెవరికి ఎక్క`డ మాత్రలు వేస్తారు:**

జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం అనగా 20 జులై 2023 రోజున అంగన్వాడీ కేంద్రాలలో: ఒకటి నుంచి ఐదు సం.ల వయస్సు గల చిన్నారులకు మరియు 6 నుంచి 19 సం.ల వయస్సు గల నమోదు చేయని బడి బయట పిల్లలకు అంగన్వాడీ కేంద్రాలలో ఆషా కార్యకర్తలు ఈ మాత్రలు వేస్తారు.

**ప్రాథమిక,ఉన్నత పాఠశాలల్లో:** ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలలు,కాలేజీలలో నమోదు చేయబడిన పిల్లలందరికీ ఎన్.డి.డి. రోజు ఏఎన్ఎం.లు, ఉపాధ్యాయులు మాత్రలు వేస్తారు. ఆరోజు పాఠశాలకు వెళ్లని మిస్ అయిన పిల్లలకు 27 జూలై 2023(మాప్ అప్ డే)రోజున తిరిగి ఆల్బెండజోల్ మాత్రలు వేస్తారు.

**పిల్లల్లో నులిపురుగుల సంక్రమణ వేటి ద్వారా వ్యాపిస్తుంది?**

**ఆరుబయట పిల్లలు చెప్పులు లేకుండా వట్టి కాళ్ళతో మట్టిలో ఆడుకొనుట. అపరిశుభ్రమైన సురక్షితం కాని నీరు,ఆహారం తీసుకొనుట.భోజనం చేసే ముందు, మలవిసర్జన తర్వాత చేతులు సబ్బు నీటితో కడుక్కోపోవుట. బహిరంగ ప్రదేశాల్లో మలవిసర్జన చేయుట.పెరిగిన గోళ్లను కత్తిరించక పోవడం.పరిసరాల పారిశుధ్యం లోపించడం అపరిశుభ్రమైన ఆకు కూరలు, కాయగూరలు, పండ్లు తీసుకోవడం ద్వారా నులి పురుగులు సంక్రమిస్తాయి.**

**ఆల్బెండజోల్ మాత్రల మోతాదు:**

ఒకటి నుంచి రెండు సం.ల చిన్నారులకు ఆల్బెండ జోల్ సగం మాత్ర (200 ఎంజి) పొడిచేసి,నీటితో కలిపి మింగిస్తారు. 2 నుండి 19 సం.ల వయసు పిల్లలకు ఆల్బెండజోల్ పూర్తి మాత్ర (400ఎం.జీ.) భోజనం చేసిన తర్వాత చప్పరించాలి లేదా నమిలి మింగాలి. ఆ రోజు అంగన్ వాడీ కేంద్రాలలో, పాఠశాలల్లో భోజనం చేసిన తర్వాత శుభ్రమైన త్రాగు నీరు,గ్లాసులు ఏర్పాటు చేసుకొని కార్యక్రమం విజయవంతం చేయాలి.ఆ రోజు ప్రార్థన సమయంలో విద్యార్థులకు, వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం మరియు చేతులను సబ్బు నీటితో కడుక్కుని పద్ధతులను నేర్పించాలి.

ఆల్బెండజోల్ మాత్రలు ఎవరు వేసుకోరాదు: జబ్బు లున్న వారు, ఇతర మందులు వాడుతున్న పిల్లలు ఈ మాత్రలు వేసుకోరాదు.

**నులి పురుగులు రాకుండా నివారణ చర్యలు:**

బయటకు వెళ్లినప్పుడు చెప్పులు ధరించాలి సురక్షితమైన నీరు, పరిశుభ్రమైన ఆహార పదార్థాలు తీసుకోవాలి, భోజనం,ఇతర ఆహార పదార్థాలు తినే ముందు, మలవిసర్జన తర్వాత చేతులు సబ్బు నీటితో కడుక్కోవాలి. బహిరంగ ప్రదేశాల్లో మల విసర్జన చేయకుండా, మరుగు దొడ్లని వాడాలి. పెరిగిన గోళ్లను కత్తిరించి, శుభ్రంగా ఉంచుకోవాలి. పరిశుభ్రమైన ఆకు కూరలు, కాయగూరలు, పండ్లు తీసుకోవాలి. పరిసరాల పారిశుధ్యం, వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం ద్వారా నులి పురుగులు రాకుండా నివారించవచ్చు.

(20 జూలై 2023 జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా)



## బస్ డిపోను వెంటనే పునరుద్ధరించాలి

- లేదంటే 24న మహా ధర్నా చేసి చూపుతాం
- భీమ్‌గల్ బిజెపి నాయకులు

**బాల్కొండ విశాలభారతి:** బాల్కొండ నియోజక వర్గం భీమ్‌గల్ బస్ డిపోను వెంటనే పునరుద్ధరించాలి, లేకుంటే మహా ధర్నా చేసి చూపుతామని బిజెపి బాల్కొండ అసెంబ్లీ కన్వీనర్ మల్కాన్నగారి మోహన్ అన్నారు. ఇటివలే భీమ్‌గల్ స్థానిక బీఆర్ఎస్ నాయకులు పెట్టిన ప్రెస్ మీట్ కు కౌంటర్ గా గురువారం భీమ్‌గల్ మండల కేంద్రంలోని ఎల్.జె ఫంక్షన్ హాల్ లో భారతీయ జనతా పార్టీ శాఖ తరుపున ప్రెస్ మీట్ నిర్వహించారు.ఈ సందర్భంగా మల్కాన్నగారి మోహన్ మాట్లాడుతూ బస్ డిపో పునరుద్దరణ గురించి బిజెపి నాయకుడు ఏలేటి మల్లికార్జున్ రెడ్డి అధ్యక్షతన ఈ నెల 24వ తేదీన ఛలో భీమ్‌గల్ పేరుతో మహా ధర్నా చేపడుతామని సోషల్ మీడియాలో పోస్టర్ రిలీజ్ చేయడం జరిగిందన్నారు.ఆ పోస్టర్ ను చూసిన బిఆర్ఎస్ నాయకులు వెంటనే మంత్రి ప్రశాంత్ రెడ్డికి సమాచారం అందించి, వెంటనే భీమ్‌గల్ బస్ డిపోను పునరుద్ధరించాలని లేకపోతే మన బీఆర్ఎస్ పార్టీకి చాలా నష్టం జరుగుతుందని చెప్పారన్నారు.దాంతో మంత్రి ప్రశాంత్ రెడ్డి వారికి హామీ ఇస్తూ త్వరలోనే బస్ డిపో గురించి ప్రకటన చేస్తానని, వెంటనే ఆ ధర్నా జరగకుండా చూడాలని చెప్పారని అన్నారు.మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అధికారంలో ఉండి తొమ్మిదిన్నర సంవత్సరాలు గడుస్తున్నా గుర్తుకురాని బస్ డిపో మేము ధర్నా చేస్తాం అని పోస్టర్ రిలీజ్ చేయగానే గుర్తు వచ్చిందా అని ప్రశ్నించారు. నియోజకవర్గంలో ఎక్కడ చుసిన అంత అవినీతే అని మొన్నటి బట్టాపూర్ అక్రమ క్వారీ మూసివేతపై హైకోర్టు తీర్పుతో స్పష్టమైందన్నారు.అనంతరం బీజేవైఎం బాల్కొండ అసెంబ్లీ కన్వీనర్ కనికరం మధు మాట్లాడుతూ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రిగా ఉన్నప్పుడే బస్ డిపో ప్రారంభించ లేకపోయారు. అలాంటిది ఇప్పుడు ప్రారంభిస్తాం అంటే ఇక్కడి ప్రజలు నమ్మే పరిస్థితిలేదన్నారు.ఎన్నికలు వస్తుండటంతో బస్ డిపో పునరుద్ధరిస్తామని బిఆర్ఎస్ నాయకులు చెప్తున్నారని,అవన్నీ ఎన్నికలలో లబ్ది కోసం వాళ్ళు వేసే స్టంట్లు మాత్రమే అని ప్రజలందరికి తెలుసన్నారు. ఇప్పటికైనా సమయం వృధా చేయకుండా బస్ డిపో 23వ తేదీలోగ పునరుద్దరణకు శంకుస్థాపన చేసి,వెంటనే పనులు ప్రారంభించాలని,లేని పక్షంలో తప్పకుండ జూన్ 24వ తేదీన భారతీయ జనతా పార్టీ తరుపున మహా ధర్నా నిర్వహించి తీరుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షుడు లక్ష్మణ్ గౌడ్, మండల అధ్యక్షుడు ములిగే మహిపాల్,టౌన్ అధ్యక్షుడు చిన్ని నర్సయ్య,యోగేశ్వర్ నర్సయ్య, బాబురావ్, సంధ్య రాజు,హకీమ్ భాయ్,ప్రకాష్ నాయక్, నవీన్, ప్రసాద్,బిజెపి నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.





## వర్షానికి అద్వానంగా మారిన రోడ్లు

**శాలిగౌరారం విశాలభారతి:** శాలిగౌరారం మండల వ్యాప్తంగా గురువారం ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షానికి మండల పరిధిలోని పలు గ్రామాలకు వెళ్లే రహదారులు అధ్వానంగా మారాయి. శాలిగౌరారం మండల కేంద్రం ఊటుకూరు వయా బండమీదిగూడెం వెళ్లే ప్రధాన రహదారి అధ్వానంగా మారడంతో బండమీదిగూడెం గ్రామనికి వెళ్లే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ బండమీది గూడెం గ్రామానికి వెళ్లే అందుకు రోడ్డు అద్వానంగా ఉందని గతంలో పాలకులు రోడ్డు వేస్తామని హామీ ఇచ్చి అమలు చేయలేదని అన్నారు. ఇప్పటికైనా వర్షాకాలం నేపథ్యంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందందున అధికారుల స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరారు.




## వర్షంలోనూ సైతం గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె

శాలిగౌరారం విశాలభారతి: శాలిగౌరారం మండలంలో వర్షాన్ని కూడా లెక్కచేయకుండా గ్రామపంచాయతీ కార్మికులు సమ్మెలో పాల్గొన్నారు .ఈ సందర్భంగా కార్మికుల న్యాయమైన డిమాండ్స్ ను ప్రభుత్వం వెంటనే స్పందించి పరిష్కారం చేయాలి లేదంటే ఈ సమ్మెను ఉదృతం చేస్తామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమ్మె కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గూని గంగారాం, మండల అధ్యక్షులు చర్లపల్లి వెంకటేశ్వర్లు ,ఉపాధ్యక్షులు వడ్లకొండ నగేష్ ,కార్యదర్శి సట్టు వెంకన్న, కోశాధికారి మద్ది మల్లేష్ , గౌరవ అధ్యక్షులు మందుల సాయిలు కార్యవర్గ సభ్యులు సైదులు మల్లేష్ వెంకన్న ఉపేందర్ శ్రీను మరియు సిబ్బంది పాల్గొన్నారు.



## అభివృద్ధికి ఆమడ దూరంలో మోతె మండలం

- జోరు వర్షంలో 5వ రోజు మన ఊరుకు మన గడపకు మన అంజన్న కార్యక్రమం
- డాక్టర్ అంజి యాదవ్

**మోతెవిశాలభారతి:** పాలేరు రిజర్వాయర్ నుంచి లిఫ్ట్ ఇరిగేషన్ వేయడంలో సంబంధిత అధికారులు విఫలం చెందారని డాక్టర్ అంజి యాదవ్ అన్నారు. అభివృద్ధికి ఆమడ దూరంలో మోతె మండలం ఉందని ఆ గ్రామంలో పర్యటిస్తున్నప్పుడు రోడ్లు డ్రైనేజీలు కనీస వసతులు లేక మండల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు. గురువారం 5వ రోజు మన ఊరుకు మన గడపకు మన అంజన్న అనే కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని మామిళ్లగూడెం, విబులాపురం, కరక్కాయల గూడెం, అన్నారి గూడెం ఉర్లు గొండ నర్సిపురం తుమ్మ గూడెం, నేరేడువాయి గ్రామాలలో పర్యటించిన డాక్టర్ అంజి యాదవ్ మాట్లాడుతూ. మండలంలో గల గ్రామాలు కనీస సౌకర్యాలు కూడా నోసుకోలేని పరిస్థితి ఉందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది అనుకున్న ప్రజలకి సరైన అభివృద్ధి జరగలేదని గ్రామాలలో ప్రజలు వాపోతున్నారని అన్నారు గోదావరి జలాలు మండలానికి వస్తాయని రాష్ట్ర ప్రభుత్వం చెబుతున్న ఇంతవరకు నీరు రాకపోవడం వలన పంటలు పండించడంలో రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు తక్షణమే పాలేరు రిజర్వాయర్ పై లిఫ్ట్ ఇరిగేషన్ ఏర్పాటుచేసి మండల ప్రజలకు నీళ్ళు అందించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రాజశేఖర్ నాయుడు దేశినేని,తోట కమలాకర్ వెంకటేష్ బాబు,నవీన్,కతిమాల వెంకన్న మాలోవత్ బాలు బండి గోపి,జగ్య బాణావత్ రాజా సాయి,సంతోష్ గోపి సునీత,రమణి నవీన్ అభినవ్ పవన్ నందు చంటి తదితరులు పాల్గొన్నారు.



## పోచమ్మ కుంట చెరువును పరిశీలించిన కార్పొరేటర్,కమిషనర్

**మేడిపల్లివిశాలభారతి:**గత మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వానలకు పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 5 వ డివిజన్ లోని పోచమ్మ కుంట చెరువును గురువారం కార్పొరేటర్ బొడిగె స్వాతి కృష్ణ గౌడ్, మున్సిపల్ కమిషనర్ వంశీకృష్ణ పరిశీలించారు. పూర్తిగా నిండుకుండలా మారడంతో వాటర్ లెవల్ ని పరిశీలించి నారాయణ ఖాత్వలోకి వదలడానికి తగిన ఏర్పాట్లు చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు, కాలనీ అధ్యక్ష కార్యదర్శులు, బిఎస్ కేజీ యువసేన జవాన్ అతిక్ తదితరులు పాల్గొన్నారు.




## గ్రామపంచాయతీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

**బాల్కొండవిశాలభారతి:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జేఏసీ ఆధ్వర్యంలో జరుగుతున్న గ్రామపంచాయతీ ఉద్యోగుల సమ్మెలో ఉద్యోగులు అందరూ పాల్గొనడం జరుగుతుందని జిల్లా కారోబార్ల అధ్యక్షుడు గుర్రపు రాజేశ్వర్ తెలిపారు. నియోజకవర్గంలోని భీమ్‌గల్ మండలంలో జరుగుతున్న సమ్మె లో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 15 రోజుల నుండి సమ్మె చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించి, పర్మినెంట్ చేయాలని పనికి తగిన వేతనం చెల్లించాలని కోరారు.అనంతరం మండల అధ్యక్షుడు పాదం బాలయ్య మాట్లాడుతూ జీవో నెంబర్ 51(మల్టీ పర్పస్ విధానాన్ని)నీ రద్దు చేయాలని,జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు చెల్లించి,ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో కారోబార్లు,గ్రామపంచాయతీ సిబ్బంది సపాయిలు, అటెండర్, ఎలక్ట్రిషన్, వాటర్ మెన్లు,ట్రాక్టర్ డ్రైవర్ లు తదితరులు పాల్గొన్నారు.



## ఉత్తమ జిల్లా క్లబ్ అధ్యక్షులుగా బుడిగె శ్రీనివాసులు

**శాలిగౌరారం విశాలభారతి:** శాలిగౌరారం లయన్స్ క్లబ్ ఏర్పడిన మొదటి సంవత్సరంలోనే ప్రజలకు ఉపయోగపడే పలు సమాజ,స్వచ్ఛంద సేవా కార్యాక్రమాలను చేపట్టి జిల్లా స్థాయిలోనే గుర్తింపు పొందడంతో లయన్స్ క్లబ్ కు పలు అవార్డులు లభించాయి.ఈ సందర్భంగా నల్గొండలో జరిగిన ఇంటర్నేషనల్ లయన్స్ క్లబ్ ఇన్సపైర్ అవార్డుల కార్యక్రమం లో క్లబ్ జిల్లా గవర్నర్, రాష్ట్ర మల్టీపుల్ ఛైర్మెన్ తీగల మోహన్ రావు చేతుల మీదుగా క్లబ్ అధ్యక్షులు బుడిగె శ్రీనివాసులు కు ప్రదానం చేశారు. క్లబ్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ, డెడ్ బాడీ ఫ్రిజర్, సిమెంట్ బెంచీల ఏర్పాటుతో పాటు టిబి వ్యాధుగ్రస్థులకు పోషకాహర కిట్స్,విద్యార్థుల కు క్రీడా సామాగ్రి, ఫస్ట్ ఎయిడ్ కిట్స్,వీధి వ్యాపారులకు గొడుగులు,అన్ని గ్రామాల్లో ఉచిత షుగర్, బి.పి.పరిక్షలు, కంటి వైద్య శిబిరాలు, విద్యార్థులకు పరీక్షల కిట్స్, పదవ తరగతి విద్యార్థులకు మజ్జిగ పంపిణి, వృద్దులకు మహిళలకు చీరలు,దుప్పట్ల పంపిణి,విద్యార్థులకు ప్రోత్సాహక నగదు బహుమతుల పంపిణి, అనాథలను గుర్తించి వారికి అన్నదానం,వస్త్ర దానం చేయడం కాన్సర్ అవగహన సదస్సు,అన్ని వ్యాధుల సంబంధించి ఆరోగ్య శిబిరాలు, మొక్కలు నాటరు.,ఇంకా అనేక సమాజా సేవా కార్యక్రమాలు చెప్పట్టారు.రూరర్ విభాగం లో జిల్లా ఉత్తమ క్లబ్ అవార్డు,మెంబర్ షిప్ గ్రోథింగ్ లో బెస్ట్ అవార్డు,ఉత్తమ జిల్లా క్లబ్ అధ్యక్షులు బుడిగె శ్రీనివాసులు, ఉత్తమ కార్యదర్శి దునక వెంకన్న కు అవార్డులు లభించాయి. గ్లోబల్ యాక్షన్ టీమ్ ఆధ్వర్యంలో అవార్డుల తో పాటు ప్రశంషా పత్రాలు అందజేసి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమం లో ప్రస్తుత జిల్లా గవర్నర్ శివ ప్రసాద్, ఫస్ట్ వైస్ గవర్నర్ యారాల ప్రభాకర్ రెడ్డి సెకండ్ వైస్ గవర్నర్ నంబూరి మధు, మాజీ గవర్నర్లు అమృతపల్లి కోటేశ్వర్ రావు, మోహన్ రెడ్డి,బండ సాగర్ రెడ్డి, దుబ్బాక వెంకట రెడ్డి, శివశంకర్ సింహాద్రి, రీజన్ ఛైర్మెన్ దాచేపల్లి ప్రకాష్,జోన్ ఛైర్మెన్ యర్ర శంబులింగా రెడ్డి,మారం వేణుగోపాల్ రెడ్డి, మారోజు వెంకటచారి పాల్గొన్నారు.



## కార్యకర్తలకు ప్రజలకు అందుబాటులో ఉండాలి

- బీఎస్పీ నియోజకవర్గ ఇంచార్జి ప్రియదర్శిని మేడి

**నకిరేకల్ విశాలభారతి:** గత రెండు రోజులుగా వరుసగా కురుస్తున్న వర్షాలకు నకిరేకల్ నియోజకవర్గంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు అందుబాటులో బీఎస్పీ కార్యకర్తలు ఉండాలని బీఎస్పీ నియోజకవర్గ ఇంచార్జి మేడి ప్రియదర్శిని కోరారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ వరుసగా కురుస్తున్న వర్షాలకు ప్రజలు అవసరమైతే తప్ప బయటికి రావద్దని కోరారు.ప్రజలు సాధ్యమైనంతవరకు ఇళ్లలోనే ఉండాలని సూచించారు.శిధిలావస్థలో ఉన్న ఇండ్లను నివసించే ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. డ్రైనేజీ కాలువలు చెరువులు వాగులు వంకల వద్దకు ప్రజలు వెళ్లకూడదని పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె సూచించారు. ఎక్కడైనా ఇనుప స్తంభాలు, పరికరాలు ఉంటే పిల్లలు వాటిని ముట్టుకోకూడదని చెప్పారు. అధికారులు కూడా అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు వీలైనంత సహకారాలు అందించాలని ఆదేశించారు.

## సాధ్యమైనంత త్వరగా
# పెండింగ్ కేసులు క్లియర్ చేయాలి





- యస్.పి అపూర్వ రావు
- ఫంక్షనల్ వర్టికల్స్ ను సమర్థవంతంగా అమలు చేయాలి
- గంజాయి,జూదం,పి.డి.యస్ అక్రమ రవాణా పై ప్రత్యేక నిఘా

**నల్లగొండవిశాలభారతి:** గంజాయి జూదం పిడిఎస్ అక్రమ రవాణా పై ప్రత్యేకమైన నిఘా పెట్టాలని యస్.పి అపూర్వరావు తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పోలీసు అధికారులతో యస్.పి అపూర్వ రావు నెలవారి నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా యస్.పి మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటూ నేరాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, విచారణలో ఉన్న కేసులను శాస్త్రీయ పద్ధతులతో విచారించాలని, శాస్త్రోక్తమైన పరిజ్ఞానాన్ని ఉపయోగించి పెండింగ్ కేసులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.

పెండింగ్‌లో ఉన్న కేసులను యాక్షన్ ప్లాన్‌తో పాటు నాణ్యమైన విచారణతో పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో పెండింగ్ కేసులు లేకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని,పెండింగ్ కేసులను త్వరితంగా పరిష్కరిస్తూ పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించడానికి ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని అవసరమైతే సంబంధిత న్యాయమూర్తులను స్వయంగా కలిసి కేసుల పరిష్కారానికి మరింత చొరవ చూపాలని సూచించారు. దీర్ఘకాలంగా పెండింగులో ఉన్న కేసులపై ప్రత్యేక దృష్టి సారించి వెంటనే వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పెండింగ్ కేసుల విషయంలో నిరంతర పర్యవేక్షణ ఉంటుందని, కొత్త కేసులతో పాటు చాలా కాలంగా పెండింగ్ కేసులను ఎప్పటికప్పుడు సమీక్షించడం ద్వారా కేసుల సంఖ్య తగ్గించే దిశగా అన్ని స్థాయిల అధికారులు పని చేయాలన్నారు. తెలంగాణ రాష్ట పోలీసు శాఖ చేపట్టిన 16 ఫంక్షనల్ వర్టికల్స్ పటిష్టంగా అమలు పరుస్తూ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటు ప్రజలకు అందుబాటులో ఉంటూ సంవర్ధవంతమైన సేవలు అందజేస్తు సత్వర న్యాయం చేసేలా కృషి చేయాలని అన్నారు. కమ్యూనిటీ పోలిసింగ్ ద్వారా గ్రామాలలో సిసిటీవి లు ప్రాముఖ్యత అవగాహన కల్పిస్తూ ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు. అదే విధంగా మహిళల భద్రతకు మరింత భరోసా కల్పిస్తూ వారి రక్షణ ప్రధాన ధ్యేయంగా నాణ్యమైన,సత్వర సేవలు అందించాన్నారు. సైబర్ క్రైమ్, డయల్ 100 వాటి వినియోగంపై విద్యార్థులు, ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. విజిబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించకుండా చర్యలు తీసుకోవాలని, దొంగతనాలు జరగకుండా పాత నేరస్తుల కదలికలపై నిఘా ఉంచాలన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానాన్ని అనుసరించాలని, ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, వారి ఫిర్యాదులను స్వీకరించి జవాబుదారీగా ఉండాలని తెలియజేశారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రతీ రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ లు నిర్వహించాలని ,ఓవర్ స్పీడ్,ట్రిపుల్ డ్రైవింగ్,మైనర్లు వాహనాలు నడుపుట లాంటి వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టి స్పెషల్ డ్రైవ్ లు నిర్వహించాలని అన్నారు. అసాంఘిక కార్యకలాపాలు గంజాయి, జూదం,పి.డి.యస్ రవాణా లాంటి వాటిపై ప్రత్యేక దృష్టి సారించి పటిష్టమైన చర్యలు తీసుకోవడం జరుగుతున్నదని తెలిపారు. రిపీటెడ్ గా ఇలాంటి నేరాలకు పాల్పడే వారిపై పిడి యాక్ట్ ను నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో అడిషనల్ యస్.పి కె.ఆర్.కె ప్రసాద రావు, డి.సి.ఆర్బి డిఎస్పీ బి.రమేష్, డీఎస్పీలు, సి.ఐ లు మరియు యస్.ఐ లు పాల్గొన్నారు.



# కాంగ్రెస్‌లో చేరిన సునీల్

**బాల్కొండ విశాలభారతి:** నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం ఆరెంజ్ ట్రావెల్స్ అధినేత ముత్యాల సునీల్ కూమార్ రెడ్డి తన అనుచరులతో కలిసి ఢిల్లీలోని ఏఐసిసి అధ్యక్ష అధికారిక నివాసంలో కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ కార్గే,టీపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.మల్లికార్జున్ కార్గే పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఏఐసిసి కార్యదర్శి సంపత్ కుమార్,మల్లు రవి,షబ్బీర్ అలీ,జుక్కల్ గంగారాం,మాజీ ప్రభుత్వ విప్ ఈరవత్రి అనిల్,నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డ్ పాల్గొన్నారు.



## చిన్నారులను ఆశీర్వదించిన వడ్త్య దేవేందర్ నాయక్

**దేవరకొండ విశాలభారతి:** దేవరకొండ మండలం చింతబాయి గ్రామానికి చెందిన గొడుగు మల్లేష్, మల్లమ్మ కుమారుడు, కుమార్తెలకి పిపిఆర్ పంక్షన్ హాల్ లో నిర్వహించిన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, యంపీపి జాన్ యాదవ్, రైతుబంధు అధ్యక్షులు శిరందాసు కృష్ణయ్య లతో కలిసి దేవరకొండ మాజీ మున్సిపల్ చైర్మన్ వడ్త్య దేవేందర్ నాయక్ హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. జర్నలిస్టు కరుణాకర్, న్యాయవాది ఉమాశంకర్, గ్రామ పెద్దలు, యువజన నాయకులు రమేష్ పాల్గొన్నారు.



## యాదాద్రి టౌన్ షిప్‌కు మిషన్ భగీరథ నీటిని అందించాలి

- ప్రత్యేక పైప్ లైన్ ద్వారా ప్రతి ఇంటికి భగీరథ నీటిని సరఫరా చేయాలి
- సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి

**సూర్యాపేట విశాలభారతి:** సూర్యాపేట పట్టణం లోని యాదాద్రి టౌన్ షిప్ కు మిషన్ భగీరథ నీటిని ప్రత్యేక పైపులైను ద్వారా ప్రతి ఇంటికి తాగునీరు అందించాలని కోరుతూ కాలనీ వాసులు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ రామాంజనేయులు రెడ్డి ని ఆయన చాంబర్ లో గురువారం కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి మాట్లాడుతూ యాదాద్రి టౌన్ షిప్ వాళ్లు ఏర్పాటు చేసుకున్న పైపులైనుకు మిషన్ భగీరథ పైపులైన్ కలపడం మూలంగా నీళ్లు సక్రమంగా రావడం లేదని,మున్సిపాలిటీ వారు యాదాద్రి టౌన్ షిప్ కు ప్రత్యేక పైపులైన్ ద్వారా మిషన్ భగీరథ నీళ్లు ప్రతి ఇంటికి అందించాలనికోరారు. యాదాద్రి టౌన్ షిప్ లో వీధిలైట్లు కూడా లేకపోవడంతో వెంటనే వీధిలైట్లు ఏర్పాటు చేయాలని కమిషనర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి టౌన్ షిప్ అధ్యక్షులు గట్టుపల్లి సత్యనారాయణ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రంగారెడ్డి, కోశాధికారి చిత్రాంజన రెడ్డి, కార్యదర్శులు రామచందర్రావు, సైదులు, అనిల్ రెడ్డి, విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.



# మండలంలో కలెక్టర్ పర్యటన

- పేరూరు వైద్యశాల తనిఖీ
- మర్రివాగు బ్రిడ్జి వద్ద గోదావరి వరద ప్రవాహం పరిశీలన



**వాజేడు విశాలభారతి:** ములుగు జిల్లా వాజేడు మండలంలో ములుగు కలెక్టర్ ఇలా త్రిపాఠి పర్యటించారు.మండల పరిధిలోని పేరూరు ప్రభుత్వ వైద్య వైద్యశాలను తనిఖీ చేశారు. అక్కడి రికార్డులను పరిశీలించిన ఆమె వర్షాకాలం సీజన్ దృష్టిలో పెట్టుకొని ముందస్తుగా మందులు అందుబాటులో పెట్టుకున్నారా లేదని అక్కడి వైద్యాధికారిని అడిగి తెలుసుకున్నారు. వరదల సమయంలో రోగులకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలని ఆదేశాలు జారీ చేశారు. అదేవిధంగా గర్భిణీ స్త్రీలపై ప్రత్యేక దృష్టి పెట్టి ముందస్తుగానే సురక్షిత ప్రాంతాలకు తరలించి వైద్య సేవలు అందించాలని సూచించారు. చతిస్గడ్ రాష్ట్రం నుండి వచ్చే రోగులకు కూడా వైద్యం అందించాలని ఆదేశించారు వరదల సమయంలో పోలీస్ శాఖ రక్షణ చర్యలు అందించడంలో ముందుండాలని పేరు ఎస్సై హరీష్ కు సూచించారు. తదనంతరం పేరూరు చందుపట్ల గ్రామాల మధ్య ఉన్న మర్రి వాగు వద్ద గోదావరి వరద ఉధృతిని పరిశీలించారు. అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ ముంపు గ్రామాల ప్రజలను అలర్ట్ చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వాజేడు మండల స్పెషల్ ఆఫీసర్ సర్దార్ తదితరుల పాల్గోన్నారు.




## నియంతృత్వ పాలనకు నిదర్శనం కేసీఆర్ పాలన

- బిజెపి నాయకులను ముందస్తు అరెస్ట్ చేసిన పోలీసులు

**చిట్యాలవిశాలభారతి:** నియంతృత్వ పాలనకు నిదర్శనం కేసీఆర్ పాలన అని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శేపూరి రవీందర్ అన్నారు. చలో బాటసింగారం కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి వెళుతున్న బిజెపి నాయకులను, కార్యకర్తలను గురువారం తెల్లవారుజామున ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కి తరలించారు. ఈ సందర్భంగా శేపూరి రవీందర్, పట్టణ అధ్యక్షులు కూరెళ్ళ లింగస్వామి లు మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం నియంత పాలన చేస్తుందని అన్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చి 9 ఏండ్లు గడుస్తున్న నేటి వరకు కేంద్ర ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం లక్ష వేల కోట్ల రూపాయలు ఇస్తున్న పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పంపిణీ చేయకపోవడాన్ని నిరసిస్తూ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో కేంద్ర మంత్రి రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు జి.కిషన్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్రవ్యాప్తంగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పరిశీలనలో బాగంగా చలో బాటసింగారం కార్యక్రమం కి వెలుతున్న బిజెపి నాయకులు కార్యకర్తలను అరెస్ట్ చేయడం దుర్మార్గమని అన్నారు. రాబోయే రోజుల్లో బిఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెబుతారని అన్నారు. అరెస్ట్ అయిన వారిలో బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు, తెలంగాణ ఉద్యమకారులు చికిలం మెట్ల అశోక్, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి కన్నెబోయిన మహలింగం యాదవ్, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు కోళ్ల స్వామి, బిజెపి పట్టణ కార్యదర్శి కంభంపాటి సతీష్ ,దళిత మోర్చా చిట్యాల మండల అధ్యక్షులు జోగు శేఖర్, మైనార్టీ మోర్చా చిట్యాల పట్టణ అధ్యక్షులు ఎండి సలీం, ఎస్ సి మోర్చా పట్టణ ప్రధాన కార్యదర్శి జిట్ట విష్ణు ఉన్నారు.



## సర్వమతాల సారం సాయితత్వం

- వడ్త్య దేవేందర్ నాయక్

**దేవరకొండవిశాలభారతి:** దేవరకొండ పట్టణంలోని శ్రీ సాయిబాబా ఆలయ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవ వేడుకకు ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు దేవరకొండ మాజీ మున్సిపల్ చైర్మన్ వడ్త్య దేవేందర్ నాయక్ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవేందర్ నాయక్ మాట్లాడుతూ మొదటగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం సమాజంలో సాయి బాబా ప్రవచాలను వ్యాప్తి చేయవల్సిన ఆవశ్యకత గురించి వివరించారు. సాయిబాబా బోధనలతో ఆధ్యాత్మిక మార్గదర్శకత్వం కలుగుతుందని అన్నారు. ఆయన బోధనలలో ప్రేమ, కరుణ అన్ని మతాల ఏకత్వంలాంటి గొప్ప విలువలు ఉన్నాయని గుర్తు చేశారు. ఆ మహనీయుని ఆధ్యాత్మిక బోధనలు మానవులు సద్గుణమైన జీవితాలను గడపడానికి నేటికీ ప్రేరేపిస్తూనే ఉన్నాయని అన్నారు. ఇవి ప్రజలకు అంతర్గత శాంతి, ఆధ్యాత్మిక వృద్ధికి మార్గాన్ని చూపుతాయని అన్నారు. నేటి కాలానికి సాయి బోధనలు ప్రచారం చేయకపోతే ఆ మహనీయుని జ్ఞాపకాలు మసకబారే ప్రమాదం ఉన్నదని, సాయి బాబా అద్భుతాలను సజీవంగా ఉంచడం ద్వారా భవిష్యత్ తరాలు కూడా ప్రయోజనం పొందగలరని అన్నారు.



## సర్వాయి పాపన్న గౌడ్ ఆలయ నిర్మాణం కొరకు ఆర్థిక సహాయం

**పాలేరువిశాలభారతి :** సమాజంలో ప్రతి ఒక్కరు తమ కుల దేవుళ్లను పూజించడంతో మనసు ఆహ్లాదకరంగా ఉంటుందని, పాలేరు టిపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు అన్నారు.ఖమ్మం జిల్లా తిరుమలయపాలెం మండలం ఎదులచెర్వు గ్రామంలో నూతనంగా గౌడ కులస్తులు నిర్మిస్తున్న శ్రీ సర్వాయి పాపన్న గౌడ్ ఆలయ నిర్మాణం కొరకు ఆర్థిక సహాయంగా 30,వేల రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మహేష్, గందసిరి శ్రీను, కాంపాటి శ్రీనివాసరావు, చామకురి దర్గయ్య, సుంటి రాములు, సాయి, ఎన్ యస్ యు ఐ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు జి.మోహన్ తదితరులు పాల్గొన్నారు.



## భారీ వర్షాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ఎస్సై బి.శంకర్ నాయక్.

**జఫర్ గడ్ విశాలభారతి:** జఫర్గడ్ మండలం వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ బి.శంకర్ నాయక్ అన్నారు.ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ..మండలంలోని ప్రజలందరూ భారీ వర్షాలపై అప్రమత్తంగా ఉండాలని మరో రెండు మూడు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఇంట్లోని తల్లిదండ్రులు తమ పిల్లలను చెరువులు,కుంటలు,వాగుల వద్దకు వెళ్లకుండా ఇంట్లోనే ఉండి జాగ్రత్తగా ఉండాలని సూచించారు.మండలంలోని అన్ని గ్రామాల సర్పంచ్లు, ఎంపీటీసీలు అప్రమత్తంగా ఉండి చెరువుల కుంటల వద్ద హెచ్చరిక బోర్డులు పెట్టాలన్నారు.వర్షాల ప్రభావంతో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉంది కాబట్టి పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలన్నారు. అలాగే మండలంలో ప్రజలందరూ జాగ్రత్తగా ఉండాలని అత్యవసర పరిస్థితుల్లో బయటికి రావాలని సూచించారు.లా అండ్ ఆర్డర్ సమస్యలు వస్తే పోలీసులకు ఈ క్రింది ఫోన్ నెంబర్ లకు 87126 85045,87126 85217 సమాచారం అందించాలన్నారు.సమాచారం ఇచ్చిన తక్షణమే ఏ పరిస్థితుల్లోనైనా సేవలు అందించేందుకు సిద్ధంగా ఉన్నామని ఎస్ఐ బి. శంకర్ నాయక్ తెలిపారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




## బూత్ స్థాయి అధికారులకు సూపర్వైజర్లకు శిక్షణ కార్యక్రమం

**ఆర్మూర్‌విశాలభారతి:** నందిపేట్ మండలంలోని రైతు వేదిక లో బూత్ స్థాయి అధికారులకు మరియు సూపర్వైజర్లకు గురువారం రోజున మాస్టర్ ట్రైనర్ల చేత శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో భూస్థాయి అధికారులకు ఫారం 6, 6A,6B,7,8 దరఖాస్తులను ఏ విధంగా స్వీకరించాలో శిక్షణ కార్యక్రమంలో వివరించారు ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి శిక్షణ ఇచ్చారు ఓటరు జాబితా నందు ఎలాంటి తప్పులు లేకుండా సరి చేయవలసిన బాధ్యత గురించి వివరించారు ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్లు సంజీవ్, జిల్లా స్థాయి ట్రైనర్ ఎంఈఓ శ్రీనివాస రెడ్డి, మండల స్థాయి ట్రైనర్ ఆర్ డి ఓ ఆర్మూర్ వినోద్ కుమార్, నందిపేట్ తాసిల్దార్ అనిల్ కుమార్, ఎలక్షన్ సూపర్వైజర్లు మండలంలోని బూత్ స్థాయి అధికారులు పాల్గొన్నారు

# రైతు వ్యతిరేక కాంగ్రెస్ పార్టీని తరిమి కొట్టండి

- కాంగ్రెస్ బిజెపిలు మోసపూరిత పార్టీలు
- ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలే ప్రభుత్వ లక్ష్యం



**అనంతగిరి విశాలభారతి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అందిస్తున్న ఉచిత విద్యుత్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి పై కోదాడ ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ మండిపడ్డారు. టిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు గురువారం మండల కేంద్రంలోని రైతు వేదికలో రైతులతో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్ అవసరం లేదని, మూడు గంటలు కరెంటు ఇస్తే సరిపోతుందని టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు ఆ పార్టీ దిగజారుడుతానానికి నిదర్శనం అని ఎమ్మెల్యే అన్నారు.తెలంగాణ రైతుల సంక్షేమమే ధ్యేయంగా కేసీఆర్ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు.రైతుల సంక్షేమ కోసం దేశంలో ఎక్కడలేని విధంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ఆదర్శవంతంగా నిలిచారు అన్నారు.రైతులకు రైతు బీమా ఎరువుల సబ్సిడీ పంట నష్టం పరిహారం రైతులు పండించిన పంటకు మద్దతు రైతు కుటుంబాలకు భరోసా ఇచ్చిన ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అని అన్నారు.రైతు వ్యతిరేక పార్టీ కాంగ్రెస్ పార్టీని తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు.ముఖ్యమంత్రి కేసీఆర్ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అగ్రగామిగా నిలిచింది అన్నారు. సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి అందుతున్నా ఆయన వివరించారు.కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు కాంగ్రెస్ బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఎక్కడ కూడా అమలు కావడం లేదని ఆయన అన్నారు.ప్రజలను మోసం చేస్తున్న బిజెపి కాంగ్రెస్ పార్టీలకు బుద్ధి చెప్పాలని ఆయన పిలుపనిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గింజుపల్లి రమేష్,ఎంపీపీ చుందూరు వెంకటేశ్వరరావు,స్థానిక సర్పంచ్ వి.వెంకటేశ్వరావు,సర్పంచుల పోరం అధ్యక్షుడు జొన్నలగడ్డ శ్రీనివాసరావు,ఈదుల కృష్ణయ్య,సిహెచ్. విశ్వేశ్వరరావు,వి. వెంకటేశ్వరావు,ఎమ్.శ్రీనివాస్ గౌడ్,క్లస్టర్ పరిధిలోని సర్పంచులు,ఎంపీటీసీలు,గ్రామశాఖలు, నాయకులు,రైతులు పాల్గొన్నారు.



# దోస్త్ మరియు డిటెన్షన్ విధానాన్ని తీసివేయాలి

- యూనివర్సిటీ అధికారులు, పాలకమండలి సభ్యుల వర్గ విభేదాలతో విద్యార్థులకు నష్టం
- పరీక్ష ఫీజులను తగ్గించాలి
- ఎస్ఎఫ్ఐ రౌండ్ టేబుల్ సమావేశంలో పలువురు వక్తలు

**సూర్యాపేటవిశాలభారతి:** మహాత్మా గాంధీ యూనివర్సిటీ అధికారుల గ్రూప్ తగాదాలు వర్గ విభేదాలతో విద్యార్థులకు తీవ్ర నష్టం జరుగుతుందని, యూనివర్సిటీ పాలకమండలి తమ విధానాలను మార్చుకోవాలని గురువారం జిల్లా కేంద్రంలోని సాయి గౌతమి జూనియర్ కళాశాలలో జరిగిన ఎస్ఎఫ్ఐ రౌండ్ టేబుల్ సమావేశంలో పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు.

మహాత్మా గాంధీ యూనివర్సిటీ విధివిధానాలు అనే అంశంపై ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దనియాకుల శ్రీకాంత్ వర్మ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో విద్యార్థులు, కళాశాల యాజమాన్యాలు, విద్యార్థి సంఘం నాయకులు లెక్చరర్లు ,మేధావులు పాల్గొని మాట్లాడారు. యూనివర్సిటీ అధికారులు ఇష్టానుసారంగా నిర్ణయాలు చేసి వారి ఆధిపత్య ధోరణితో విద్యార్థులను కళాశాల యాజమాన్యాలను తీవ్రమైన ఇబ్బందులకు గురి చేస్తున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు. డిటెన్షన్ విధానంతో విద్యార్థులు చదువుకు దూరం అయ్యే ప్రమాదం ఉందని తక్షణమే డిటెన్షన్ విధానాన్ని తీసివేయాలని వారు కోరారు. యూనివర్సిటీ తీసుకొచ్చిన దోస్త్ తో గ్రామీణ ప్రాంత విద్యార్థులు సరైన సమయానికి ఆన్లైన్ చేసుకోలేక నష్టపోతున్నారని వెంటనే దోస్త్ విధానం రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. యూనివర్సిటీ అధికారుల పర్యవేక్షణ లోపం వల్ల పరీక్ష పత్రాల వాల్యూవేషన్ సరిగా జరగడం లేదని మెరిట్ స్టూడెంట్స్ ని కూడా ఫెయిల్ చేయడంతో విద్యార్థులు మనోవేదనకు గురవుతున్నారన్నారు. సెమిస్టర్,సప్లమెంటరీ ఫీజుల రూపంలో విద్యార్థులను పీడించడం సరైన పద్ధతి కాదన్నారు. వెంటనే పరీక్ష ఫీజులను తగ్గించాలన్నారు. అర్హత లేని అధ్యాపకులు యూనివర్సిటీలో తిష్ట వేసి, తరగతులు బోధించకుండా యూనివర్సిటీని భ్రష్టు పట్టిస్తున్నారని, పై అధికారులు కాసులకు కక్కుర్తి పడి వీరికి అండగా ఉండటం సరైనది కాదన్నారు. 31 మంది అధ్యాపకుల అక్రమ రిక్రూట్మెంట్ పై సమగ్ర విచారణ జరపాలని, వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో దశల వారి పోరాటాలను కొనసాగిస్తామని ఎస్ఎఫ్ఐ నాయకులు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కళాశాలల యాజమాన్యాలు, విద్యార్థి సంఘ నాయకులు, లెక్చరర్లు తీకుల్ల శ్రీనివాస్ రెడ్డి, జనార్ధన్ రెడ్డి,వి. శంకర్, సురేష్, వినోద్, సైదారావు, త్యాగరాజు, రాజశేఖర్,రవి, శర్మ, తండ రమేష్,గోపీనాథ్, వెంకటరమణ, మల్లేశం, సునీల్,వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**ఎమ్మెల్యే చిరుమర్తి**



**నార్కట్ పల్లి విశాలభారతి:** భారీ వర్షాల నేపథ్యంలో గత రెండు రోజులుగా వరుసగా కురుస్తున్న వర్షాలకు నకిరేకల్ నియోజకవర్గంలోని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య కోరారు. వరుసగా కురుస్తున్న వర్షాలకు ప్రజలు అవసరమైతే తప్ప బయటికి రావద్దని కోరారు. శిధిలావస్థలో ఉన్న ఇండ్లను నివసించే ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. డ్రైనేజీ కాలువలు చెరువులు వాగులు వంకల వద్దకు ప్రజలు వెళ్లకూడదని పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎక్కడైనా ఇనుప స్తంభాలు, పరికరాలు ఉంటే పిల్లలు వాటిని ముట్టుకోకూడదని చెప్పారు. అధికారులు కూడా అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు వీలైనంత సహకారాలు అందించాలని ఆదేశించారు. గత రెండు మూడు రోజులుగా ఏడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా ప్రభుత్వం పాఠశాలలకు తెలంగాణ ప్రభుత్వం రెండు రోజులు సెలవులు ప్రకటించడం జరిగింది. వర్షాలు ఇంకా రెండు మూడు రోజులు కురిసే అవకాశం ఉన్నందున పిల్లలను తల్లితండ్రులు బయటికి వెళ్లకుండా చూసుకోవాలని కోరారు.

# ఓటర్ల జాబితా తప్పులు లేకుండా రూపొందించాలి

**తహసీల్దార్ కార్తిక్**



**గరిడేపల్లివిశాలభారతి:** ఓటరు జాబితా తప్పులు లేకుండా రూపొందించాలని తాసీల్దార్ కార్తీక్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మండల బూత్ లెవెల్ మరియు సూపర్వైజర్స్ కు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకే వ్యక్తి పేరున ఒకటి కంటే ఎక్కువ ఓట్లు కలిగి ఉండటం, మరణించిన వారి పేర్లు సైతం ఓటరు జాబితాలో ఉండటం వంటివి లేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకొని పకడ్బందీగా ఓటరు జాబితా రూపొందించుకోవాలన్నారు. ఓటర్ లిస్టులో ఉండే ఫోటోలు క్లియర్ గా ఉండేటట్టు చూసుకోవాలని, గ్రామంలో నివాసం ఉండే వాళ్ళ పేర్లు మాత్రమే జాబితాలో ఉండాలని సూచించారు. అలాగే ఫామ్ 6,7,8 లాంటి వాటిపై బిఎల్ఓ లకు, సూపర్వైజర్లకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ట్రైనర్లు, డిప్యూటీ తాసిల్దారులు సుధా, లావణ్య ఐదుగురు సూపర్వైజర్లు 57 మంది బిఎల్వోలు పాల్గొన్నారు.



# సీఎం దిష్టిబొమ్మ దగ్ధం..

**నారాయణఖేడ్ విశాలభారతి:** బిజెపి తెలంగాణ స్టేట్ చీఫ్ కిషన్ రెడ్డి అరెస్ట్ నిరసిస్తూ నారాయణఖేడ్ పట్టణంలో రాజీవ్ గాంధీ చౌక్ వద్ద గురువారం సాయంత్రం సీఎం కెసిఆర్ దిష్టిబొమ్మను బిజెపి నాయకులు, కార్యకర్తలు దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం గత ఎనిమిదేళ్లుగా పేద ప్రజలకు డబుల్ బెడ్రూమ్ ఇల్లు ఇస్తామని మోసం చేస్తూనే ఉందని, ఇప్పటికైనా డబ్బులు పెట్టండి పూర్తి చేసి వెంటనే పేదలకు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు.




# డిమాండ్లు పరిష్కరించాలని డిపిఓకి వినతి

**నడిగూడెంవిశాలభారతి:** తమ డిమాండ్ల సాధన కోసం గత 15 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులు తమ డిమాండ్లను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని ప్రజా సంఘాల నాయకుల ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్మికులు డిపిఓ ఎన్ యాదయ్య కు వినతి పత్రం అందజేశారు. గురువారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో నందు ఇన్స్పెక్షన్ యాప్ లో భాగంగా హరితహారం పారిశుద్ధ్యం మల్టీపర్పస్ వర్కర్ల సమ్మె పై అధికారులతో సమీక్ష చేశారు. ఈ సందర్భంగా డిపిఓ యాదయ్యకు కలసి వినతిపత్రం అందజేశారు. ఎంపీఓ వై లింగారెడ్డి ప్రజా సంఘాల ఐక్యవేదిక మండల కన్వీనర్ బెల్లంకొండ సత్యనారాయణ, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కాసాని కిషోర్, గ్రామపంచాయతీ కార్మికుల సంఘం మండల అధ్యక్షులు చిమట నాగరాజు గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

# గుట్టు చప్పుడు కాకుండా డబుల్ బెడ్ రూం ఇండ్ల పట్టాల పంపిణీ



**మేడిపల్లివిశాలభారతి:** గత రెండు రోజులుగా మేడ్చల్ జిల్లా మేడిపల్లి మండలంలో తహసిల్దార్ ఎలాంటి ఆర్భాటాలు లేకుండానే లబ్ధిదారులకు స్వయంగా ఫోన్ చేసి డబల్ బెడ్ రూమ్ ఇళ్ల పట్టాలను అప్పగిస్తున్నారు. ఈ వ్యవహారాన్ని తహసిల్దార్ కార్యాలయంలో కొనసాగిస్తున్నారు. బుధవారం మేడిపల్లి తహసిల్దార్ మహిపాల్ రెడ్డి ఈ పట్టాలను అందజేశారు. మొత్తం 316 ఇండ్లు ఉండగా 292 మంది పత్రాలను పరిశీలించి అర్హులైన వారికి పట్టాలను అందజేశారు. ఇంత పెద్ద కార్యక్రమానికి మేయర్ కానీ, కార్పొరేటర్లు కానీ లేకపోవడంతో సర్వత్ర చర్చకు దారితీసింది. బుధవారం మంత్రి మల్లారెడ్డి బోడుప్పల్లో పర్యటించిన కూడా పట్టాల పంపిణీ రాకపోవడం ప్రజలు ప్రతిపక్ష నాయకులు ఆశ్చర్యానికి గురి అవుతున్నారు. ప్రతి పథకాన్ని ఎంతో ఆడంబరంగా నిర్వహించిన నాయకులు తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టత్మకంగా చేపట్టిన సామాన్యుని డబుల్ బెడ్ రూం ఇండ్లు పట్టాల పంపిణీ గుట్టు చప్పుడు కాకుండా సాదాసీదాగా నిర్వహించడం పై మతలబు ఏమిటో అని ప్రజలు ఆలోచిస్తున్నారు.



# డెబ్బై ఎమ్మెల్యే సీట్లు ఇచ్చిన వారికే బిసిల మద్దతు

- జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు రాంబాబు గౌడ్

**గరిడేపల్లివిశాలభారతి:** తెలంగాణ రాష్ట్రంలో రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీసీలకు డెబ్బై ఎమ్మెల్యే సీట్లు కేటాయించిన పార్టీకే బీసీల మద్దతు ఉంటుందని జాతీయ బీసీ సంక్షేమ సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు రాంబాబు గౌడ్ అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు డెబ్బై చొప్పున ఎమ్మెల్యే సీట్లు కేటాయించాలని అన్నారు.ఏండ్ల తరబడి బీసీలు వివిధ పార్టీ లలో ఓట్లు వేసే యంత్రాలూ గాను, జెండాలు మోసే కూలీలు గానే మిగిలి పోయారని అన్నారు. బీసీల ఓట్లతో గెలిచి వారు బీసీలను అన్ని రంగాలలో వెనుకబాటుతనానికి గురిచేసి , వారు మాత్రం కొట్లాను కోట్ల సంపాదనతో కుబేరులు అయ్యారని విమర్శించారు. అన్ని రాజకీయ పార్టీలు బీసీ ని ముఖ్యమంత్రిగా ప్రకటించి దోష నివారణ చేసుకోవాలి అని హితవు పలికారు.లేనిచో బీసీల అగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు బుర్రి శేఖర్, రామకృష్ణ, శ్రీకాంత్. హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**మునగాల ఎంపీపీ యలక బిందు నరేందర్ రెడ్డి**



**మునగాలవిశాలభారతి:** రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తుండటంతో మండలంలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎంపీపీ యలక బిందు నరేందర్ రెడ్డి సూచించారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున తాగునీరు కలుషితం కాకుండా తగు చర్యలు తీసుకోవాలి. అధికారులను గ్రామాలలో ప్రజలకు అందుబాటులో ఉండాలి అని తెలిపారు. ప్రజలు విద్యుత్ స్తంభాలను తాకవద్దని ఇంటి పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.

# చిన్నారికి బాసటగా నిలిచిన మంత్రి వేముల




**బాల్కొండవిశాలభారతి:** బాల్కొండ నియోజకవర్గం భీమ్‌గల్ మున్సిపల్ కేంద్రం ఎస్.సి వాడ కు చెందిన చిన్నారి సంnజన కిడ్నీ సంబంధిత అనారోగ్యంతో బాధపడుతున్నది.స్థానిక ప్రజాప్రతినిధులు మంత్రి దృష్టికి తీసుకురాగా హైదరాబాద్ లోని నిమ్స్ హాస్పిటల్ లో మెరుగైన వైద్య చికిత్స కొరకు 3 లక్షల రూపాయల ఎల్వోసి మంజూరు చేయించి,ఎల్ఓసి కాపీని కుటుంబ సభ్యులకు మంత్రి గురువారం హైదరాబాద్ లో అందజేశారు. చిన్నారికి హాస్పిటల్ లో మెరుగైన వైద్యం అందేలా చూడాలని మంత్రి హాస్పిటల్ వారిని, చిన్నారికి అందుతున్న చికిత్స గురించి నిమ్స్ హాస్పిటల్ వారితో సమన్వయం చేసుకోవాలని తన కార్యాలయ సిబ్బందిని అదేశించారు. నిరుపేదలమైన మాకు మెరుగైన వైద్య చికిత్స కొరకు 3లక్షల రూపాయల ఎల్ఓసి మంత్రి మంజూరు చేశారని, ప్రశాంత్ రెడ్డి మేలు మర్చి పోలేమని,జీవితాంతం ఆయనకు రుణపడి ఉంటామని బాధిత చిన్నారి సంజన తండ్రి రాములు మంత్రికి కృతజ్ఞతలు తెలియజేసారు.



# డబల్ బెడ్ రూమ్ ఇండ్లపై బీజేపీ పోరుబాట

**గరిడేపల్లివిశాలభారతి:** కేంద్ర మంత్రివర్యులు, బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి ఇబ్రహీంపట్నం నియోజకవర్గం బాటసింగారం గ్రామంలో అసంపూర్తిగా ఉన్న రెండు పడకల గదులు ఇండ్లను పరిశీలించడానికి వెళ్తున్న సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా బీజేపీ నాయకులను ముందస్తు అరెస్టులు చేస్తున్న నేపథ్యంలో సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం పరిధిలోని బీజేపీ నాయకులను మండల పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు.అరెస్ట్ అయిన వారిలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు పోకల వెంకటేశ్వర్లు, బిజెపి జిల్లా ఓబీసీ ఉపాధ్యక్షులు మేకల వెంకటేశ్వర్లు ,బిజెపి సీనియర్ నాయకులు రామనేని కృష్ణయ్య, పోలిశెట్టి అంజయ్య, చిత్తలూరు సోమయ్య, సుందరి రమేష్, బొమ్మ బాలకృష్ణ, బెల్లంకొండ ఉపేందర్, సముద్రాల శ్రీరాములు తదితరులు అన్నారు.

# తప్పిన పెను ప్రమాదం



**భద్రాచలంవిశాలభారతి:** భద్రాచలంలో గురువారం సరోజినీ హాస్పిటల్ దగ్గర ట్రాక్టర్ పెను ప్రమాదం తప్పింది. వివరాల్లోకి వెళితే హెవీ జామాయిల్ కర్రల లోడుతో వస్తున్న ట్రాక్టర్ అధిక బరువు వల్ల లింకు తెగిపోయి ఇంజన్ పైకి లేచింది ఆ శబ్దానికిపైకి లేసిన ఇంజన్ చూసి చుట్టుపక్కల ప్రజలు భయంతో పరుగు తీశారు. ఈ ప్రమాదంలో ఎటువంటి ప్రాణ నష్టం సంభవించ లేదని ప్రత్యక్షంగా చూసిన ప్రజలు వివరించారు. హెవీ కర్రల లోడు వెయ్యటం వల్లనే ఇలా జరిగిందని ప్రమాదం తప్పింది కాబట్టి ఎవరికి నష్టం జరగలేదని ఇటువంటి హెవీ లోడ్ కర్రల ట్రాక్టర్లను అనుమతి ఇవ్వకూడదని స్థానిక ప్రజలు కోరారు.



# ఇన్సూరెన్స్ బీమా బిల్లు అందజేసిన వరంగల్ పోస్టల్ సూపరిండెంట్

**జఫర్‌గఢ్ విశాలభారతి:** జనగామ జిల్లా జఫర్‌గఢ్ మండలంలోని వడ్డేగూడెం గ్రామానికి చెందిన బేలిదే హరిశంకర్ ఇటీవల ప్రమాదవశాత్తు వాహనం నుండి జరిపాడి 2రోజులు హాస్పిటల్ లో చికిత్స తీసుకున్నాడు.అతను ఇటీవల పోస్ట్ ఆఫీస్ లో 399 రూపాయలతో టాటా ఏఐజి ఇన్సూరెన్స్ చేసుకోవడం జరిగింది. ఇట్టి విషయాన్నీ పోస్ట్ ఆఫీస్ లో తెలుపగ వారు పరిశీలించి మెడికల్ బిల్లు రూ.32.647 ను గురువారం వరంగల్ పోస్టల్ సూపరిండెంట్ నర్సింహా స్వామి చేతుల మీదుగా అందజేశారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ పోస్ట్ ఆఫీస్ లో రూ.399 చెల్లించి పది లక్షల ఇన్సూరెన్స్ బీమాను ఆప్లై చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో జఫర్గడ్ పోస్ట్ మాస్టార్ విజయ్, ఏబిపిఎం అంకుస్, సిబ్బంది సాయి, రోహిత్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



# వన్యప్రాణాలకు రక్షణ కరువు

**గ్రానైట్ క్వారీలలో నిత్యం చప్పలతో భయపడుతున్న జంతువులు**

**పాలేరు విశాలభారతి:** వ్యవసాయ బావిలో పడి కొట్టుమిట్టాడుతున్న జింకను గ్రామస్తుల సహాయంతో అటవీశాఖ అధికారులు కాపాడారు. ఖమ్మం జిల్లా, తిరుమలాయపాలెం మండలం, పిండిప్రోలు రెవెన్యూ పరిధిలో ఎక్కువగా క్వారీలు ఉన్న ఏరియా అటవీ ప్రాంతంగా ఉంటుంది. నిత్యం భరాలు, బాంబు చప్పుడుతో గ్రామాల్లోని ప్రజల తో పాటు అడవిలో బ్రతకాల్సిన వణ్య ప్రాణాలు కూడా భయభ్రాంతులకు గురి అయ్యి ఇలా గ్రామాల్లోకి వస్తున్నాయి. ఏమాత్రం కనికరించని కొంతమంది వేటగాళ్ల కంట్లో పడితే ఇక అంతే సంగతి. అయితే శివాలయం ఎదురుగా ఉన్న వ్యవసాయ బావిలో పడి ఉన్న జింకను గ్రామస్తులు గుర్తించి స్థానిక పోలీసుల ద్వారా అటవీశాఖ అధికారులకు తెలియజేశారు. అక్కడికి చేరుకున్న అధికారులు గ్రామస్తుల సహాయంతో జింకను బయటికి తీశారు.అయితే స్థానిక గ్రామ ప్రజలు ఇక్కడ ఉన్న అటవీ సంపదతో పాటు వణ్యప్రాణాలను కాపాడాలని అటవీ శాఖ అధికారులను కోరుకుంటున్నారు.



# వ్యవసాయ కూలీలకు లంచ్ బ్యాగ్ బహుకరణ

**కన్మంత రెడ్డి శశిధర్ రెడ్డి, ఎర్నేని బాబు**

**కోదాడవిశాలభారతి:** రైతులు రైతు కూలీల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత కేసిఆర్ ప్రభుత్వాన్ని దేనిని రాబోయే రోజుల్లో మూడోసారి అధికారంలోకి రావడానికి సిద్ధంగా ఉన్నామని భారత రాష్ట్ర సమితి కోదాడ నియోజకవర్గ మాజీ ఇంచార్జ్ కన్మంత రెడ్డి శశిధర్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి ఎర్నేని వెంకటరత్నం బాబు అన్నారు. గురువారం స్థానిక బస్టాండ్ సెంటర్ నందు రైతు కూలీల అడ్డాలో 500 మందికి రైతు కూలీలకు లంచ్ బ్యాగులు ఉచితంగా బహుకరించారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశంలోనే మొట్టమొదటిసారిగా 24 గంటల రైతులకు ఉచిత కరెంటు ఇచ్చిన ప్రభుత్వం కేసీఆర్ కెసిఆర్ ప్రభుత్వం ఒక్కటేనని, రైతుల పట్ల రైతు కూలీల పట్ల అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసిన ఘనత కేసిఆర్ ప్రభుత్వాన్ని స్పష్టం చేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా రైతు కూలీలందరికీ లంచ్ బ్యాగు, క్యారేజ్ బాక్స్ వాటర్ బాటిల్ ను ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిలుకూరు బీ ఆర్ ఎస్ నాయకులు బొలిశెట్టి శిరీష నాగేంద్రబాబు, కౌన్సిలర్లు గుండపనేని పద్మ నాగేశ్వరరావు, తిపిరిశెట్టి సుశీల రాజు, జిల్లా రైతు సమన్వయ సభ్యులు రాయపూడి వెంకటనారాయణ, కంచుకొమ్మల శంకర్, ఎస్కే మీరా, కుక్కడపు నాగరాజు, మైనార్టీ నాయకులు హసన్ అలీ, బూరె కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు.

# కిడ్నీ ఫెయిల్ అయి భార్యాభర్తలు మృతి

**అనాధలైన అన్నదమ్ములు**



**నర్సింహులపేటవిశాలభారతి:** కిడ్నీలు ఫెయిల్ అయి గతంలో భార్య మృతి చెందగా ఏడాదికి అదే సమస్యతో భర్త మృతి చెందాడు. దీంతో ఇద్దరు కొడుకులు అనాధలైనరు. ఈ సంఘటన మహబూబాబాద్ జిల్లాలోని నర్సింహులపేట మండలం నర్సింహపురంబంజార జీపీలోని లాలితండాలో జరిగింది.తండాకు చెందిన గుగులోత్ లకుపతి ,మంజుల భార్యాభర్తలు 18 ఏండ్ల క్రితం వీరికి వివాహం కాగా ఇద్దరు కొడుకులు హరిప్రసాద్, జీవన్ ఉన్నారు.సంవత్సరం క్రితం మంజులకు రెండు కిడ్నీలు పాడైపోవడంతో మృతి చెందింది. దీంతో తనకున్న కొద్దిపాటి వ్యవసాయ భూమిలో వ్యవసాయం చేసుకుంటూ ఇద్దరి పిల్లలను చదివిస్తూ వారి బాగోగులను తండ్రి చూసుకుంటున్నాడు. ఐతే భార్యకు ఎలాగైతే రెండు కిడ్నీలు ఫెయిల్ అయినయో భర్తకు కూడా రెండు కిడ్నీలు ఫెయిల్ అయి గురువారం మృతి చెందాడు.దీంతో ఇద్దరు పిల్లలు అనాధలైనరు.పెద్ద కుమారుడు ఇంటర్ చదువుతుండగా, చిన్న కుమారుడు తొమ్మిదవ తరగతి చదువుతున్నాడు. తల్లిదండ్రులు ఇద్దరు మృతి చెందడంతో అన్నదమ్ములు దిక్కుతోచని స్థితిలో పడ్డారు.



# SNDP పనుల్లో జాప్యం ఎందుకు?

- కమిషనర్ వంశీకృష్ణకు వినతి
- పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి.

**మేడిపల్లివిశాలభారతి:** 2021 సవత్సరంలో వచ్చిన బారివర్షాలకు రెండు మున్సిపాలిటీలు పీర్జదిగుడ,బోడుప్పల్ లోని చాలా కాలనీలు ఆ వర్షాలకు ఇళ్ళు మొత్తం మునిగిపోయి ప్రజలు నిర్వసాలు కోల్పోయి రోడ్డున పడ్డారు.మున్సిపల్ శాఖ మంత్రి కే.టి.ఆర్ వచ్చి పరిస్థితులను వీక్షించి.. 110 కోట్లు కేటాయించిన. సంగతి అందరికీ తెలుసు..కానీ ఇప్పటి వరకు కొన్ని కాలనీలల్లో పనులు ప్రారంభానికి నోచుకోలేదు.. కొన్ని స్థలాల్లో ప్రారంభించి వదిలి వేశారు..కాబట్టి ఈ నిర్లక్ష్యం కారణంగా ఎడతెరప లేకుండా ఈ రెండు రోజులు కురుస్తున్న వర్షానికి మున్సిపల్ ప్రజలు నానా అవస్థలకు గురవుతున్నారు. అధికారులు వెంటనే స్పందించి ఇట్టి విషయంపై త్వరగా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. పాలకవర్గం నిమ్మకు నీరుఎత్తనట్లు ఇలాగే చూస్తూ ఊరుకుంటే రాబోయే రోజులలో కాంగ్రెస్ పార్టీ తరపు నుండి పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.

# 47 బిలియన్ కోట్ల పెట్టుబడులు

- 30 లక్షల ఉద్యోగాలు.
- రాష్ట్రం ఏర్పడిన తర్వాత పరిశ్రమల రంగంలో దూసుకెళ్తున్నాం.
- దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో తెలంగాణ.
- ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత.
- ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ గా బిక్షపతి ప్రమాణ స్వీకారం.



**నిజామాబాద్ బ్యూరో విశాల భారతి:** తెలంగాణ ప్రభుత్వం అవలంబిస్తున్న పారదర్శక విధానాల వల్ల గత తొమ్మిదేళ్ల కాలంలో రాష్ట్రానికి 47 బిలియన్ కోట్ల పెట్టుబడులు వచ్చాయని, దానితో 30 లక్షల మంది యువతకు ఉద్యోగాలు లభించాయని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన మఠం బిక్షపతి ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో కవిత పాల్గొన్నారు. కార్పొరేషన్ చైర్మన్ గా నియమితుడైన బిక్షపతికి అభినందనలు తెలియజేశారు.
ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ...కష్టపడి పనిచేస్తే ఫలితాలు ఎలా ఉంటాయనడానికి బిక్షపతి నిదర్శనమని తెలిపారు. గ్రామ స్థాయిలో కార్యకర్తగా పనిచేసిన బిక్షపతిని గుర్తించి సీఎం కేసీఆర్ రాష్ట్ర స్థాయి కార్పొరేషన్ పదవి ఇవ్వడం సామాన్యమైన విషయం కాదని స్పష్టం చేశారు. వచ్చే ఎన్నికల్లో ఆంథోల్ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ ను పెద్ద మెజారిటీతో గెలిపించడానికి బిక్షపతి చేయుత, పదవి ఉపయోగపడుతుందని తాను విశ్వసిస్తున్నానని చెప్పారు.
రాష్ట్రం ఏర్పడిన తర్వాత పరిశ్రమల రంగంలో దూసుకెళ్తున్నామని, దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో ఉన్నామని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేసుకుంటున్నా కూడా ప్రైవేటు రంగంలో లక్షలాది ఉద్యోగాల కల్పన చేస్తున్నామని వివరించారు. పరిశ్రమల శాఖ పారదర్శకమైన విధానం వల్ల దేశం ఎక్కడా లేని విధంగా గత 9 ఏళ్లలో 47 బిలియన్ కోట్ల పెట్టుబడులు తెలంగాణకు వచ్చాయని, దాని వల్ల 47 బిలియన్ కోట్ల పెట్టుబడులు,30 లక్షల మందికి యువతకు ఉద్యోగాలు వచ్చాయని పేర్కొన్నారు. కాబట్టి పరిశ్రమల శాఖలోని ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ ముఖ్యమైనదని స్పష్టం చేశారు. ఉత్పత్తులను ఎగుమతులు చేసుకోడానికి పారిశ్రామికవేత్తలకు ఈ కార్పొరేషన్ వెన్నుదన్నుగా పని చేస్తుందని అన్నారు. కరోనా కన్నా ముందు రూ. 30 కోట్ల ఆదాయం ఉన్న కార్పొరేషన్ ప్రస్తుతం రూ. 130 కోట్ల లాభాల్లో ఉందని, ఈ మొత్తం రూ. 1500 కోట్లకు చేరుకుంటుందన్న నమ్మకం తనకు ఉందని చెప్పారు. తెలంగాణ ప్రజలు బాగుండాలనే సిద్ధాంతంతో పనిచేసే విధానం తమదని, ఈ కార్పొరేషన్ ను మరింత ఉన్నత స్థానానికి తీసుకెళ్లాలని బిక్షపతికి కవిత సూచించారు.



## మంత్రి కేటీఆర్ ని కలిసిన ఎమ్మెల్యే చిరుమర్తి

**నకిరేకల్విశాలభారతి:** నకిరేకల్ నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ ను ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య కోరారు. ప్రగతి భవన్ లో మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి నియోజకవర్గంలోని చిట్యాల నకిరేకల్ మున్సిపాలిటీలో పలు అభివృద్ధి పనులకి నిధులు మంజూరు చేయాలని కోరారు. నిధుల మంజూరుకు మంత్రి హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు.



# ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వాన

- లోతట్టు ప్రాంతలు జలమయం.
- భారీ వర్షంపై అధికారుల పర్యవేక్షణ.

**నిజామాబాద్ బ్యూరోవిశాల భారతి:** బంగాళాకతంలో ఏర్పాడ అల్పపిడాన ద్రోని కారణంగా జిల్లాలో భారీ వర్షం గత రెండు రోజులుగా కురుతుంది. దీనితో లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. ఈ నేపథ్యంలో జిల్లా అధికార యంత్రాంగం మొత్తం అప్రమత్తం అయ్యింది. వచ్చే రెండు,మూడు రోజుల భారీ వర్షలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించడంతో వాగు, చెరువులు,కుంటల ప్రజలు ఎవరు వెళ్లరా వద్దని పోలీసు యంత్రాంగం పట్టణ ప్రాంత గ్రామీణ ప్రజలను అప్రమత్తం చేసింది. దీంతో గురువారం, శుక్రవారం రెండు రోజులు పాఠశాలకు సెలవును ప్రకటించారు. రాష్ట్రంలో ఇప్పటికే పలు జిల్లాల్లో ఆరెంజ్ ఎలర్ట్ జారీ చేశారు. నిజామాబాద్ జిల్లాలో గత రెండు రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఆగకుండా ఏకతాటిగా దంచి కొడుతున్న వాన ప్రజలు ఇండ్లలో నుండి బయటకు రావడం లేదు. ఇంకో రెండు మూడు రోజులు వర్షాలు ఇలానే వర్ష లుకురుస్తాయని చెప్పిన వాతావరణ శాఖ కారణంగా జిల్లా యంత్రాంగం ఒకసారి అప్రమత్త మయింది. జిల్లా మేయర్ నీతూ కుమారి అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు రెవెన్యూ డివిజనల్ అధికారులకు తహసిల్దార్ కు వచ్చే రెండు రోజులు అలర్ట్ గా ఉండమని తెలిపారు నిజామాబాద్ జిల్లాలో అన్ని చెరువులో నిండుకుండల్లా అలుగు పారుతున్నాయి. లోతట్టు ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలను వెంటనే సురక్షిత ప్రాంతాలకు రెస్క్యూ టీం తరలిస్తుంది. జిల్లాలో ఎస్సారెస్పీ ప్రాజెక్టు రెండు రోజులు ఇలానే వర్షం కురిస్తే నిండుకుండలా మారుతుంది. నిజాంసాగర్ కు వరద పోటెత్తుతుంది. జిల్లాలో ప్రస్తుతం భారీ వర్షలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని అధికారులు తెలుపుతున్నారు.

# వర్షా ల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలి

- వరద ముంపు ప్రాంతాలను ముందుగానే గుర్తించి అప్రమత్తంగా ఉండాలి
- శిధిలావస్థలో ఉన్న పాఠశాలలు, గృహాలను -అధికారులు గుర్తించి జాగ్రత్తలు తీసుకోవాలి
- కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు
- జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు




**సూర్యాపేటవిశాలభారతి:** జిల్లాలో మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల వల్ల ప్రజలకు ఎలాంటి నష్టం జరగకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు తెలిపారు. గురువారం అధికారులతో ఈ కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ పాటిల్ హేమంత్ కేశవ్, ఎస్పీ రాజేంద్రప్రసాద్ తో కలిసి సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎగువ నుండి మూసీ ప్రాజెక్టు కు భారీగా వరద వస్తున్న నేపథ్యంలో గడిపల్లి, నేరేడుచర్ల, సూర్యాపేట మండలాల అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కృష్ణ నది పరివాహక ప్రాంతాల్లో అధికారులు ముందస్తు చర్యలు చేపట్టి సిద్ధంగా ఉండాలన్నారు. వచ్చే 5రోజులలో జిల్లాలో భారీ వర్షాలు పడే వీలున్నందున రెవెన్యూ, పోలీస్, ఇరిగేషన్, ఎంపీడీవో,ఎంపీవోలు ,అధికారులందరూ ప్రజలకు అందుబాటులో ఉండాలని వర్షాల కారణంగా ముందుగానే వరద ముంపు ప్రాంతాలను గుర్తించి అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ తెలిపారు. భారీ వర్షాలు ఉన్నందున గ్రామాలలో, మున్సిపాలిటీలలో శిధిలావస్థలో ప్రమాదకరంగా ఉన్న గృహాలను గుర్తించి అందులో ఉండే ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. పంచాయతీ అధికారులు, ఎంపీడివోలు, మున్సిపల్ కమిషనర్లు క్షేత్రస్థాయిలో పరిశీలించి ఎలాంటి ప్రమాదం జరగకుండా తక్షణ చర్యలు చేపట్టాలన్నారు. నీటి ప్రవాహాలు రోడ్లు, నాలాల పైనుండి ప్రవహించే ప్రాంతాలలో రెడ్ ఫ్లాగులు సూచిక బోర్డులు పెట్టాలన్నారు. నీటిపారుదల అధికారులు చెరువుల సామర్థ్యాన్ని ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పరిశీలించాలని ముందస్తు చర్యలు చేపట్టి ప్రమాదాలు జరగకుండా తక్షణ చర్యలు చేపట్టాలన్నారు. తహసిల్దార్లు తమ పరిధిలోని పాఠశాలలను పరిశీలించాలని ప్రమాదకరంగా ఉన్న పాఠశాల ను గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు.
కలెక్టరేట్లో 24/7 కంట్రోల్ రూమ్ ఏర్పాటు
భారీ వర్షాల వల్ల ప్రజలకు ఇబ్బంది కలగకుండా తక్షణ సహాయం కోసం 24/7 కాల్ సెంటర్ ను కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజలకు అత్యవసర సహాయం కోసం 6281492368 కు సంప్రదించి సహాయం పొందాలన్నారు .భారీ వర్షాల కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎలాంటి నష్టం జరగకుండా జిల్లా యంత్రాంగ పరిరక్షణ జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఏమైనా సమస్యలు తలెత్తితే తక్షణ సహాయానికి కాల్ సెంటర్ నెంబర్కు ఎప్పుడైనా సంప్రదించవచ్చని కలెక్టర్ తెలియజేశారు.
ఈ వెబెక్స్ కాన్ఫరెన్స్లో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ వెంకరెడ్డి, జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, తహసిల్దారులు, ఎంపీడీవోలు, ఎంపీ ఓలు ,ఇరిగేషన్, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఎన్జీ కళాశాలలో కబడ్డీ గ్రౌండ్ పునర్నిర్మాణం

- క్లబ్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి బొమ్మపాల గిరిబాబు

**నల్గొండవిశాలభారతి:** నల్గొండ పట్టణంలోని ఎన్జీ కాలేజ్ మైదానంలో గత 10 సంవత్సరాల క్రితం ఛత్రపతి శివాజీ కబడ్డీ స్పోర్ట్స్ ఆధ్వర్యంలో కబడ్డీ గ్రౌండ్ ను ఏర్పాటు చేయడం జరిగిందని చత్రపతి శివాజీ స్పోర్ట్స్ క్లబ్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి బొమ్మపాల గిరిబాబు తెలిపారు.ఈ సందర్భంగా గిరిబాబు మాట్లాడుతూ జిల్లాలోని ఎంతోమంది SC ,ST,BC ప్రభుత్వ హాస్టల్లోని సామాజికంగా,ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులు ఇంటర్మీడియట్, డిగ్రీ విద్యార్థులు జాతీయస్థాయి స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా అకాడమీలో స్థానం సంపాదించి నల్గొండ జిల్లా నుంచి రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహించారన్నారు.
ఆ క్రమంలో పాఠశాల స్థాయి దశనుండే క్రీడల వైపు మళ్ళించడానికి మంచి కబడ్డీ గ్రౌండ్ ను అందుబాటులోకి తీసుకురావాలనే సంకల్పంతో గురువారం గ్రౌండ్ పునర్నిర్మాణం చేయడానికి సంకల్పించి 6 ట్రాక్టర్ల ఎర్రమట్టి, 50 బస్తాల రంపపు పొట్టుతో పునర్ ఏర్పాటు కార్యక్రమాన్ని చేపట్టామన్నారు.ఈ కార్యక్రమంలో చత్రపతి శివాజీ కబడ్డీ స్పోర్ట్స్ క్లబ్ కబడ్డీ క్లబ్ అధ్యక్షులు మందడి నర్సిరెడ్డి, సెరికల్చర్ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ముత్యాలు, సీనియర్ క్రీడాకారులు మద్ది కర్ణాకర్, మొగిలి నగేష్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.



# మోకాళ్ళపై నిల్చొని నిరసన తెలిపిన కార్మికులు

**దేవరుప్పులవిశాలభారతి:** మండలకేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో గ్రామపంచాయతీ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నిరవధిక సమ్మె 15వ రోజు జోరు వానలో కూడా లెక్కచేయకుండా యధావిధిగా కార్మికులు సమ్మె ప్రాంగణానికి వచ్చి మోకాళ్ళ మీద నిల్చుని నిరసన తెలపడం జరిగింది.ఇకనైనా ప్రభుత్వం స్పందించి మా డిమాండ్లను నెరవేర్చలని ఈ విధంగా నిరసన తెలుపడం జరిగింది.నిరసన తెలియజేసి గ్రామపంచాయతీ ఉద్యోగులు కారోబార్లు పంప్ ఆపరేటర్ ఎలక్ట్రిషన్ సఫాయి సిబ్బంది ఈ సమ్మెలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండల అధ్యక్షులు బస్వ రామచందర్, జిల్లా అధ్యక్షులు బత్తిని వెంకన్న, మండల ప్రధాన కార్యదర్శి,సంఘీ కరుణాకర్ , గ్రామపంచాయతీ సమస్యలపై నేడు రాష్ట్ర వ్యాప్తంగా సమ్మెలో భాగంగా మాట్లాడుతూ మల్టీ పర్పస్ జీవోను నెంబర్ 51ను పూర్తిగా ఎత్తివేయాలని.. వీరి వేతనాలు పెంపుపై ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని.. ఈ సమ్మెలో భాగంగా మా యొక్క గ్రామపంచాయతీ ఉద్యోగుల కార్మికుల సమస్య పూర్తిగా పరిష్కరించే వరకు పోరాడుతూనే ఉంటామని అన్నారు.ఈ సభలో గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులు పాల్గొన్నారు.



# నిజాయితీని చాటుకున్న సీతారాంపురం కారోబార్

**దేవరుప్పులవిశాలభారతి:** మండలం,సీతారాంపురం గ్రామానికి చెందిన బస్వ రాంచందర్ తండ్రి అబ్బయ్య,వృత్తి కారోబార్ తనకు కడవెండి రెవిన్యూ గ్రామా శివారులో భూమి సర్వే నం 839/E/2 ఎ. ०.37 గు.లకు పట్టాదారు పాసు పుస్తకం జారి చేశారని..కానీ వాస్తవానికి కడవెండి గ్రామములో తనకు అట్టి సర్వే నంబర్ లో ఎలాంటి భూమి లేదని. కావున నాకు జారీచేయబడిన పట్టాదారు పాసు పుస్తకం రద్దు చేయగలరని వినతి పత్రాన్ని తహసిల్దార్ ఎడ్ల రవీందర్ రెడ్డి అందజేశారు.స్వచ్ఛందంగా పట్టాదారు పాసు పుస్తకం తొలగించుటకు అతని కుటుంబ సభ్యులు ముఖ్యంగా కుమారుడు,కుమార్తె స్వచ్ఛందంగా పట్టాదారు పాసు పుస్తకం రద్దు చేయుటకు గాను ఎంతగానో ప్రోత్సహించారు.అందుకు తహసిల్దార్ తో సహా పలువురు అభినందిచారు.భూమి లేని పట్టాదారు పాసు పుస్తకం ఎవరికైనా కలిగి ఉంటే స్వయంగా ముందుకు రావాలని తహశీల్దార్ కోరారు.



# సమాన పనికి సమాన వేతనం చెల్లించాలి

- సమ్మెకు మున్సిపల్ కార్మికుల మద్దతు
- ఎండి సలీమ్

**నల్గొండ విశాలభారతి:** సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు, తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ నలగొండ పట్టణ అధ్యక్షులు ఎండి సలీం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .ఈ సందర్భంగా గురువారం గ్రామపంచాయతీ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో నల్గొండ ఎంపీడీవో కార్యాలయం ముందు జరుగుతున్న నిరవధిక సమ్మెకు 15వ రోజు కొనసాగింది. మున్సిపల్ కార్మికులతో కలిసి సమ్మె శిబిరానికి వచ్చి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా సలీం మాట్లాడుతూ మున్సిపాలిటీలు గ్రామపంచాయతీలలో ఒకే రకమైన పనులు నిర్వహిస్తున్నప్పటికీ వేతనాలలో ఇంత వ్యత్యాసం ఉండడం సరికాదని వెంటనే మున్సిపల్ కార్మికుల మాదిరిగా కేటగిరీల వారీగా 16,500, 19000,22000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యేలకు మంత్రులకు వేతనాలు పెంచుకోవడంలో ఉన్న శ్రద్ధ నిత్యం గ్రామాలలో పారిశుద్ధ్య పనులు నిర్వహిస్తున్న గ్రామపంచాయతీ కార్మికుల పట్ల లేకపోవడం సిగ్గుచేటు అని అన్నారు. ఇతర రాష్ట్రాలలో కన్నా మన రాష్ట్రంలో వేతనాలు ఎక్కువ ఉన్నాయని చెప్పడం సరికాదని అన్నారు. తక్షణం కార్మిక సంఘాలతో జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేసి సమస్యలను చర్చించి కనీస వేతనాలు జీవో 60 ప్రకారం అమలు చేయాలని, మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని ,అర్హత కలిగిన కారోబార్ బిల్ కలెక్టర్లను జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ సమ్మె శిబిరంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య జిల్లా కమిటీ సభ్యులు అద్దంకి నరసింహ, మండల కన్వీనర్ పోలే సత్యనారాయణ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ మహిళా కన్వీనర్ పెరిక అంజమ్మ వర్కింగ్ ప్రెసిడెంట్ పేర్ల సంజీవ, జిల్లా ప్రచార కార్యదర్శి ఇరిగి ఎల్లేష్, వడ్డేపల్లి యాదయ్య, దున్న అనిల్ కుమార్, పోలే నాగమణి, చింత నాగయ్య, చింతకింది భద్రయ్య, రాములు, ఆకారపు చిన్న, పోలే సుధాకర్ కాసర్ల భాస్కర్, మామిడి నరసింహ, స్వామి, ఉప్పునూతల శ్రీశైలం, సాయి, సమీనా, వాని, భీమనపల్లి మల్లయ్య, సింగపంగా లింగమ్మ"పెరిక కళావతి, సైదమ్మ పాల్గొన్నారు.

# 2015 జీవో ప్రకారం ఇండ్లను క్రమబద్ధీకరించాలి

**బొల్లారం మున్సిపాలిటీవిశాల భారతి:** 2015లో ప్రభుత్వం విడుదల చేసిన 59 జీవో ప్రకారం ఇండ్లను క్రమబద్ధీకరించాలని బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని స్థానికులు కోరుతున్నారు. 2015వ సంవత్సరంలో ఇండ్లు క్రమబద్ధీకరణ కొరకు అప్పట్లో సుమారు 1936 మంది వరకు దరఖాస్తు చేసుకున్నారు. అందులో సుమారు 70 శాతం వరకు క్రమబద్ధీకరించి మిగతా వాటి విషయం అధికారులు పక్కన పెట్టారు. ఈ విషయంలో అనేక సార్లు రెవెన్యూ కార్యాలయం చుట్టూ తిరిగినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. దరఖాస్తు చేసుకోవడానికి మరొకసారి అవకాశం ఇచ్చి మీ సేవలో వెయ్యి రూపాయలు చెల్లించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. గతంలో 2014లో సమయం ముగుస్తుందని చెప్పి 2020 వరకు ఉన్న టాక్స్ రసీదులు ఆధారంగా దరఖాస్తు చేసుకోమని ఆదేశాలు ప్రభుత్వం ఇవ్వడం జరిగింది. మళ్ళీ దరఖాస్తు చేసుకున్నప్పటికి వాటిని పక్కన పెట్టి 2023 మే నెలతో ముగిసినప్పటికీ మరొక్కసారి అవకాశం ఇచ్చి నెల రోజులు గడువు ఇచ్చి దరఖాస్తు చేసుకోమంటే లబ్ధిదారులు హుటాహుటిన మీ సేవలో దరఖాస్తులు చేసుకున్నారు. ప్రతి ఒక్కరూ కె.వి.ఆర్, వై ఎస్ఆర్ కాలనీలు వికర్ సెక్షన్ కి చెందినవని గజం 375 నిర్ణయించిన ధర కాబట్టి కట్టుకోవచ్చని ధైర్యంతో ఎక్కువ శాతం 59 రిజిస్ట్రేషన్ కొరకు దరఖాస్తు చేసుకున్నారు, ఇప్పుడు రెవిన్యూ అధికారులు


ప్రభుత్వం నిర్ణయించిన ధర సుమారు 6200 పైచిలుకు రుసుము గజానికి చెల్లించాలని స్థానిక ప్రజలపై తీవ్ర ఒత్తిడి చేస్తున్నారని భయాందోళనకు గురవుతున్నారు. డిమాండ్ నోటీసు జారీ చేసి గడువు ముగిసిన సమయానికి కాల్ చేసి కట్టని పక్షంలో జెసిబితో కూలగొడతామని లేదా జప్తు చేస్తామని అధికారులు హెచ్చరిస్తున్నట్టు స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికిప్పుడు చెల్లించాలని ఒత్తిడితెస్తే ఎలా చెల్లించాలని ఈ విషయమై అధికారులు స్థానిక మరియు నియోజకవర్గస్థాయి నేతలు పరిశీలించి న్యాయం చేయాలని కోరుతున్నారు.

# దొంగతనం కేసులో నిందితుడి అరెస్ట్

**నూతనకల్విశాలభారతి:**నూతనకల్, తుంగతుర్తి మండలల్లో రాత్రి సమయాలలో తిరుగుతూ తాళాలు వేసి ఉన్న దేవాలయాలను లక్ష్యంగా చేసుకొని దొంగతనం చేస్తున్న గుంటూరు జిల్లా పిడుగురాళ్ల మండలం బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన కొమరగిరి యాకూబ్ (వయస్సు24) మండల పరిధిలోని ఎర్రబాడు ఎక్స్ రోడ్డు వద్ద పోలీసులు అరెస్టు చేశారు .వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసులను చూసి తడబడుతూ అనుమానస్పదంగా కనిపించగా పోలీసులు యాకూబ్ ని ప్రశ్నించగా పారిపోవుటకు ప్రయత్నించడంతో పట్టుకొని విచారించగా మండల పరిధిలోని వెంకేపల్లి గ్రామంలోని సీతారామాంజనేయ స్వామి దేవాలయం , గుడి తండా ,దొనబండ తండా లోని దేవాలయాలలో దొంగతనం చేసినట్లుగా ఒప్పుకునట్లు తెలిపారు. గతంలో కూడా ఇదే తరహాలో దొంగతనం చేస్తూ ఉండేవాడని నూతనకల్ సబ్ ఇన్స్పెక్టర్ సిహెచ్ నరేష్ తెలియజేశారు .గతంలో కూడా ఇదే తరహాలో దొంగతనాలు చేస్తూ సొంత




మంగులూరు నాంపల్లి తుంగతుర్తి ప్రాంతాలలో దేవాలయాలలో ,దుకాణాలలో దొంగతనం చేసి నలగొండ జైలుకు వెళ్లి వచ్చినట్లుగా తెలియజేశారు. దేవాలయాల లోని హుండీ దొంగతనా కేసును డి.ఎస్.పి నాగభూషణం ఆధ్వర్యంలో సీఐ బ్రహ్మ మురారి పర్యవేక్షణలో నూతనకల్ ఎస్ఐ సిహెచ్ నరేష్ విచారించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది వి నారాయణ డి అరవింద్ తిరుపతయ్య అమృతయ్య రాము పాల్గొన్నారు



# జోరు వానలో చెట్టును తొలగించిన పోలీసులు

**రంగారెడ్డి విశాలభారతి :** ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు పలుచోట్ల చెట్లు రోడ్డుకు అడ్డంగా పడి వాహనదారులకు తీవ్ర ఇబ్బంధులకు గురిచేస్తున్నాయి. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం గేట్ సమీపంలో శ్రీశైలం రహదారిలో రోడ్డుకు అడ్డంగా గురువారం చెట్టు పడిపోయింది. దీంతో వాహనదారులు ఇబ్బంధులు పడుతుండడాన్ని గమనించిన మహేశ్వరం పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న ఎస్సైలు సుబ్బారెడ్డి, రవింధర్ లు కలిసి వర్షాన్ని లెక్క చేయకుండా రోడ్డుకు అడ్డంగా పడిన చెట్టును పక్కకు లాగి వాహనదారులు ఇబ్బంధులు పడకుండా చేశారు. ఏమాత్రం ఆలస్యం చేయకుండా రోడ్డుకు అడ్డంగా పడిన చెట్టును తొలగించిన ఎస్సైలను పలువురు ప్రశంసిస్తున్నారు. రోడ్డుకు అడ్డంగా పడడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున తొలగించామని వారు తెలిపారు.

# మూడు పంటల బిఆర్ఎస్ కావాలా?
# మూడు గంటల కాంగ్రెస్ కావాలా?

- రైతన్నల్లారా మీరే తేల్చుకోండి.
- కన్నతల్లికి అన్నం పెట్టనోడు.. చిన్నమ్మకు బంగారు గాజులు చేయిస్తాడా
- ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు.




**నిజామాబాద్ బ్యూరో విశాల భారతి:** మూడు పంటల బిఆర్ఎస్ కావాలా? మూడు గంటల కాంగ్రెస్ కావాలా?రైతన్నల్లారా మీరే తేల్చుకోండి అని రైతన్నలు ఆలోచించే సమయం ఆసన్నమైందని రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ పేర్కొన్నారు.కన్నతల్లికి అన్నం పెట్టనోడు.. చిన్నమ్మకు బంగారు గాజులు చేయిస్తాడా అన్న చందంగా మారింది ప్రతిపక్షాల వైఖరి మారిందని ఎద్దేవా చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్టీసీ చైర్మన్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ మాట్లాడుతూ... కాలుర్ గ్రామం మున్సిపాలిటీ విలీనం చేయడం వల్ల నిధులు వస్తాయో రావో అని కోతమంది అవాకులు చెవాకులు చేశారు, కానీ ఇప్పుడు కాలూరు గ్రామానికి ముఖ్యంగా ఈ చెరువుకి కోటి నలభై ఏడు లక్షల రూపాయలు మంజూరు కావడం జరిగిందని అన్నారు. గతంలో, ఇవి కాకుండా ఈ ఊరిలో మూడు చెరువులకు కోటి 35 లక్షల రూపాయలు ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. కాలూరు గ్రామానికి మన ఊరు మన బడి 58 లక్షలు ఇవ్వడం జరిగింది, అదేవిధంగా కోటి 50 లక్షలు జన్నపల్లి రోడ్డుకు ఇవ్వడం జరిగింది, కోటి 45 లక్షల రూపాయలతోటి గ్రామంలో కేటీఆర్ నిధులతో సిసి రోడ్డు డ్రైనేజీ నిర్మించుకోవడం జరిగిందని వివరించారు రాష్ట్ర ప్రభుత్వం వచ్చిన తర్వాత మన నిధులు మనకు ఉన్నాయి ఇలా అభివృద్ధి కెసిఆర్ చేస్తున్నారని అన్నారు.ఒకవేళ రాష్ట్రం రాకుంటే ఇవన్నీ సంక్షేమ ఫలాలు మనకు అందేవి కావు అని అన్నారు. రేవంత్ రెడ్డి గురువు చంద్రబాబు నాయుడు అధికారంలో ఉన్నప్పుడు విద్యుత్ చార్జీలు పెంచారు రైతులను ఇబ్బంది పెట్టిన ప్రభుత్వం చంద్రబాబు నాయుడు ప్రభుత్వానికి అప్పుడు బుద్ధి చెప్పి రైతులు.తెలంగాణ రాకున్న ముందు కరెంటు కష్టాలు వర్ణన తీరం రైతులు వ్యవసాయం సాగు చేయాలంటే అనేక ఇబ్బందులు ఉండే, బోరు మోటర్ కాలిపోవడం, ట్రాన్స్ఫర్లు కాలిపోవడం, రైతులు పంటలు పండగ బోరు మోటార్ల కు బిల్లు కట్టకుంటే బోరు మోటర్ పీకేల్లడం రైతులపై కేసులు పెట్టడం గత ప్రభుత్వాలు చేశాయి అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాల డిసిఎంఎస్ చైర్మన్ సాంబారి మోహన్ , జడ్పిటిసి సుమలత గోపాల్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ కొర్వ లలిత, పార్టీ మండల అధ్యక్షులు మీసాల మధుకర్ రావు, బాగరెడ్డి, ముస్కె సంతోష్, దాసరి శ్రీధర్, బోర్గం సొసైటి చైర్మన్ పాల్దా జితేందర్, సర్పంచుల ఫోరం అధ్యక్షులు అశోక్, గ్రామస్తులు రైతులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# పొంగులేటికి డబుల్ ధమాకా..

**కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కమిటీలో చోటు**
**హర్షం వ్యక్తం చేస్తున్న అభిమానులు**

**పాలేరువిశాలభారతి:** తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో చైర్మన్ గా ప్రకటించి వారం రోజులు గడవక ముందే ఆ పార్టీలో మరో పదవి పొంగులేటిని వరించింది. తాజాగా ప్రకటించిన తెలంగాణ కాంగ్రెస్ ఎన్నికల కమిటీలో చైర్మన్ గా పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డిని నియమించగా మరో 25మందిని సభ్యులుగా, ముగ్గురిని ప్రత్యేక ఆహ్వానితులుగా చేర్చింది. కాగా ఇందులో పొంగులేటికి ఎన్నికల కమిటీ సభ్యుల జాబితాలో చోటు దక్కింది. ఈ నేపథ్యంలో ఉమ్మడిజిల్లా వ్యాప్తంగా ఉన్న కాంగ్రెస్ శ్రేణులు, అభిమానులు పొంగులేటి శీనన్నకు డబుల్ ధమాకా అంటూ హర్షం వ్యక్తం చేస్తున్నారు.




# చట్టం ఎవరికి చుట్టం కాదు

**గరిడేపల్లివిశాలభారతి:**
చట్టం ఎవరికి చుట్టము కాదని చట్టం ముందు అందరూ సమానులేనని హుజూర్ నగర్ సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యాం కుమార్ తెలిపారు. గురువారం మండలంలోని రేగుల గడ్డ తండాలో జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సులో గ్రామస్తులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూపంచాయతీల మూలంగా నేరాలకు పాల్పడి కోర్టుల చుట్టూ తిరగడం సరైన విధానం కాదన్నారు. భూవివాదాలు ఉన్నప్పుడు శాశ్వత పరిష్కారం కొరకు చట్టపరంగా మసులుకోవాలన్నారు. మైనర్ బాలికలపై అత్యాచార యత్నాలకు పాల్పడిన వారి పట్ల చట్టం కఠినంగా ఉంటుందని వారికి కఠినమైన శిక్షలు తప్పమని హెచ్చరించారు. మైనర్ లకు వాహనాలు ఇచ్చినట్లయితే ఏదైనా ప్రమాదం జరిగితే వాహన యజమానిపై కేసు నమోదు అవుతుందన్నారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకోకుండా చట్టానికి లోబడి జీవనం కొనసాగిస్తూ ప్రశాంతతను పొందాలన్నారు. జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్ మాట్లాడుతూ భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 39 ప్రకారంగా స్వతహాగా న్యాయవాదిని నియమించు కోలేని వారికి ఉచితంగా న్యాయవాదులను నియమించి ఉచిత న్యాయ సహాయం అందిస్తామన్నారు. మద్యం సేవించి వాహనాలను నడపటం శిక్షారమన్నారు. బాల్యవివాహాలు చట్టపరంగా నేరమని బాల్యవివాహాలకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని అన్నారు. ఈ కార్యక్రమంలో హుజూర్ నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రామలింగారెడ్డి, గరిడేపల్లి తాసిల్దార్ కార్తీక్, గ్రామ సర్పంచ్ భానోతు ఉష వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ బానోతు రాములు, న్యాయవాదులు కాల్వ శ్రీనివాసరావు, ఎమ్మెస్ రాఘవ రావు, చక్రాల వెంకటేశ్వర్లు, కొట్టు సురేష్, పానుగోత్ సైదానాయక్, బానోతు శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# హైదరాబాద్ కలెక్టర్ ను కలిసిన తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం ప్రతినిధులు

**హైదరాబాద్విశాల భారతి:** హైదరాబాద్ జిల్లా నూతన కలెక్టర్ గా నియమితులైన అనుదీప్ దురిశెట్టి ని తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం ప్రతినిధులతో కలిసి హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎస్ ఎం హుస్సేన్ ముజీబ్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కారుణ్య నియామకాలతో పాటు కలెక్టరేట్ కార్యక్రమంలో సంఘం భవనం మంజూరు గురించి కలెక్టర్ తో చర్చించారు. అనంతరం ముజీబ్ మాట్లాడుతూ రెండు సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లామని సానుకూలంగా స్పందించారని త్వరలోనే పరిష్కరిస్తానని చెప్పినట్లు చెప్పారు. అంతేకాకుండా ఉద్యోగులందరూ తమ శక్తి మేరకు పనిచేసి ప్రభుత్వంకు మంచి పేరు తేవాలని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి విక్రమ్ కుమార్, రాజ్ కుమార్, కుర్రాడి శ్రీనివాస్, వైదిక్, శంకర్ పాల్గొన్నారు.



# కర్రీ పాయింట్ పై దాడికి కార్పొరేటర్ కు సంబంధం లేదు

**బుద్ధ నగర్ కాలనీ వాసులు..**

**మేడిపల్లివిశాలభారతి:** శ్రీ నిధి కర్రీ పాయింట్ పై కార్పొరేటర్ మద్ది యుగంధర్ రెడ్డి దాడి చేశాడని, యాజమాన్యం నుండి డబ్బులు డిమాండ్ చేశాడని వచ్చిన ఆరోపణలను బుద్ధనగర్ కాలనీవాసులు, 11వ డివిజన్ నాయకులు తీవ్రంగా ఖండించారు.కర్రీ పాయింట్ పొగ,వ్యర్థాల వల్ల దుర్గంధం వస్తుందని కాలనీవాసులు చేసిన ఫిర్యాదు మేరకే మున్సిపల్ కమిషనర్ కమిషనర్ ఆదేశాల ప్రకారం మున్సిపల్ సిబ్బంది కర్రీ పాయింట్ పరిసర ప్రాంతాలను శుభ్రం చేశారని, కార్పొరేటర్కు ఎలాంటి సంబంధం లేని విషయంపై కావాలని కొందరు కుట్రతో అసత్య ప్రచారాలు చేస్తున్నారని మీడియాతో కాలనీవాసులు వాపోయారు. కార్పొరేటర్ పై అసత్య ఆరోపణలు చేసిన వారిపై పరువు నష్టం కేసు వేస్తామని కాలనీవాసులు అన్నారు.




# ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి

**కోదాడ విశాలభారతి:** ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ(యు ఎస్ పి సి) ఆధ్వర్యంలో నియోజవర్గ స్థాయి బైక్ ర్యాలీని కోదాడ పట్టణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించడంతో పాటు జాతీయ విద్యా విధానం 2020ను రద్దు చేసి పిఆర్సి కమిటీని నియమించాలన్నారు. జులై 1 నుండి ఐ, ఆర్ ప్రకటించి ఉపాధ్యాయులకు పదోన్నతులు, బదిలీలు కల్పించి 317 జీవో బాధిత ఉపాధ్యాయులకు న్యాయం చేయాలంటూ పట్టణంలో భారీ ద్విచక్ర ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూఎస్ పిసి నాయకులు సిహెచ్ బిక్షం, యు శ్రీనివాస్ రెడ్డి, రామ నర్సయ్య, నాగేశ్వరరావు, మండవ ఉపేందర్, పిచ్చయ్య, మోతిలాల్, సైదులు, బాబు, ఆంజనేయులు, కిషోర్ బాబు, సుధాకర్, మాతంగి శ్రీనివాస్, శ్రీనివాస చారి తదితరులు పాల్గొన్నారు.



# గోదావరి నది ఉధృతిని పరిశీలించిన రేగా కాంతారావు

**భద్రాచలంవిశాలభారతి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం వద్ద పెరుగుతున్న వరద గోదావరి ఉధృతిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ పినపాక శాసనసభ్యులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అధికారులతో కలిసి పరిశీలించారు. గోదావరి వరదల వల్ల ప్రజలు ఎటువంటి ఇబ్బంది పడకుండా పకడ్బందీగా చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు, వరదలు పెరిగే సూచనలు ఉన్నప్పుడు ముంపు ప్రజలకు అవగాహన కల్పించి పునరావస కేంద్రాలకు తరలించాలని సూచించారు అధికారులు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు.ముంపు ప్రాంత ప్రజలను తరలించే సమయంలో అన్ని సదుపాయాలు కల్పించడంతో దృష్టి సారించాలని పేర్కొన్నారు, కాలువలు చెరువులు కుంటలు చెక్ డ్యామ్ లు వద్ద రక్షణ చర్య తీసుకోవాలన్నారు రెవిన్యూ పంచాయతీ ఇరిగేషన్ విద్యుత్ పోలీస్ శాఖ ఆరోగ్యశాఖ అధికారులు క్షేత్రస్థాయిలో సమన్వయంతో పని చేయాలని చెప్పారు అత్యవసరమైతేనే ప్రజలు బయటికి రావాలని కోరారు అధికారులు అధికారులు పాల్గొన్నారు.

# 8ఏళ్లుగా ఇల్లు ఇస్తామని పేదలను మోసం చేస్తున్న కెసిఆర్ సర్కార్

- కిషన్ రెడ్డి అరెస్టును తీవ్రంగా ఖండించిన కార్పొరేటర్ శ్రీనివాసరెడ్డి

**రాజేంద్రనగర్ విశాలభారతి:** 8ఏళ్లుగా ఇల్లు ఇస్తామని పేదలను మోసం చేస్తున్న కెసిఆర్ అని మైలార్ దేవుపల్లి కార్పొరేటర్, జిహెచ్ఎంసి కౌన్సిల్ విప్ తోగల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం ఢిల్లీ నుండి శంషాబాద్ ఎయిర్పోర్ట్ కు విచ్చేసిన కేంద్ర మంత్రి తెలంగాణ బిజెపి అధ్యక్షుడు గంగాపురం కిషన్ రెడ్డికి మైలార్ దేవుపల్లి కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి ఘన స్వాగతం పలికారు, పెద్ద ఎత్తున కార్యకర్తలతో తరలివచ్చిన ఆయన విమానాశ్రయంలో మంత్రి కి స్వాగతం పలికిన అనంతరం బాటసింగారంలో డబల్ బెడ్ రూమ్ ఇళ్లను పరిశీలించడానికి వెళ్తుండగా పోలీసులు అడ్డుకొని అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు, పోలీసుల తీరుకు నిరసనగా కిషన్ రెడ్డి జాతీయ రహదారిపై బైఠాయించగా ఆయనకు మద్దతుగా తోకల శ్రీనివాస్ రెడ్డి కూడా ఆందోళనకు దిగారు, దీనితో పోలీసులు శ్రీనివాస్ రెడ్డిని అదుపులోకి తీసుకొని నందిగామ పోలీస్ స్టేషన్ కు తరలించారు, అనంతరం వ్యక్తిగత ఉచితపై బెయిల్ పై విడుదల చేశారు, ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి



మాట్లాడుతూ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కేంద్ర మంత్రి సందర్శిస్తే రాష్ట్ర ప్రభుత్వ డొల్లతనం బయటపడుతుందని భయంతో ఆయనను ఎలాంటి కారణం లేకుండా అరెస్టు చేశారని అన్నారు, డబల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం కోసం కేంద్ర ప్రభుత్వం 13 వందల కోట్ల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వానికి అందజేసిందని అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం నాణ్యత లేకుండా నిర్మాణాలు చేపడుతుందని ఆరోపించారు, నిర్మాణాలలో నాణ్యతను పరిశీలించడానికి వెళ్తున్న బిజెపి నాయకులను అడ్డుకోవడం వారి దివాలా కోరుతనానికి నిదర్శనమని శ్రీనివాస్ రెడ్డి మండిపడ్డారు.



# బీఆర్ఎస్ తోనే యువతకు భవిష్యత్తు, భరోసా

- బీఆర్ఎస్ రాష్ట్ర యువనేత మేరాజ్ ఖాన్
- టీఎస్ఐడీసీ, టీఎస్ టీపీసీ చైర్మన్ లకు శుభాకాంక్షలు



**పటాన్ చెరువిశాలభారతి:** యువతకు బీఆర్ఎస్ పార్టీతోనే భరోసా, భవిష్యత్తు ఉంటుందని బీఆర్ఎస్ రాష్ట్ర యువనేత ఎండి. మేరాజ్ ఖాన్ అన్నారు. పార్టీలో, ప్రభుత్వంలో ఉద్యమకారులకు, యువతకు తగిన ప్రాధాన్యం కల్పించి ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు వారికి తగిన న్యాయం చేస్తున్నారని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ గా మఠం భిక్షపతి, రాష్ట్ర ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా మహమ్మద్ తన్వీర్ ప్రమాణ స్వీకారం సందర్భంగా మేరాజ్ ఖాన్ వారిని కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ నమ్మి వెంట నడిచే వారిని ముఖ్యమంత్రి కేసీఆర్ కండ్లల్లో పెట్టి కాపాడుకుంటున్నారని చెప్పారు. తెలంగాణ ఉద్యమంలో తన వెంట నడిచి స్వరాష్ట్ర సాధనకు కృషి చేసిన అనేకమంది ఉద్యమకారులను, యువతను ఇప్పటికే సమున్నతంగా గౌరవించారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం సమాజంలోని అన్ని వర్గాల సంక్షేమం అభివృద్ధికి కృషి చేస్తోందన్నారు. కార్పొరేషన్ పదవుల్లో సంగారెడ్డి జిల్లా నుండి ముగ్గురికి అవకాశం కల్పించారని, ఇందులో యువకులైన మఠం బిక్షపతి, తన్వీర్ లకు కార్పొరేషన్ చైర్మన్ పదవులు ఇచ్చి గౌరవించారాని తెలిపారు. కష్టపడి పనిచేసే వారికి తప్పకుండా గుర్తింపు లభిస్తుందని, ఇందుకు తన్వీర్, మఠం బిక్షపతిలే నిదర్శనం అని మేరాజ్ ఖాన్ తెలిపారు. కార్యక్రమంలో రామకృష్ణ ముదిరాజ్, కర్నొళ్ల రవి, సురేష్, వసిమ్, తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ కోసం పని చేసే కార్యకర్తలకు తగిన గుర్తింపు







- బీఆర్ఎస్ నేత నీలం మధు ముదిరాజ్
- టీఎస్ టీపీసీ చైర్మెన్ బిక్షపతికి 'నీలం' శుభాకాంక్షలు
- మంత్రి హరీష్ రావు, ఎమ్మెల్సీ కవితకు కలిసిన యువనేత

**పటాన్ చెరు-విశాలభారతి:**

బీఆర్ఎస్ పార్టీలో కష్టపడి పని చేసే కార్యకర్తలు, ఉద్యమకారులకు తప్పకుండా గుర్తింపు లభిస్తుందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ అన్నారు. ఇందుకు మఠం బిక్షపతి ప్రత్యక్ష ఉదాహరణ అని ఆయన అన్నారు. నగరంలోని బషీర్ బాగ్ షెక్కర్ భవన్ లో గురువారం తెలంగాణ స్టేట్ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ గా మఠం బిక్షపతి పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొని నీలం మధు ముదిరాజ్ మఠం బిక్షపతికి ఘనంగా సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఆర్థిక, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు, గా ఎమ్మెల్సీ కవితకు నీలం మధు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పని చేసే కార్యకర్తలు సమయం కోసం వేచి చూడాలని కోరారు. తప్పకుండా అందరికీ గుర్తింపు లభిస్తుందని చెప్పారు. బీఆర్ఎస్ ఉద్యమకారులను, పార్టీ కోసం అంకితభావంతో పని చేస్తున్న నాయకులను తగిన ప్రాధాన్యత, గౌరవం ఇస్తున్నదని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ బీసీ వర్గాలకు ప్రాధాన్యత కల్పించి ప్రభుత్వంలో భాగస్వామ్యం చేస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వం, మంత్రులు కేటీఆర్ హరీష్ రావుల సహకారంతో రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాలు అభివృద్ధిలో పరుగులు పెడుతున్నాయని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. మరోసారి బిఆర్ఎస్ ప్రభుత్వం ఆశీర్వదించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని, అందరం కష్టపడి మరోసారి పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి కృషి చేద్దామని నీలం మధు ముదిరాజ్ పిలుపునిచ్చారు.



# ఇసుక బావి వంతెన గతి ఇంతేనా ?

- వెంటనే బ్రిడ్జి పనులను ప్రారంభించాలి
- బీజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు గోదావరి అంజిరెడ్డి

పటాన్ చెరువిశాలభారతి: ప్రజలకు ప్రమాదకరంగా మారిన ఇసుక భావి వంతెనను వెంటనే నిర్మించాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు గోదావరి అంజిరెడ్డి డిమాండ్ చేశారు. అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని ఇసుక బావి వంతెన పై వరద నీరు ఉదృతంగా ప్రవహిస్తున్న సందర్భంగా గోదావరి అంజిరెడ్డి బీజేపి నాయకులతో కలిసి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్నచిన్న చినుకులకే వంతెనపై నీళ్లు చేరడంతో రాకపోకలు నిలిచి పోవడంతో ప్రజలు అవస్థలు పడుతున్నారని తెలిపారు. గతంలో ఈ బ్రిడ్జిపై వెళ్తున్న కారు వరద నీటిలో కొట్టుకుపోవడంతో అందులో ఉన్న వ్యక్తి మృతి చెందాడని గుర్తు చేశారు. వంతెన నిర్మిస్తానని పాలకులు వాగ్దానం చేసి మర్చిపోయారని విమర్శించారు. ఆదాయం వస్తున్న చోట వంతెనలు, రోడ్లు నిర్మిస్తున్నారని, ఇసుక బావి బ్రిడ్జి నిర్మించడం లేదని ఆరోపించారు. వెంటనే ఈ వంతెన నిర్మాణం చేపట్టాలని, లేకపోతే వంతెన నిర్మాణం చేసే వరకు పోరాటం చేస్తామని గోదావరి అంజిరెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎడ్ల రమేష్, ఆదెల్లి రవీందర్, అమీన్ పూర్ అధ్యక్షులు ఆగా రెడ్డి, రామచంద్రపురం ప్రధాన కార్యదర్శి బలరాం, సాయినగర్ కాలనీ బిజెపి నాయకులు పెంటారెడ్డి, భూపాల్ రెడ్డి, కృష్ణారెడ్డి, రాజు, రమేష్, రామచంద్రపురం పట్టణ మహిళా అధ్యక్షురాలు పూర్ణిమ, బసవమ్మ, గీత, రజిని, రత్నకుమారి, ఉమా శరత్, శేఖర్ గౌడ్, కటిక శీను మల్లేష్, రాములు, యాదవ్ రాంబాబు, జైపాల్ రెడ్డి, రమేష్ గుప్తా, యాదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# ఇస్నాపూర్ లో ఫలహారం బండి ఊరేగింపు

- హాజరైన కాంగ్రెస్ నేత కాట శ్రీనివాస్ గౌడ్



**పటాన్ చెరువిశాలభారతి:** బోనాల సందర్భంగా పటాన్ చెరు మండలం ఇస్నాపూర్ గ్రామంలో జిఎస్ఎం యువసేన ఆధ్వర్యంలో ఫలహారం బండి ఊరేగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ హాజరయ్యారు. నిర్వాహకులు ఆయనకు క్రేన్ ద్వారా భారీ గాజమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ గడ్డం శ్రీశైలం, మండల్ ప్రెసిడెంట్ సుధాకర్ గౌడ్, ఎంపీటీసీ అంజి రెడ్డి, సర్పంచ్ గడ్డం బాలమణి, ఉప సర్పంచ్ శోభ క్రిష్ణ రెడ్డి, వార్డ్ మెంబెర్స్ భారతి, లావణ్య నర్సింలు , మాజీ వార్డ్ మెంబెర్ హనుమంత్, మదన్ రావు, చంద్రయ్య, కుమ్మరి రమేష్, టిల్లు, శామ్యూల్, గ్రామస్తులు, నాయకులు పాల్గొన్నారు.



# వరద ముంపు ప్రాంతాలలో పర్యటించిన ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

- అప్రమత్తంగా ఉండాలని అధికారులకు ఆదేశం
- అత్యవసర పరిస్థితుల్లో తప్ప బయటకు రావద్దని ప్రజలకు విజ్ఞప్తి
- ప్రతి మండల కేంద్రంలో కంట్రోల్ రూం ల ఏర్పాటు

పటాన్ చెరువిశాలభారతి:భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అత్యవసర పరిస్థితుల్లోనే ప్రజలు బయటకు రావాలని, ఎటువంటి విపత్కర పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. పటాన్ చెరు డివిజన్ పరిధిలోని కృషి డిఫెన్స్ కాలనీలో వర్షాల మూలంగా భారీగా వరద నీరు చేరిన సమాచారం మేరకు వివిధ శాఖల అధికారులతో కలిసి గురువారం రాత్రి ఎమ్మెల్యే కాలనీలో పర్యటించారు. వరద నీరు తరలించేందుకు అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. కాలనీ వాసులు భయపడాల్సిన అవసరం లేదని, అన్ని శాఖల అధికారులు అందుబాటులో ఉంటారని ధైర్యం చెప్పారు. అనంతరం పాటి చౌరస్తాలో గల విద్యుత్ సబ్ స్టేషన్లను పరిశీలించారు. వరద నీరు ఉప్పొంగి సబ్ స్టేషన్లోకి చేరుతోందని, విద్యుత్ అంతరాయం తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..మరో నాలుగు రోజులు భారీ వర్షాలు కురుస్తాయన్న వాతావరణ శాఖ అధికారుల సూచనలకు అనుగుణంగా..నియోజకవర్గ పరిధిలోని అన్ని శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తున్నామని తెలిపారు. ప్రధానంగా వరద మంపు ఉన్న ప్రాంతాలలో ప్రజలను అప్రమత్తం చేస్తూ, అత్యవసర బృందాలను అందుబాటులో ఉంచామని తెలిపారు. ఇప్పటికే ప్రభుత్వం విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించడం జరిగిందని, ప్రజలు అత్యవసర పరిస్థితుల్లోనే ప్రయాణాలు చేయాలని మరోసారి విజ్ఞప్తి చేశారు. ఎటువంటి ఇబ్బందులు తలెత్తిన స్థానిక పోలీసులకు, ప్రజా ప్రతినిధులకు సమాచారం అందించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో తహసిల్దార్ పరమేశం, సీఐ లల్లు నాయక్, జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సురేష్, విద్యుత్ శాఖ ఏడి దుర్గాప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.





# టీడీపీలో చేరిన ఆదిలాబాద్ బిఆర్ఎస్ నాయకులు

**కండువా కప్పి ఆహ్వానించిన అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్**

**హైదరాబాద్విశాల భారతి:** ఆదిలాబాద్ జిల్లాకు చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు గురువారం తెలంగాణ తెలుగుదేశం అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ సమక్షంలో టీడీపీలో చేరారు. టీడీపీ జాతీయ కార్యదర్శి కాసాని వీరేశ్ ఆధ్వర్యంలో సంజు, సునీత, అనిల్ తదితర నాయకులకు జ్ఞానేశ్వర్ తెలుగుదేశం కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి పుట్టి రాజు ముదిరాజ్, నిజాం పేట్ మున్సిపాలిటీ టీడీపీ నాయకులు దూడల వెంకటేష్, తదితర నాయకులు పాల్గొన్నారు.



# లారీని ఢీకొన్న డీసీఎం

- డ్రైవర్ కి తీవ్ర గాయాలు
- క్యాబిన్ లో ఇరుక్కుపోయిన డీసీఎం డ్రైవర్
- 3 కిలోమీటర్ల మేర నిలిచిపోయిన వాహనాలు



**చిట్యాలవిశాలభారతి:** జాతీయ రహదారి 65 పై లారీని వెనక నుండి డీసీఎం ఢీకొట్టడంతో ప్రమాదం జరిగింది. చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామ శివారులో హైదరాబాద్ నుండి విజయవాడ వైపు వెళ్తున్న డీసీఎం ఆగి ఉన్న లారీని వెనక నుండి ఢీకొనడంతో డీసీఎం డ్రైవర్ క్యాబిన్ లో ఇరుక్కుపోయి తీవ్రగాయాలలు అవ్వడంతో చాలా సేపు శ్రమించి డ్రైవర్ ని బయటికి తీసి అంబులెన్స్ 1033 వాహనంలో ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంలో 3 కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జాంతో వాహనాలు నిలిచిపోయాయి. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు, జీఎంఆర్ సిబ్బంది వాహన రాకపోకలను పునరుద్ధరించారు.

# తుర్కయంజాల్ నూతన కమిషనర్గా శ్రీకాంత్

- బాధ్యతలు స్వీకరించిన శ్రీకాంత్
- భారీ వర్షా లపై అధికారులతో సమీక్ష

**తుర్కయంజాల్విశాలభారతి:** తుర్కయంజాల్ మున్సిపాలిటీ నూతన కమిషనర్గా శ్రీకాంత్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. పాల్వంచ పురపాలిక కమిషనర్గా పనిచేసి శ్రీకాంత్ తుర్కయంజాల్కు బదిలీపై వచ్చారు. మున్సిపాలిటీని అభివృద్ధిపథంలో తీసుకెళ్లేందుకు తనవంతు కృషిచేస్తానని శ్రీకాంత్ తెలిపారు. అనంతరం వర్షాలపై అధికారులతో కమిషనర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. మరో రెండురోజులు భారీవర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజలు ఎలాంటి ఇబ్బంది ఎదురైనా తన దృష్టికి తీసుకురావాలన్నారు. లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని శ్రీకాంత్ సూచించారు. డీఈ సత్యనారాయణ, ఏఈ గుణాకర్, మేనేజర్ నర్సింహులు, శానిటరీ ఇన్స్పెక్టర్ ప్రవీణ్కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.



# క్యూట్ వీడియోతో క్లీంకార ఆగమనాన్ని
## చూపించిన రామ్ చరణ్, ఉపాసన



మెగాపవర్ స్టార్ రామ్ చరణ్, ఉపాసన దంపతుల జీవితంలో జూన్ 20 ఎంతో కీలకం. ఎందుకంటే ఆరోజున క్లీంకార పుట్టుకతో వారు తల్లిదండ్రులుగా జీవితంలో కొత్త అంకాన్ని ప్రారంభించారు. దీనిపై మెగాభిమానులు, కుటుంబ సభ్యులు ఎంతో ఆనందంగా ఉన్నారు. కాగా గురువారం (జూలై 20) రోజున వీరు క్లీంకార ఆగమనానికి సంబంధించిన హృదయానికి హత్తుకునే అందమైన వీడియోను విడుదల చేశారు. యాదృచ్ఛికంగానే జరిగినప్పటికీ గురువారంతో పాప పుట్టి నెల రోజులే అవుతుంది. గురువారం రోజునే ఉపాసన పుట్టినరోజు కావటం విశేషం. క్లీంకార వన్ మంత్ బర్త్ యానివర్సరీ వీడియోను టాలెంటెడ్ ఫిల్మ్ మేకర్ జోసెఫ్ ప్రతనిక్ డైరెక్ట్ చేసి నిర్మించారు. ఈ వీడియోలో లెజెండ్రీ యాక్టర్ మెగాస్టార్ చిరంజీవి, ఆయన సతీమణి సురేఖా కొణిదెలతో పాటు ఉపాసన తల్లిండ్రులు శోభా కామినేని, అనీల్ కామినేని కూడా ఉన్నాయి. కుటుంబ సభ్యులందరూ ఉన్నారు. అందదరిలోనూ ఎగ్జయిట్ మెంట్, ఆనందం ఉండటాన్నిమనం గమనించవచ్చు. క్లీంకార పుట్టిన తర్వాత కుటుంబ సభ్యులు, అభిమానులు అందరూ పండుగ చేసుకున్నారు. వాటన్నింటినీ వీడియోలో అందంగా చూపించారు. ఈ భావోద్వేగం గురించి మెగాపవర్ స్టార్ రామ్ చరణ్ మాట్లాడుతూ ``క్లీంకార పుట్టే సమయంలో మా అందరిలోనూ తెలియని టెన్షన్. అంతా సరిగ్గా జరగాలని మేం అందరూ ప్రార్థిస్తున్నాం. అందుకు తగినట్టే అన్నీ అనుకూలంగా మారి సరైన సమయం కుదరటంతో పాప ఈ లోకంలోకి అడుగు పెట్టిందని భావిస్తున్నాను. పాప పుట్టిన ఆ క్షణం మనసుకి ఆహ్లాదంగా, చాలా సంతోషంగా అనిపించింది. పాప పుట్టటానికి పట్టిన 9 నెలల సమయం, అప్పుడు జరిగిన ప్రాసెస్ అంతా తలుచుకుని హ్యాపీగా ఫీలయ్యాం`` అన్నారు. క్లీంకార రాకకు దారి తీసిన ఆ మరపురాని క్షణాలతో పాటు, పాపకు ఆ పేరు పెట్టటానికి కారణమైన అసలు కథను కూడా వీడియోలో మనం గమనించవచ్చు. భారతదేశంలోని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, ఒడిస్సా ప్రాంతాల్లో నివసిస్తున్న చెంచు జాతి నుంచి స్ఫూర్తిని పొందారు. సదరు చెంచు జాతి ద్రావిడు సంస్కృతిలో భాగం. వారి సంస్కృతిలోని గొప్పతనం, విలువలే పాపకు ఆ పేరు పెట్టటానికి కారణమయ్యాయి. ఈ సందర్భంగా ఉపాసన కొణిదెల మాట్లాడుతూ ``మా పాప ద్రావిడ సంస్కృతిలో భాగం కావాలని నేను కోరుకున్నాను. ఆమె పేరుకి ముందు, వెనుక ఎలాంటి ట్యాగులను ఇవ్వకండి. అలాంటి వాటిని వారే స్వయంగా సాధించుకోవాలని నా అభిప్రాయం. పిల్లల పెంపకంలో ఇవెంతో ముఖ్యమైనవి. జీవితంలో ప్రతీ క్షణాన్ని ఆస్వాదించాలి.మనం అందరితో కలిసి సంతోషంగా ఉన్న సమయానికి విలువ ఇవ్వాలని నేను భావిస్తాను`` అన్నారు.

# కథానాయికగా సితార?



స్టార్ హీరో సైఫ్ అలీఖాన్ కుమార్తె సారా అలీఖాన్.. నటుడు చంకీ పాండే కుమార్తె అనన్య పాండే.. శ్రీదేవి కుమార్తె జాన్వీ కపూర్ ఇప్పటికే స్టార్లుగా సినీవినీలాకాశంలో ఓ వెలుగు వెలుగుతున్నారు. కేవలం నాలుగైదేళ్లకే నటవారసురాళ్లంతా అసాధారణ స్టార్ డమ్ ని ఫాలోయింగ్ ని ఆస్వాధిస్తున్నారు. త్వరలోనే కింగ్ ఖాన్ షారూఖ్ వారసురాలు సుహానా ఖాన్ కథానాయికగా సత్తా చాటేందుకు సిద్ధంగా ఉంది. జోయా అక్తర్ తెరకెక్కిస్తున్న ది ఆర్చీస్ తో సుహానా నటిగా పరిచయమవుతోంది. ఇదే సిరీస్ తో శ్రీదేవి రెండో కుమార్తె ఖుషీ కపూర్ కూడా కథానాయికగా పరిచయమవుతోంది. ఇప్పుడు టాలీవుడ్ రాకుమారుడు (ప్రిన్స్) మహేష్ వారసురాలు సితార ఘట్టమనేని కథానాయికగా సినీఆరంగేట్రం చేయనుందని అభిమానులకు స్పష్టత వచ్చింది. సితార నటించిన వాణిజ్య ప్రకటన ఇటీవలే విడుదలై సంచలనంగా మారిన సంగతి తెలిసిందే. ఇందులో సితార అప్పియరెన్స్ చూడగానే తనకంటే చాలా సూపర్ సీనియర్లు అయిన నట వారసురాళ్లు సైతం కుళ్లుకునేంత బ్రిలియంట్ పెర్ఫామెన్స్ తన సొంతం అని నిరూపించింది. తండ్రికి తగ్గ తనయురాలిగా సితార ఏలడం ఖాయమన్న సంకేతాలు అందాయి. సితార ఘట్టమనేని ఆరంగేట్రం పై అభిమానులు అంతే ఉత్సాహంగా ఉన్నారు. 11 ఏళ్ల వయసులో సితార నటప్రతిభ చాలా మంది విశ్లేషకులను సైతం అబ్బురపరిచింది. సితారకు ఎంతో గొప్ప భవిష్యత్ ఉందని అందరూ కితాబిచ్చారు. నటనలోనే కాకుండా డ్యాన్సుల్లోను సితార ఇప్పటికే తర్ఫీదు పొందింది. భరతనాట్యం కూచిపూడి సహా క్లాసిక్ డ్యాన్స్ ల్లో శిక్షణ పొందిన సితారకు సినీడ్యాన్సులు పెద్ద కష్టమేమీ కాదు. అత్యంత వేగంగా నటిగా ఎదిగేందుకు అవసరమైన అన్నిరకాల స్కిల్స్ ని సితార పెంపొందించుకుంది. అందుకే ఇక సితార సినీఎంట్రీకి ఇంకెంతో సమయం పట్టదని అభిమానుల్లో టాక్ వినిపిస్తోంది. ఇప్పుడు యూనివర్స్ లు మల్టీవర్స్ లు అంటూ బోలెడంత హంగామా నడుస్తోంది. నాయికా ప్రధాన వెబ్ సిరీస్ ల హవా కూడా నడుస్తోంది. నటనా రంగంలో నాయికా ప్రాధాన్యత పెరిగింది. సితార ఆరంగేట్రం అనవసరమైన గ్లామర్ అంశాల జోలికి వెళ్లకుండా నెమ్మదిగా స్టార్ డమ్ ని పెంచుకునేందుకు తనదైన యూనిక్ ప్లానింగ్ తో ముందుకు సాగుతుందని విశ్లేషిస్తున్నారు. స్టార్ హీరోయిన్ గా ఎదిగేందుకు నెమ్మదిగా ప్రణాళికా బద్ధంగా ఘట్టమనేని నటవారసురాలి కోసం ప్లానింగ్ సాగుతుందని కూడా భావిస్తున్నారు.

# హాట్ హాట్ ఫొటోలతో మృణాల్

హిందీ బుల్లి తెర.. వెండి తెర ప్రేక్షకులను తన అందాలతో నటనతో మెప్పించిన ముద్దుగుమ్మ మృణాల్ ఠాకూర్. ఈ అమ్మడు తెలుగు లో సీతారామం సినిమా తో ఎంట్రీ మంచి విజయాన్ని సొంతం చేసుకున్న విషయం తెల్సిందే. దుల్కర్ సల్మాన్ హీరోగా హను రాఘవపూడి దర్శకత్వంలో రూపొందిన ఆ సినిమా భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. సౌత్ లో మొదటి సినిమా తోనే భారీ విజయాన్ని సొంతం చేసుకున్న ముద్దుగుమ్మ మృణాల్ ఠాకూర్ ప్రస్తుతం నానితో హాయ్ నాన్న సినిమాలో నటిస్తున్న విషయం తెల్సిందే. మరో వైపు విజయ్ దేవరకొండతో కూడా ఒక సినిమాలో మృణాల్ ఠాకూర్ నటించేందుకు రెడీ అయ్యింది. హీరోయిన్ గా టాలీవుడ్ లో ఈ అమ్మడు బ్యాక్ టు బ్యాక్ సినీ ఆఫర్లు దక్కించుకుంది. హీరోయిన్ గా మృణాల్ ఠాకూర్ కాస్త పద్దతైన పాత్రల్లో కనిపించినా సోషల్ మీడియాలో మాత్రం ఈ అమ్మడు రెచ్చి పోయి అందాల ఆరబోత చేస్తూ ఉంటుంది. గతంలో పలు సార్లు ఈ అమ్మడి స్కిన్ షో ఫోటోలు వీడియోలు వైరల్ అయ్యాయి. తాజాగా మరోసారి ఈ అమ్మడి టాప్ లెస్ క్లీవేజ్ షో అందాల ఆరబోత ఫోటోలు సోషల్ మీడియాలో సందడి చేస్తున్నాయి. నెటిజన్స్ కి పిచెక్కిస్తున్న మృణాల్ ఠాకూర్ టాప్ లెస్ ఫోటోలు తెగ వైరల్ అవుతున్నాయి. ఈ రేంజ్ లో స్కిన్ షో చేస్తున్న మృణాల్ ఠాకూర్ ను తెలుగు ప్రేక్షకులు వెండి తెరపై మరిన్ని సినిమాల్లో చూడాలని కోరుకుంటున్నారు. వెండి తెరపై కూడా ఈ అమ్మడు ముందు ముందు హాట్ షో చేయాలని అభిమానులు కోరుకుంటున్నారు.



# విశ్వక్ సేన్ చిత్రం త్వరలో టైటిల్ & ఫస్ట్ లుక్



యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో విశ్వక్ సేన్ ప్రస్తుతం నూతన దర్శకుడు రవితేజ ముళ్లపూడి దర్శకత్వంలో తన కొత్త చిత్రాన్నిచేస్తున్నారు. ప్రముఖ నిర్మాత రామ్ తాళ్లూరి ఎస్ఆర్‌టి ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై భారీ స్థాయిలో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో విశ్వక్ సేన్ కు జోడిగా మీనాక్షి చౌదరి కథానాయికగా నటిస్తోంది. తాజాగా ఈ సినిమా మొదటి షెడ్యూల్ షూటింగ్ పూర్తయింది. చిత్ర ప్రధాన తారాగణం అంతా ఈ షెడ్యూల్ లో పాల్గొన్నారు. త్వరలో తదుపరి షెడ్యూల్‌ను యూనిట్ ప్రారంభించనుంది. మరికొద్ది రోజుల్లో ఈ సినిమా టైటిల్, ఫస్ట్ లుక్‌ని విడుదల చేసేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. ఈ సినిమా ఫస్ట్ సింగిల్ లిరికల్ వీడియో కూడా త్వరలో రివీల్ కానుంది. ఈ చిత్రానికి జేక్స్ బిజోయ్ సంగీతం అందిస్తున్నారు.




# అన్నపూర్ణ ఫొటో స్టూడియో టీమ్ అందరికీ ఆల్ ది బెస్ట్

విశ్వక్ సేన్:

చైతన్య రావ్, లావణ్య జంటగా నటించిన "అన్నపూర్ణ ఫోటో స్టూడియో" ప్రీ రిలీజ్ ఈవెంట్ లో మస్ కా దాస్ విశ్వక్ సేన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. నిర్మాత రాజ్ కందుకూరి, సింగర్ రఘు కుంచె, రచయిత లక్ష్మీభూపాల కార్యక్రమంలో పాల్గొని సినిమా టీమ్ కు విశెస్ తెలియజేశారు. బిగ్ బెన్ సినిమాస్ పతాకంపై యష్ రంగినేని నిర్మించిన ఈ చిత్రానికి చెందు ముద్దు దర్శకత్వం వహించారు. "అన్నపూర్ణ ఫోటో స్టూడియో" సినిమా ఈ నెల 21న విడుదలకు సిద్ధమవుతోంది. ప్రీ రిలీజ్ కార్యక్రమంలో నిర్మాత రాజ్ కందుకూరి మాట్లాడుతూ అన్నపూర్ణ ఫొటో స్టూడియో ఇచట అందంగా సినిమాలు తీయబడును అని పెట్టాల్సింది. ఎందుకంటే ఇది ఒక బ్యూటిఫుల్ ఫిలిం. రెట్రో బ్యాక్ డ్రాప్, కెమెరా పనితనం, మ్యూజిక్ అన్నీ బాగున్నాయి. దర్శకుడు చెందూ ఓ పిట్ట కథను ఎంత ఇంట్రెస్టింగ్ గా చూపించాడో...ఈ సినిమాను అంతకంటే బాగా తెరకెక్కించాడు. హీరో చైతన్య, హీరోయిన్స్ లావణ్య, మిహిర,ఉత్తర అందరూ స్క్రీన్ మీద ఆకట్టుకునేలా ఉన్నారు. యష్ గారితో కలిసి త్వరలో ఓ సినిమా చేస్తాను. అన్నారు. నిర్మాత యష్ రంగినేని మాట్లాడుతూ మా అన్నపూర్ణ ఫొటో స్టూడియో సినిమా ప్రీమియర్స్ అన్ని ప్రాంతాల్లో వేశాం. మీడియాకు కూడా చూపించాం. ఒక సినిమా మీద ఇంతకంటే ఎవరికి నమ్మకం ఉంటుంది. బడ్జెట్ వైజ్ ఇది చిన్న చిత్రమే కావొచ్చు కానీ ప్రేక్షకులకు నచ్చితే బిగ్ ఫిలిం అవుతుంది. పెళ్లి చూపులు విషయంలో మాకు అదే ఎక్స్‌పిరియన్స్. చిన్న సినిమా రెండు నేషనల్ అవార్డ్స్ తీసుకొచ్చింది. ఇండస్ట్రీకి విజయ్ లాంటి స్టార్ ను ఇచ్చింది. ఈ సినిమా కూడా తప్పకుండా సక్సెస్ అవుతుందని నమ్ముతున్నాం. మా సినిమాకు పనిచేసిన టీమ్ అందరికీ థాంక్స్. వాళ్లు ఏడాది పాటు కష్టపడ్డారు. ఇక్కటికి గెస్ట్ లుగా వచ్చిన విశ్వక్, రఘు, చైతన్య, లక్ష్మీ భూపాలకు థాంక్స్. అని అన్నారు. డైరెక్టర్, రైటర్ కృష్ణ చైతన్య మాట్లాడుత్యూ చెందు గారి సినిమాలంటే నాకు ఇష్టం. యష్ గారికి ప్రొడ్యూసర్ గా మంచి టేస్ట్ ఉంది. టీమ్ అందరికీ ఆల్ ది బెస్ట్ చెబుతున్నా. అన్నారు. హీరో విశ్వక్ సేన్ మాట్లాడుతూ ఏ సినిమాను చిన్న సినిమా అనొద్దు. కొత్త వాళ్ల సినిమా అని పిలవండి. నేను రావడం వల్ల సినిమాకు మంచి జరిగితే తప్పకుండా ప్రమోషన్ కు వస్తాను. అది నాకు ఎంతో సంతృప్తినిస్తుంది. అన్నపూర్ణ ఫొటో స్టూడియో ట్రైలర్ నచ్చింది. ఈ సినిమా మీరు ఆశించిన సక్సెస్ అందుకుంటుంది. హీరో చైతన్య ఇప్పుడు మంచి మంచి సినిమాలు చేస్తున్నాడు. తరుణ్ భాస్కర్ కీలా కోడాలో నటిస్తున్నాడు. దర్శకుడు చెందు టాలెంటెడ్ పర్సన్. ఒక ఫ్యామిలీలా ఈ సినిమా కోసం టీమ్ అంతా కష్టపడ్డారు. నిర్మాత యష్ గారు సినిమా కోసం డెడికేషన్ తో ఉంటారు. వీళ్లందరికీ మంచి సక్సెస్ రావాలని కోరుకుంటున్నా.అన్నారు.

# 'రూల్స్ రంజన్' నుంచి
## 'సమ్మోహనుడా' పాట విడుదల



కిరణ్ అబ్బవరం, నేహా శెట్టి జంటగా రత్నం కృష్ణ దర్శకత్వంలో రూపొందుతోన్న చిత్రం 'రూల్స్ రంజన్'. సుప్రసిద్ధ నిర్మాత ఏ.ఎం. రత్నం సమర్పణలో స్టార్ లైట్ ఎంటర్టైన్మెంట్ పతాకంపై దివ్యాంగ్ లవానియా, మురళి కృష్ణ వేమూరి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. రింకు కుక్రెజ సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. అమ్రిష్ గణేష్ సంగీతం అందిస్తున్నారు. అతి కొద్ది కాలంలోనే యువతకి ఎంతగానో చేరువైన నాయకానాయికలు కిరణ్ అబ్బవరం, నేహా శెట్టి కలయికలో వస్తున్న సినిమా కావడంతో 'రూల్స్ రంజన్'పై ప్రేక్షకుల్లో మంచి అంచనాలు ఉన్నాయి. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్ కి, 'నాలో నేనే లేను' పాటకి ప్రేక్షకుల నుంచి విశేష స్పందన లభించింది. తాజాగా ఈ చిత్రం నుంచి రెండో పాట విడుదలైంది.'సమ్మోహనుడా' లిరికల్ వీడియోని చిత్ర బృందం గురువారం ఉదయం విడుదల చేసింది. నాయకానాయికలపై చిత్రీకరించిన శృంగార గీతమిది. కిరణ్ అబ్బవరం, నేహా శెట్టి మధ్య కెమిస్ట్రీ చక్కగా కుదిరింది. నాయకానాయికలకు ఒకరిపై ఒకరికున్న మోహాన్ని తెలియజేస్తూ నిప్పు, నీరు నేపథ్యంలో పాటను చిత్రీకరించిన తీరు ఆకట్టుకుంటోంది. అమ్రిష్ గణేష్ స్వరపరిచిన సంగీతం ఓ కొత్త లోకంలోకి తీసుకెళ్లేలా అద్భుతంగా ఉంది. 'సమ్మోహనుడా' పాట విడుదల సందర్భంగా చిత్ర దర్శకుడు రత్నం కృష్ణ మాట్లాడుతూ.. "హైదరాబాద్ లో వేసిన నాలుగు ప్రత్యేక సెట్స్ లో ఈ పాటను చిత్రీకరించాము. పాటలో ముంబై, రష్యా కి చెందిన డ్యాన్సర్స్ కనిపిస్తారు. శిరీష్ అనే కొత్త కొరియోగ్రాఫర్ ఈ సినిమా ద్వారా పరిచయం అవుతున్నారు. ఈ చిత్రంలోని ఐదు పాటలకూ ఆయనే నృత్య దర్శకుడిగా వ్యవహరిస్తున్నారు. ఆయన ఎంతో టాలెంట్ ఉన్న యంగ్ మాస్టర్. మొత్తం టీమ్ అంతా కూడా ప్రతిభావంతులైన యువతే. శ్రేయ ఘోషల్ ఆలపించిన ఈ పాటకి నేను, రాంబాబు గోసాల కలిసి సాహిత్యం అందించాం" అన్నారు.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.